ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళ వారం, ఫిబ్రవరి **10, 2009**

ఏడవ సమావేశము, సంపుటము **I** నంబరు **5**

సర్వధారినామ సంవత్సర మాఘ శు. **16.**

**TUESDAY, THE 10th FEBRUARY, 2009**

**SEVENTH SESSION, VOLUME I, NO.5**

**21 MAGH, 1930 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – **500 004.**

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **సంయుక్త కార్యదర్శి** | : | శ్రీ డి. శివరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| | | శ్రీమతి వి. ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **మార్షల్** | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

### మంగళ వారం, ఫిబ్రవరి 10, 2009

#### విషయ సూచిక

1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు ః

2. సభా సమక్షంలో ఉంచిన పత్రములు ః

3. కమిటీ నివేదిక సమర్పణ ః

4. ప్రకటన ః

   విషయం : 10.2.2009 న 4.00 గంటలకు జరుగు యునిసెఫ్ వారి కార్యక్రమం గురించి.

5. అర్జీల సమర్పణ ః

6. గవర్నరు ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ ః

   (కొనసాగింపు)

*****

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2009,** ఫిబ్రవరి **10** వ తేది, మంగళ వారము

ఏడవ సమావేశపు ఐదవ రోజు

(సభ ఉదయం **10** గంటలకు ప్రారంభమైంది. గౌరవ ఛైర్మన్‌గారు అధ్యక్ష స్థానం వహించారు.)

<u>నక్షత్రపుగుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు</u>

MR.CHAIRMAN: Now Question Hour. As the Member is not there, first question is deemed to have been answered.

**INTRODUCTION OF VESTIBULE BUSES**

Q.No. 1(2225)
Sri Kanukula Janardhan Reddy:

Will the Minister for Transport be pleased to state:

a) Whether it is a fact that the Government has introduced the Vestibule Buses in Hyderabad.
b) If so, the details of the routes and the number of buses that have been introduced;
c) Whether there are any proposals to extend these services in other busy routes also; and
d) If so, the time by which they will be introduced?

MINISTER FOR TRANSPORT, ROADS AND BUILDINGS (SRI KANNA LAKSHMINARAYANA)

a) Yes Sir.
b) Only 2 buses on the following routes are introduced.

(i) Koti to Kondapur (Route No. 127K) making 12 single trips in a day w.e.f. 01.01.2009

(ii) Koti to Ibrahimpatnam (Route No. 277D) making 10 Single trips in a day w.e.f. 27.01.2009.

c) Yes Sir.

d) Feasibility survey is on hand with field trials. Will be introduced shortly.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్ష, మొన్న మేము ఆందోళన చేస్తే....

MR.CHAIRMAN: Mohan Reddy, Please take your seat. Now, second question Sri Bommidi Narayana Rao.

## ఋణ మాఫీ పథకం అమలు

ప్రశ్న నెం. 2 (2276)
శ్రీ బొమ్మిడి నారాయణ రావు, శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప, శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్;

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం, ఋణ మాఫీ పథకాన్ని అమలు చేయడం లేదన్న విషయం వాస్తవమేనా?

ఆ) షెడ్యూల్డు బ్యాంకులతో సమానంగా సహకార బ్యాంకుల రైతులకు రుణ మాఫీ పథకాన్ని అమలు చేయవలసిందిగా హైకోర్టు ఆదేశించిన విషయం వాస్తవమేనా?

ఇ) సదరు ఆదేశాలను అమలు పరచడమయిందా?

ఈ) అన్ని బ్యాంకులకు నిధులను తిరిగి ఇవ్వడమయ్యిందా?

ఉ) రైతులకు కొత్త రుణాలను మంజూరు చేయడంలేదన్న విషయం కూడా వాస్తవమేనా?

ఊ) అయితే, ఎప్పటిలోగా వాటిని మంజూరు చేస్తారు?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్.రఘువీరారెడ్డి):

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) కేంద్ర ప్రభుత్వం నిధులను తిరిగి ఇచ్చే విషయం పురోగతిలో ఉంది.

ఉ) లేదండి.

ఊ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు (అసెంబ్లి): అధ్యక్షా, గౌరవ మంత్రిగారు లేదు, కాదని చాలా క్లుప్తంగా అందంగా సమాధానం చెప్పారు. కాని, వాస్తవ పరిస్థితి మంత్రిగారి సమాధానానికి భిన్నంగా ఉందని నేను తమరి ద్వారా మనవిచేస్తుకుంటున్నాను. గవర్నర్‌గారి ప్రసంగంలో కూడా రుణమాఫీ మీద చాలా గొప్పగా చెప్పుకోవడం జరిగింది. కాని 60 శాతం రైతాంగానికి మాత్రమే అది ఉపయోగపడినట్లు, మిగిలిన 40 శాతం మంది రైతులకు ఈరోజు వరకు కూడా ఉపయోగపడలేదనేది వాస్తవ చిత్రీకరణ. ముఖ్యంగా, దీనిమీద మాకు కొన్ని అనుమానాలున్నాయి. రైతులకు రుణ మాఫీ మంజూరు పత్రాలు ఇచ్చారు. కేంద్రం నుండి సకాలంలో బ్యాంకులకు అప్పు అందని కారణంచేత, ఇవ్వాళ, రైతులకు క్రొత్తగా అప్పులు, అటు కమర్షియల్ బ్యాంకులుగాని, ఇటు సహకార బ్యాంకులుగాని ఇవ్వలేకపోతున్నాయి. ఇది వాస్తవమా, కాదా? రుణ మాఫీ మంజూరైన రైతులకు క్రొత్త రుణాలను ఇవ్వడం గురించి చెబుతున్నాను. ఇది ఇలాగుండగా, మాఫీ లేనివాళ్లకు క్రొత్త రుణాలివ్వడం లేదు. "నీకు ఇంతకు ముందే ఒకసారి రుణమిచ్చాం, నీవు డిఫాల్టరవు అయ్యావు. నీవు సకాలంలో చెల్లించని కారణంగా, నీ డబ్బుని కేంద్ర ప్రభుత్వం చెల్లించింది. నీకు క్రొత్తగా అప్పు ఇస్తే నీవు ఎలా

తీరుస్తావ్ " అని అంటున్నారు. ఆ విధంగా అతడు బలైపోయే పరిస్థితి వచ్చింది. దీనికి తమరి ద్వారా గౌరవ మంత్రిగారి నుండి సమాధానాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి: అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు మన రాష్ట్రంలో 63 లక్షల 40 వేల మంది రైతులకు రూ.11,353 కోట్ల అప్పులు మాఫీ అయినాయి. ఒకసారి దేశంలోని మనకంటే పెద్ద రాష్ట్రాలను చూస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.11 వేల కోట్ల రుణాలు మాఫీ అయినాయి, ఉత్తర ప్రదేశ్ అంత పెద్ద రాష్ట్రంలో కేవలం రూ.9 వేల కోట్లు మాఫీ అయినాయి. మహారాష్ట్ర కూడా మనకంటే పెద్ద రాష్ట్రం, ఆ రాష్ట్రంలో కేవలం రూ.8 వేల 9 వందల కోట్లే మాత్రమే మాఫీ అయ్యింది. మధ్యప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలలో కూడా రూ.4 వేల కోట్ల రుణాలు మాఫీ అయినాయి. తమిళనాడు రాష్ట్రంలో రూ. 3 వేల 3 వందల కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి.

ఈ అంకెలు నేనెందుకు చెబుతున్నానంటే, ఇతర రాష్ట్రాలకంటే మన రాష్ట్రం చిన్నదైనప్పటికీ, మన రాష్ట్రంలో ఇంత పెద్దఎత్తున రుణాలు మాఫీ కావడానికి కారణం, గత నాలుగేళ్లలో మరీ ఎక్కువ మందికి అప్పులు ఎక్కువగా ఇప్పించడమే. 2003-04 వ సంవత్సరంలో 59 లక్షల మంది రైతులు మాత్రమే బ్యాంకు అప్పులు కలిగివుంటే, ఈనాడు దాదాపు కోటిమంది రైతులకు బ్యాంకుల ద్వారా అప్పులు ఇప్పించగలిగినాం. కాబట్టి, రైతులకు లబ్ది కలిగిందీ అనే విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా ఇతర రాష్ట్రాలలో ఎక్కడ కూడా భారత ప్రభుత్వం ఇచ్చిన దానికంటే అదనంగా ఒక రైతుకు గాని, ఒక రూపాయి గాని అదనంగా ఇవ్వలేదు. మన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారు, విస్తృతమైన రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, మిగిలినవి సక్రమంగా కట్టిన రైతుకు కూడా, వారు మనస్సు నొచ్చుకోకూడదు, వాళ్లకు కూడా ఏదో ప్రోత్సాహం ఇవ్వాలని, 37 లక్షల మంది రైతులకు దాదాపు రూ. 17 వందల 60 కోట్లు ఇవ్వడం జరిగింది. ఈరోజు ఒక్కొక్కరైతుకు రూ.5 వేల చొప్పున చెక్కులిచ్చిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ఈ భారతదేశంలో ఏ ఒక్క రాష్ట్రం కూడా, అటువంటి సహాయాన్ని ఇవ్వలేదనే విషయాన్ని కూడా నేను గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. దీని ద్వారా కోటి మంది రైతులకు, యావరేజ్‌గా రూ.17 వేల చొప్పున, భారత ప్రభుత్వం మాఫీచేసింది. లేక రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.5 వేల కోట్లు కూడా మనకు అందింది అనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు మరొక అంశాన్ని ప్రస్తావించారు. ఈ మాఫీ అయితే చేసారుగాని, తిరిగి రైతులకు అప్పులివ్వడం లేదని అన్నారు. దీనికి కారణం, భారత ప్రభుత్వం రియాంబర్స్ చేయలేదు అనేటువంటిది. ఏ అప్పులైతే రద్దు అయినాయే ఆ మొత్తం మీద, ఇప్పటికే, సహకార బ్యాంకుల వాళ్లకు, 56 శాతం డబ్బులను కేంద్ర ప్రభుత్వం రియాంబర్స్ చేసింది. అదేవిధంగా, ఆర్.ఆర్.బీసు కమర్షియల్ బ్యాంకులకు కూడా 40 శాతం డబ్బును కేంద్రప్రభుత్వం ఇప్పటికే రియాంబర్స్ చేసింది.

ఉ. 10.10

గౌరవ సభ్యులు చెప్పిన దాంట్లో నేను కూడా ఒప్పుకునేది ఏమిటంటే గత నాలుగు సంవత్సరాలలో మేం అనుకున్న లక్ష్యానికంటే ఎక్కువ అప్పులు ఇప్పించినటువంటి మాట వాస్తవమే. గత తొమ్మిది సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కనీసం 70, 80% కూడా వాళ్లు అనుకున్న లక్ష్యాలు సాధించలేకపోయారు. ఆరోజు వాళ్లు ఏడు వేల కోట్ల రూపాయలు ఇప్పించాలనుకుంటే ఆరు వేల కోట్ల రూపాయలు మాత్రమే ఇప్పించినారు. తొమ్మిది వేల కోట్ల రూపాయలు ఇప్పించాలనుకుంటే ఏడు వేల కోట్ల రూపాయలు మాత్రమే ఇప్పించారు. కాని ఒక్కసారి మీరు చూడండి మేము రూ.13 వేల కోట్లు ఇప్పించాలనుకుంటే రూ. 13,300

కోట్లు ఇప్పించాం. రూ.15,000 కోట్లు ఇప్పించాలనుకుంటే రూ. 15,700 కోట్లు ఇప్పించాం. రూ.17,000 కోట్లు ఇప్పించాలనుకుంటే రూ.17,500 కోట్లు ఇప్పించాం. అంటే లక్ష్యానికి మించి గత నాలుగు సంవత్సరాలలో ఇప్పించిన మాట వాస్తవమే. ఈ సంవత్సరం నిజంగానే అంత అప్పు ఇవ్వలేకపోయాం. రూ.20,000 కోట్లు ఇప్పించాలనుకుంటే ఇప్పటి వరకు రూ.11,600 కోట్ల రూపాయలు ఇప్పించడం జరిగింది. This is only 58%. గడచిన సంవత్సరాలలో 100, 101, 102, 103, 104% వరకు పోయింది. ఈ సంవత్సరం 58% గా ఉన్న మాట వాస్తవం.

నేను ఒక్కసారి ఎందుకు ఈ విధంగా జరిగిందని మా బ్యాంకు అధికారులను కూడా అడిగాను అధ్యక్షా. మీరు ఒక్కసారి go back to 1989-1990. దేవీలాల్‌గారు ఆరోజు ఈ అప్పులు ఒక్కొక్క రైతుకు రూ.10,000/- రద్దు చేసినప్పుడు రూ.359 కోట్లు ఆ సంవత్సరం అంటే 1989-1990లో రైతులకు బ్యాంకుల ద్వారా అప్పులు ఇప్పిస్తే నెక్స్ట్ ఇయర్‌కు అది రూ.154 కోట్లకు పడిపోయింది. దీనికి కారణం ఆనాడు కూడా అదే విధమైనటువంటి డౌన్‌ట్రెండ్ పోయింది, కనీసం మూడు నాలుగు సంవత్సరాలు పట్టింది. ఇప్పుడు కూడా బ్యాంకు వాళ్లతో మేం నిరంతరం ప్రత్యేకమైన సమావేశాలు పెట్టాము, ముఖ్యమంత్రిగారు హాజరు అయినారు. ఫైనాన్స్ మినిస్టర్‌గారు అయితే నాలుగు అయిదు సమావేశాలు పెట్టుకున్నారు. రైతులకు అప్పులు ఇప్పించాలనే ఉద్దేశ్యంతో గట్టి ప్రయత్నం చేస్తున్నాం. ఇది మళ్లీ గాడిలో పడాలంటే కనీసం ఒకటి రెండు సంవత్సరాలు పడుతుంది. అధ్యక్షా, we assure that again we will bring it on rails. తప్పకుండా ప్రతి రైతుకు కూడా వచ్చే ఒకటి రెండు సంవత్సరాలలో 100% రైతులకు అదే విధంగా కౌలు రైతులకు కూడా మళ్లీ అప్పులు ఇప్పించే ప్రయత్నం చేస్తాం. దీనికి అటు బ్యాంకులకు కాని, ఇటు రైతులకు కాని ప్రోత్సహించడానికి పావలా వడ్డీతో మొన్ననే గ్రౌండ్ చేశాం అధ్యక్షా. కేవలం మూడు రోజుల క్రింద ఎనిమిది వేల మంది రైతులకు లాంచనంగా ప్రారంభం చేశాం. It is a continuous process. భారత దేశంలో ఎక్కడా లేదు. పావలా వడ్డీ పథకం కూడా ఇక్కడనే మొదలు పెట్టాం. ఇంకా రాబోయే రోజులలో ఇవన్నీ కుదుట పడతాయి అనే అభిప్రాయంతో ఉన్నాం .

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం): - అధ్యక్షా, మంత్రిగారు మేం అడిగినటువంటి ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పకుండా ఇతర విషయాలు చాలా చెప్పారు. ఇందులో కూడా సత్యదూరమైనటువంటి సమాధానం చెప్పడం జరిగింది. నిన్న కూడా నేను తమరి దృష్టికి తీసుకువచ్చాను. మంత్రులు ఇచ్చేటటువంటి సమాధానాలలో సరైనటువంటి సమాధానలు రావడం లేదు. అందులో ఇదొక భాగం. Whether it is a fact that the High Court has ordered to implement the debt waiver scheme to raise the Co-operative banks on par with the scheduled banks "No Sir" అన్నారు.

మిస్టర్ ఛైర్మన్: - లేదండీ అన్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు: - హైకోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చారు. రాష్ట్రంలో సుమారు నలభై బ్యాంకులకు సంబంధించి వారు కోర్టులకు వెళితే కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేయడం అనేది జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారంగా నాబార్డ్ వారు ఉత్తర్వులు ఇవ్వలేదు. షెడ్యూల్డ్ బ్యాంక్సు వారు సెంట్రల్ గవర్నమెంటు ఏవైతే ఆదేశాలు ఇచ్చారో ఆ యొక్క ఆదేశాల ప్రకారంగా ఇచ్చారు. ఆ ఆదేశాల ప్రకారంగా అమలు జరిపారు. డెబ్ట్ వీవర్ అయింది. కాని కో- ఆపరేటివ్ బ్యాంకుల్లో నాబార్డ్ వాళ్లు ఏం చేస్తున్నారంటే........

ఫైనాన్స్ మినిస్టర్ గారిని కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను, ఇది మనకు లాభదాయకమైనటువంటి విషయం అనుకున్నప్పుడు మీరు ఎందుకు జంపు చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. గత సమావేశాలలో రెండు సార్లు ఇక్కడ చర్చకు వచ్చింది. చర్చకు వచ్చినా ఎవరూ పట్టించుకోవడం లేదు. నాబార్డ్ వారు ఏం చేశారంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన తేదీ Debt waiving ఏదైతే ఉందో ఆ డేటుకు మూడు నెలలు వెనక డేటు వేయడం జరిగింది. ఆ మూడు నెలలు వెనక డేటు వేసి ఇవ్వడం వల్ల మూడు నెలల క్రింద అప్పు తీసుకున్న వీవర్స్ ఎవరైతే ఉన్నారో వారందరికి కూడా వీవర్ పోయింది. వాళ్లందరికీ షెడ్యూల్డ్ బ్యాంకుల్లో వీవర్ వచ్చింది. నాబార్డ్ బ్యాంకుల్లో ఉన్న వారందరికీ ఈ అవకాశం పోయింది. దీనివల్ల ప్రాథమిక సహకార సంఘాల్లో ఉన్న వారందరికి కూడా డెబ్ట్ వీవర్ అమలు జరుగలేదు. అందులో 40% మందికి ఇంప్లిమెంటు జరగడం లేదు. దీనివల్ల ఎలాగూ మాకు వస్తుందన్న ఉద్దేశ్యంతో వాళ్లు బ్యాంకుకు చెల్లించడం లేదు. బ్యాంకులకు ఆ రీయింబర్స్‌మెంటు రావడం లేదు. అనవసరంగా బ్యాంక్సు, పరపతి సంఘాలు నష్టపోయి మూసుకుపోయే పరిస్థితులు వస్తున్నాయి. మీరు గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి రాబట్టుకునే డబ్బులు ఎందుకు రాబట్టుకోవడం లేదు? దయచేసి నాబార్డ్ వాళ్లు జారీ చేసిన ఉత్తర్వులను తెప్పించండి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తాలూకు ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారంగా ఎందుకు చేయలేదు, షెడ్యూల్డ్ బ్యాంక్స్‌కు ఎందుకు చేశారు, మీరు ఎందుకు చేయలేదు, కారణం ఏమిటి అన్నది చెప్పించండి. ఆ మూడు నెలలు రెక్టిఫై చేయిస్తే సరిపోతుంది. మనకు మూడు నెలలు అదనంగా వస్తుంది, అడీషనల్ అమౌంట్ వస్తుంది. సహకార సంఘాలు బాగుపడతాయి. అది చేయడం మానేసి లేదండీ, లేదండీ అనుకుంటూ వెళ్లిపోతే ఎలా? రాష్ట్రంలో సుమారు నలభై బ్యాంకులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు చాలా స్పష్టంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ఏవైతే ఉన్నాయో ఆ సెక్షన్సును అమలు పరచండి, ఈ డేట్‌ను మార్చడానికి వీలు లేదుఅని చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మా విశాఖపట్టణం జిల్లాలోనే ఎనిమిది బ్యాంకులకు మేం వెళ్లడం జరిగింది. ఎనిమిది బ్యాంకులకు కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మంత్రిగారు స్పష్టమైన ఆదేశాలు కరెక్టుగా వస్తాయనుకుని, సమాధానం చెప్పేటప్పుడు ఈ ఆదేశాలు వచ్చాయనుకుని, ఇస్తారని నేను ఆర్డర్స్ తేవడం జరగలేదు లేదంటే నేను తప్పనిసరిగా తీసుకువచ్చేవాడిని. అందువల్ల దయచేసి హైకోర్టు ఉత్తర్వులు తెప్పించండి. ఇది హైకోర్టుకు వెళ్లినటువంటి నలభై బ్యాంకులకు వర్తించే పరిస్థితి వస్తుంది. కాని మొత్తం అన్ని బ్యాంకులకు వర్తించవచ్చు కదా? గవర్నమెంటు డెసిషన్ తీసుకోలేదు. గవర్నమెంటు డెసిషన్ తీసుకుంటే హైకోర్టు ఆర్డర్స్‌ను దృష్టిలో పెట్టుకుని మిగతా బ్యాంకులు కోర్టుకు వెళ్లవలసిన పని ఉండదు. మొత్తం మన దగ్గర గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి వచ్చే డబ్బును రాబట్టుకోండి.

రెండవది షెడ్యూల్డ్ బ్యాంక్సుకు సంబంధించి ఎవరైతే ఉన్నారో వాళ్లు అంటున్నారు వీవర్ అయిపోయిన తర్వాత లోన్స్ తిరిగి ఇవ్వడం లేదు అంటున్నారు. ఎందుకు లోన్స్ మాకు తిరిగి చెల్లించడం లేదంటే మాకు రీయింబర్స్‌మెంటు రాలేదండి వస్తే మేం ఇస్తాము అని చెబుతున్నారు. ఇందులో సమాధానం ఏం చెబుతారు రీయింబర్స్‌మెంటు అయిందా అంటే reimbursement of funds by Government of India is in progress అయిందా, అవ్వలేదా అన్నది చెప్పడం లేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆన్సర్ ఇచ్చినట్లు చెబుతున్నారు. It is in progress అని అంటున్నారు. అది ప్రోగ్రెస్ అయిందా అవ్వలేదా, ప్రోగ్రెస్ అవ్వకపోతే ప్రోగ్రెస్ అవ్వడానికి చర్యలు తీసుకుంటారా లేదా? అది వెంటనే వస్తే షెడ్యూల్డ్ బ్యాంక్సుకు ఇచ్చారనుకోండి షెడ్యూల్డ్ బ్యాంక్సు తిరిగి మళ్లీ రైతులకు మరోసారి లోన్స్ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఆ విధమైనటువంటి చర్యలు కూడా తీసుకోవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ (పశ్చిమగోదావరి):- అధ్యక్షా, మంత్రిగారు చాలా తెలివితేటలుగా ఆన్సర్ చేశారు. మంత్రిగారు అవాస్తవాలు వాస్తవాలుగా చాలా గొప్పగా చెప్పుకోవడం జరిగింది. పెద్ద రాష్ట్రం అయినటువంటి మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలోనే చాలా తక్కువ అమౌంట్ మంజూరైంది, ఆంధ్రప్రదేశ్‌లో మేము ఎక్కువ కోట్ల రూపాయలు మంజూరు చేశాము, ఋణ మాఫీ చేశాము అని గొప్పగా చెబుతున్నారు. అంటే దాని అర్థం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి రైతులు ఎక్కువ మంది నష్టపోయి డబ్బులు కట్టలేక కష్టపడుతుంటే వాళ్ల ఆ డబ్బులు ఇవ్వడం జరిగింది. అందుచేత ఈ రాష్ట్రంలో రైతులు చాలా ఇబ్బందులలో, కష్టాలల్లో ఉన్నారు. పెద్ద రాష్ట్రాల్లోనూ, ఇతర రాష్ట్రాలతోనూ పోల్చుకుంటే మన వ్యవసాయం చాలా ఇబ్బందుల్లో ఉంది. అందుచేత రైతులను గట్టెంకించే పరిస్థితి ఆలోచన చేయాలని, మరి తెలివి తేటలుగా మంత్రిగారు చెప్పిన అవాస్తవాన్ని ఇప్పటికైనా ఒప్పుకోమని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి:- అధ్యక్షా, మేం ఎక్కువ మంది రైతులకు అప్పులు ఇప్పించడాన్నే వాళ్లు తప్పు పడితే అది వారి విజ్ఞతకే వదిలేస్తాను.

శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ:- మీరు చాలా తెలివి తేటలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ మందికి ఇచ్చారు. పెద్ద రాష్ట్రాలలో తక్కువ మందికి ఇచ్చారు. ఆ రాష్ట్రంలో వ్యవసాయ పరిస్థితి చాలా బాగుంది. మన రాష్ట్రంలో వ్యవసాయ పరిస్థితి బాలేదు. అందుచేత ఎక్కువ మంది లబ్దిదారులు పెరిగారని ఆ విషయంలో మాట్లాడాను అధ్యక్షా. దయచేసి అర్థం చేసుకోమని కోరుతున్నాను.

ఉ. 10.20

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ఏమిటి ఈ దౌర్జన్యం. మేము ప్రశ్నలు వేసేందుకు అవకాశం లేదా. ప్రతి దానికి అడ్డం తగులుతున్నారు.

(అంతరాయం)

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య (నామినేటెడ్): ప్రతిపక్షనాయకుల నుండి ఇప్పటికే అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. మీరు అలా చేతులు చూపించి మాట్లాడనక్కర్లేదు. ఏమి కొడతారా? ఏమిటీ దౌర్జన్యం? We are not here to tolerate.

(అధికార పార్టీ సభ్యులు మరియు ప్రతిపక్షపార్టీల సభ్యులు తమరి స్థానాలో నుంచి నిలబడ్డారు.)

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, మా రక్షణలోకి దయచేసి మీరు రావాలి. మంత్రి గారు సమర్థనీయమైనటువంటి వ్యక్తి. రైతుల తాలుకూ ప్రయోజనాల గురించి వారి నుంచి విలువైన సమాధానాన్ని ఆశిస్తున్నాం. వారు చెబుతుంటే, మధ్యలో అధికార పార్టీకి చెందిన సభ్యులు అడ్డు తగులుతూ అంతరాయం

కల్గజేస్తున్నారు. కాబట్టి మీరు జోక్యం చేసుకుని మంత్రి గారి నుండి సమాధానం వచ్చే విధంగా చూడవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ దాడి వీరభద్రరావు గారు, వ్యవసాయ శాఖ మంత్రి గారిని సమాధానం చెప్పనీయండి. Let the Minister give answer.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, మంత్రి గారు సమర్థనీయులైనటువంటి మంత్రి. రెండవది రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి గారు కూడా సభలో వున్నారు. ఇదే ఇష్యూని గతంలో సహకార శాఖ వారిని మేము కోరగా, అది చర్చకు వచ్చింది. కానీ, రైతులకు సంబంధించిన చర్చలో మాకు సరైన న్యాయం జరగలేదు. కాబట్టి మళ్లీ వ్యవసాయశాఖ మంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విషయానికి సంబంధించి ఏమిటంటే రైతుల తాలూకు రిలీఫ్ కోసం రాష్ట్రాలకు వచ్చేటటువంటి డబ్బును రాబట్టుకునేందుకై సభలో వేసిన ప్రశ్న. ఇది మిమ్ములను ఇరుకులో పెట్టడానికి వేసిన ప్రశ్నో, మరొకటో కాదు. ఇది ప్రాపర్‌గా వేస్తే, వ్యవసాయ శాఖ మంత్రి గారు, ఆర్థిక శాఖ మంత్రి గారు ఆలోచించి ఒక రిలీఫ్ ఇస్తారని, ఎందుకంటే వారు సమర్థనీయులైనటువంటి మంత్రులు, సరైన సమాధానం చెప్పగలరు కూడా. మధ్యలో అందరూ అందులో కల్గజేసుకుని, ఏదో రాజకీయం చేస్తున్నామనే ఉద్దేశంతో మా నోళ్లు నొక్కేసే ప్రయత్నం చేస్తే, అందునుంచి మీరే మా తాలూకు మాట్లాడాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ దాడి వీరభద్రరావు గారు, ఒక విషయాన్ని గమనించండి. మీరేమో చాలా మంచిగా మాట్లాడారు. సమర్థనీయమైనటువంటి మంత్రి గారు అని అన్నారు. కానీ, శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ అతి తెలివి గల మంత్రి అని సంభోదించారు. మీరే తేడాను గమనించండి.

(అంతరాయం)

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి (వరంగల్): 'అతి తెలివిగల' అని మాట్లాడారు సార్, వారు. మమ్మల్ని వాళ్లు భయపెడుతున్నారు.

శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ: సార్, నేను 'అతి' అనే పదాన్ని వాడలేదు. అలా మాట్లాడినట్టు బుజువైతే నేను రిజైన్ చేయడానికి కూడా సిద్ధంగా వున్నాను.

మిస్టర్ ఛైర్మన్: కూర్చొండి. శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ గారు, మీరు రిజైన్ చేయాల్సిన అవసరం లేదు. మీరు 'అతి' అనే పదాన్ని వాడకున్నా, 'తెలివితేటలు' అనే పదాన్ని సంభోదించారు.

(అంతరాయం)

We are here, మనలను చూసి వేరే వాళ్లు, ప్రక్క వాళ్లు నేర్చుకోవాల్సి వుంది. అర్థం చేసుకోండి. Please take your seat Mr. Lakshminarayana Garu. రోశయ్య గారు మీరు మాట్లాడండి.

శ్రీ కె. రోశయ్య (ఆర్థిక శాఖమంత్రి): అధ్యక్షా, గత రెండు, మూడు రోజులుగా నేను దిగువ సభలోనే కూర్చొన్ని అక్కడి సభకు హాజరవుతున్నాను. ఇక్కడ వాతావరణం చల్లగా వుంటుందని నేను అనుకున్నాను. (సభలో నవ్వులు) అందువల్ల ఈ పూట ఇక్కడకు వచ్చి ముందుగానే కూర్చున్నాను. కానీ, ఇక్కడ కూడా చూస్తుంటే, క్రమ, క్రమంగా వేడి ఎక్కుతోంది. సార్, వాళ్లిద్దరూ కలిసి ఒకే పార్టీ వారు ప్రక్క, ప్రక్కనే కూర్చొన్నారు. వాళ్లేమన్నారంటే, రైతులకు ఇప్పుడు ఋణాలు లభ్యం కావడం లేదు, మీరు కేంద్ర ప్రభుత్వ స్కీమ్స్ గానీ, వేరే ఏది జరిగిననూ కూడా, మరల మాఫీ ఎందుకని, మరల క్రొత్త ఋణాలు రావడం లేదని శ్రీ బొమ్మిడి నారాయణ రావు గారు అన్నారు. వీరేమంటున్నారంటే, అసలు ఈ రాష్ట్రంలో ఋణాలు ఇవ్వకపోవడమంటే, ఈ రైతుల పరిస్థితి బాగోలేదు కాబట్టి ఎక్కువ వచ్చింది అని అంటున్నారు. మొదటగా మీరిద్దరు మాట్లాడుకొని ఇష్యూని సెటిల్ చేసుకొండి. మాట్లాడుకుని, మీరిద్దరూ సెటిల్ చేసుకుంటే సమాధానం అక్కర్లేదు. (సభలో నవ్వులు)

సార్, శ్రీ దాడి వీరభద్రరావు గారు ఒక మాట చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా ఇంకా డబ్బు రావడానికి అవకాశం వుందని. తప్పకుండా మీ దగ్గర వున్నటువంటి సమాచారాన్ని మాకు అందజేయండి. నేను మరియు వ్యవసాయ శాఖ మంత్రి గారైన శ్రీ యన్. రఘువీరారెడ్డి గారు కలిసి చర్చించుకుని, we will take it up. ఏ మాత్రం ఒక్క పైసానైనా రావడానికి అవకాశం వున్నా, వాటిని పోనివ్వం. మా శాయిశక్తుల రాబట్టేందుకు ప్రయత్నిస్తాం. కాకపోతే, మీ దగ్గర వున్నటువంటి ఇన్ఫర్మేషన్, కోర్టు జడ్జిమెంట్లను ఇచ్చినట్లైతే, we will certainly look into the issue.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, వాటిని తప్పకుండా రేపే సభలో తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి అందజేస్తాను. గౌరవ మంత్రి గారు సమాధానం చెప్పినందుకు నేను మీ ద్వారా వారికి కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.

MR.CHAIRMAN: Next Question No. 3 (2263) by Smt. Revu Rathna Kumari Garu.

## గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పోరేషన్‌లో బిల్డింగ్ పీనోలైజేషన్ పథకం

ప్రశ్న నెంబరు. 3 (2263)
శ్రీమతి రేవు రత్నకుమారి;

గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) భవన జరిమానా పథకం (బిపిఎస్) క్రింద జి.వి.ఎం.సి. కోట్లాది రూపాయలను వసూళ్లు చేసిందన్న విషయం వాస్తవమేనా;

ఆ) జి.వి.ఎం.సి. ఆమోదం లేకుండా బిల్డర్లు నిర్మాణాలను చేస్తున్నారన్న విషయం వాస్తవమేనా;

ఇ) జి.వి.ఎం.సి. అతిక్రమణలతో ప్లాన్‌లను ఆమోదిస్తూ భారీ నిర్మాణాలకు అనుమతులను ఇస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు):

అ) అవునండి. విశాఖపట్టణంలోని గ్రేటర్ విశాఖపట్టణం మునిసిపల్ కార్పొరేషను, భవన జరిమానా పథకం క్రింద జరిమానా మొత్తంగా రూ.41.10 కోట్లను వసూలు చేసింది.

ఆ) లేదండి.

ఇ) లేదండి.

శ్రీమతి రేవు రత్నకుమారి (నామినేటెడ్): అధ్యక్షా, విశాఖపట్టణం గ్రేటర్ విశాఖగా, అందమైన నగరంగా రూపుదిద్దుకుంటున్న నగరం. జి.వి.యం.సి. వారు ఈ బిల్డింగ్ రెగ్యులైజేషన్ స్కీమ్ (బిఆర్.యస్. ) గా 2008 మార్చి 31వ తేదిని గడువుగా పెట్టి చాలా ధరఖాస్తులను స్వీకరించడం జరిగింది. మళ్లీ ప్రజల కోరిక మీద ఒక దఫా రెండు నెలలు, మరో దఫా రెండు నెలలు గడువు పెంచి 2008వ సంవత్సరం చివరి వరకు కూడా ధరఖాస్తులను స్వీకరించి, వాటి తాలూకు ఫీజులు కట్టించుకుని బిల్డింగ్‌లను రెగ్యులరైజేషన్ చేయడం జరిగింది. దీన్ని అవకాశంగా తీసుకుని కొంత మంది బిల్డర్లు, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ కాకుండానే, ఆ ప్లానులను మార్చి కట్టడాలను నిర్మించడం జరిగింది. అలాగే ప్లానులో లేనటువంటి కట్టడాలు కట్టి, ఈ బి.పి.యస్.లో వాటి కి కూడా పన్నులు కట్టడం జరిగింది. దాని వల్ల సామాన్య ప్రజానీకం వాళ్లు డబ్బులు కట్టలేక, అలాగే బిల్డింగ్‌లు నిర్మించుకోలేక అలాగే వుండిపోవడం జరిగింది. ఆ చుట్టుప్రక్కల వున్నటువంటి బిల్డర్సు ప్లానులు అప్రూవల్ లేకపోయినప్పటికి కూడ ఎత్తైన భవనాలు నిర్మించడం వల్ల, వాళ్లకు గాలి, వెలుతురు, నీరు ఇటువంటి కనీసావసరాలు తీరే అవకాశం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి అక్కడ ఏర్పడింది. ఈ విషయంలో టౌన్ ప్లానింగ్ శాఖ వారి ద్వారా జి.వి.యం.సి. అధికారులకు చాలా సార్లు రిపోర్టులు వెళ్లడం, దానికి వారు సామాన్యమైనటువంటి ప్రజల విషయంలో వెంటనే స్పందించడం జరుగుతోంది. ఇటు పలుకుబడి, పరపతి వున్న వాళ్ల విషయంలో అధికారులు ఎటువంటి చర్యలు గైకొనకుండా కొంచెం నిర్లక్ష ధోరణి అవ లంభిస్తున్నారు. కాబట్టి సామాన్య ప్రజలకు అందుబాటులో వుండే లాగ, మరియు నగరాభివృద్ధికి కూడ ముందు ముందు ఆటంకం కల్గకుండా వుండేందుకు, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేదేమిటంటే, ప్లాను అప్రూవల్ లేకుండా నగరంలో భవనాలను అక్రమంగా నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ యం.వి.యస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం): అధ్యక్షా, జి.వి.యం.సి. పరిధిలో ఆమోదం లేకుండా బిల్డర్లు బిల్డింగ్‌ల నిర్మాణం చేపడుతు న్న విషయం వాస్తవమేనా, అని ప్రశ్న అడిగితే, గౌరవ మంత్రి గారు ' లేదండి ' అని సమాధానం చెప్పారు. మంత్రి గారి దృష్టికి నేను రెండు విషయాలను స్పష్టం చేయదలచాను. విశాఖపట్టణంలో వున్నటువంటి సీసెల్స్ అపార్టుమెంటు మీద, విజిలెన్స్ కమిటి అధికారులు, అపార్టుమెంటు ప్లాను అప్రూవల్ కాకుండా నిర్మించారని, బిల్డింగ్ కూడా ప్రమాదకరంగా వుందని, వెంటనే కూలగొట్టాలని చెప్పడం జరిగింది. అలాగే ఆ అపార్టుమెంటు ప్లానుకు అప్రూవల్ ఇచ్చినటువంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పి విజిలెన్స్ వారు రిపోర్టు ఇచ్చారు. అయినప్పటికి ఇంజెక్షన్ ఆర్డర్ వుందన్న కారణాన, దాన్ని అమలు జరపడం లేదు. ఆ అపార్టుమెంటు కరెక్టుగా గవర్నర్ బంగళాకు ఎదురుగా వుంది. ఆ రహదారిన ప్రెసిడెంట్, గవర్నర్ గారు, ముఖ్యమంత్రి తదితర వి.ఐ.పి.లు ప్రయాణిస్తువుంటారు. ఏ రోజునైనా

అది కూలిపోయే ప్రమాదం వుందని కూడా మేము అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఇంజెక్షన్ ఆర్డర్‌ను వెకెట్ చేయించి, ఇంత వరకు ఆ అక్రమ నిర్మాణాన్ని కూలగొట్టే కార్యక్రమాన్ని జి.వి.యం.సి. అధికారులు చేపట్టలేదు. నేను ఆ విషయాన్ని వినతి పత్రం ద్వారా అధికారులకు ఇచ్చి ఒక సంవత్సర కాలం గడిచింది. అలాగే సిరిపురం టవర్స్‌తో పాటు సీసెల్స్ అపార్టుమెంటు అనేది వేరే ప్లాన్ అప్రూవల్ నెంబర్‌తో వేరే స్థలంలో ఇంకో జాగలో పెట్టారు.

ఉ. 10.30

అది స్థలం ఒకళ్ళది, అప్రూవల్ వేరే వాళ్ళది, కట్టినవారు వేరే వారు. కొనుక్కున్న వారు వేరే వారు. దానికి పెద్ద లీగల్ కాంప్లికేషన్ అయింది. అక్రమ నిర్మాణాలు అనేవి జి.వి.ఎం.సి. పరిధిలో బాగా జరుగుతున్నాయి. అక్కడ కోర్టు ఇంజంనటన్లు తెచ్చుకుని బిల్డర్లు కాలం గడుపుతుంటే, ఇంజంక్షన్లు వెకేట్ చేయించడంలో ప్రభుత్వం, జి.వి.ఎం.సి తీవ్ర అలక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఇవి కావాలని చేస్తున్నాయనే అభిప్రాయం ప్రజలలో బలంగా ఉంది. ఈ అక్రమ నిర్మాణాలని నిరోధించే విషయంలో ప్రభుత్వం చాలా అలసత్వం ప్రదర్శిస్తున్నదనే అభిప్రాయాన్ని తొలగించడానికి మంత్రిగారు ఏమైనా యాక్షన్ ప్లాన్‌ని ప్రకటిస్తారా అని చెప్పి అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు :- అధ్యక్షా, 17-12-2007 తరువాత నిర్మించిన భవనాలకు ఈ స్కీం వర్తించదు. అటువంటి భవనాలని క్రమబద్ధీకరించే ప్రసక్తే లేదు. ఇక రెండవది గౌరవ సభ్యులు చెప్పారు. ఇది మా దృష్టికి వచ్చిన బిల్డింగ్‌పై తప్పకుండా చర్యలు తీసుకుంటాము. కానీ కోర్టులో ఉందది. మేం కోర్టులో ఉన్నటువంటి కేసుని ఎక్స్‌పెడైట్ చేసి దానిమీద సరైన చర్యలు తీసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. కానీ అది గౌరవ కోర్టువారు తీసుకోవలసిన చర్యలు కనుక దానిని మేం అతిక్రమించలేము కదా? అందుచేత కోర్టువారు ఇచ్చేటటువంటి ఆదేశాల ప్రకారం తప్పకుండా మేం చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ :- అధ్యక్షా, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆ ఇంజెక్షన్‌ని వెకేట్ చేయించి, ప్రభుత్వం ఏదో చేస్తానని చెప్పిందని అడిగాను. వారు అటువంటిది ఏమీ చెప్పకుండా కోర్టులో ఉందని, మేమేం చేయలేమని, సాధారణ సమాధానమే చెప్పారు. ఇది సీరియస్ ఇష్యూగా ఉందని వారు గమనించి, వారు ప్రత్యేకమైన ప్రయత్నంగా కోర్టు వారికి చేయవలసిందిగా మేము కోరుతున్నాము.

శ్రీ కోనేరు రంగారావు :- క్రమబద్ధీకరణ విషయంలో మేం చర్యలు తీసుకుంటున్నాం. మాకు లాయర్స్ ఉన్నారు. కోర్టులో కేసు ఎక్స్‌పెడైట్ చేసి, ఆ కేసు విషయంలో సరైన తీర్పు రావడానికి మేం కూడా మేం ప్రయత్నం చేస్తున్నాం. అయితే గౌరవ కోర్టు వారు తీసుకోవలసినటువంటి నిర్ణయమది. మాకు లాయర్స్ ఉన్నారు. రెగ్యులర్‌గా ఎటెండ్ అవుతున్నారు. వాయిదా ఉన్నప్పుడల్లా ఎటెండ్ అయి మేం చేయవలసిన ప్రయత్నమంతా చేస్తున్నాం. దాని గురించి వేరే అనుమానపడవలసిన అవసరమే లేదు. కోర్టు ఇంజంక్షన్ వెకేట్ చేయించే ప్రయత్నం కూడా ప్రభుత్వం చేయిస్తున్నది. కోర్టులో ఇంజంక్షన్ ఉంటే ప్రభుత్వం తప్పకుండా దాన్ని వెకేట్ చేయడానికి మేం చేయవలసిన ప్రయత్నమంతా చేస్తున్నాం.

విజయనగరం జిల్లా, పూర్ణపాడు-లబేసుల మధ్య రోడ్డు వంతెన

ప్రశ్న నెం. 4 (2306)

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ;

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా,

(అ) కొట్టు, తొడుము, మడలింగి, నిమ్మలపాడు వంటి గిరిజన గ్రామాలను అనుసంధానం చేయడానికి పూర్ణపాడు-లబేసు వద్ద రోడ్డు బ్రిడ్జిని మంజూరు చేయడమయిందా,

(ఆ) అయిదే సదరు వంతెన పనులను చేపట్టకపోవడానికి గల కారణాలు ఏమిటి ,

(ఇ) వంతెన నిర్మాణ పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడం జరుగుతుంది?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి. జీవన్ రెడ్డి).

(అ) ప్రతిపాదించిన హెచ్ఎల్బి నిర్మాణానికి సంబంధించిన రోడ్డు ఆర్ అండ్ బి శాఖకు చెందినది కాదు. అది పార్వతీపురంలోని ఐటిడిఏ నియంత్రణ క్రింద వుంది. విజయనగరం జిల్లా కలెక్టరు రూ. 320.00 లక్షల మొత్తానికి ఆర్ఎస్విపై పథకం క్రింద పనిని చేయడం కోసం పరిపాలక మంజూరునిచ్చారు.

(ఆ) పై రోడ్డు బ్రిడ్జికోసం గిరిజన సంక్షేమ శాఖ మూడుసార్లు టెండర్లను పిలిచింది. అయితే, ఎటువంటి స్పందన రాలేదు. అందువల్ల, విజయనగరం కలెక్టరు డిపాజిట్ ప్రాతిపదికన దానిని నిర్వహించడానికి ఆర్ అండ్ బి శాఖకు అప్పగించారు. దరిమిలా, ఆర్ అండ్ బి శాఖ పనిని నిర్వహించడానికి అంచనా మొత్తం రూ. 450.00 లక్షల మొత్తాన్ని డిపాజిటు చేయవలసిందిగా విజయనగరం కలెక్టరును కోరింది. అందుకు ఆమోదం అందవలసి ఉంది.

(ఇ) అట్టి మొత్తం ఆర్ అండ్ బి శాఖ వద్ద డిపాజిటు చేసిన వెంటనే, టెండరు ప్రక్రియను ప్రారంభించడమవుతుంది. ప్రారంభించిన తరువాత, పనిని త్వరిత గతిన పూర్తి చేయడమవుతుంది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ :- అధ్యక్షా, ఇది గౌరవ గిరిజన శాఖా, అటవీ శాఖా మంత్రి శ్రీ శత్రుచర్ల విజయ రామరాజు గారు, 2007 సెప్టెంబరు 25న దానిని ప్రారంభోత్సవం చేశారు. ఇంతవరకు నిర్మాణం ప్రారంభం కాలేదు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఇంతవరకు అది జరగలేదు. మెయిన్ సమస్య ఏమిటంటే కొమరాడ మండలాన్ని నాగావళి నది రెండుగా చీలుస్తున్నది. అవతల ప్రక్కన ఉన్నవాళ్ళకి రోడ్డు దారి లేదు. వాళ్ళకేమో నాటు పడవలమీద వెళ్ళాలి. వాళ్ళకి 2 మర పడవలను శాన్క్షన్ చేశారు, ఆ మర బోట్లు ఆపరేట్ చేసే పని గిరిజన యువకులకు ట్రైనింగ్ ఇచ్చి అప్పగించారు. అవి సరిగా పని చేయడం లేదు. ప్రతివారం గిరిజనులు సంతకు రావాలి. మన పాలనా అనుమతులు, టెక్నికల్ గ్రౌండ్స్మీద సంవత్సరాల తరబడి వాళ్ళకి రహదారి సౌకర్యం లేదు, బ్రిడ్జి సౌకర్యం, ట్రాన్స్పోర్ట్ సౌకర్యం ఏ రకమైనవీ లేవు. మలేరియా మరి ఏ రకమైన అంటువ్యాధులు వచ్చిన కాలంలో వాళ్ళు దోమల్లా చనిపోవడమే తప్ప, వాళ్ళకి వైద్యం అందించే పరిస్థితి కూడా

లేదు. వైద్య అధికారులు అటు పోగలిగిన పరిస్థితి లేదు, వాళ్ళు ఇటు రాగలిగిన పరిస్థితి లేదు. చాలా దయనీయమైన పరిస్థితిలో వారున్నారు. జిల్లా కలెక్టర్‌గారి దగ్గరనుంచి నిధులు రాలేదనే సమాధానం చెప్పారు. జిల్లా కలెక్టర్‌గారి పాలనా అనుమతులు ఇవ్వడానికి ఇంకా ఎంత టైం పడుతుంది? ప్రారంభించిన పనని రెండు సంవత్సరాలలో పూర్తిచేయడమవుతుందని అన్నారు? ఎప్పుడు ప్రారంభిస్తారనేటటువంటిది, ఎప్పటిలోగా పాలనా అనుమతులు తీసుకువస్తారనేది, నిర్దిష్టంగా మంత్రిగారు ప్రకటిస్తారా అని చెప్పి అడుగుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, నేను ఇప్పుడే మనవి చేశాను. బేసిక్‌గా ఈ రూట్ ఏదైతే ఉందో అది ఆర్ అండ్ బి శాఖకు చెందింది కాదు. ఇది ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ శాఖకు చెందినటువంటిది. ముందుగా 320 లక్షలతో దీనిని మంజూరు చేయడం జరిగింది. మూడు పర్యాయాలు టెండర్లను పిలిచినప్పటికీ, వారు రెస్పాన్స్‌తో ముందుకు రాకపోవడంతో డిపాజిట్ వర్క్ క్రింద దానిని ఆర్. అండ్. బి. శాఖకు అప్పగించారు. ఈ మధ్య మారిన అంచనాలకు అనుగుణంగా 450 లక్షలు కావాలి. ఇంకా వందా ముప్పై లక్షలు అదనంగా కావాలి. రాష్ట్రీయ సంవికాస్ యోజన గ్రాంటు క్రింద ఆ 320 లక్షలు ఇవ్వడం జరిగిందా, అదనంగా ఉన్న డబ్బులు కూడా ఇవ్వాలని కలెక్టర్‌గారిని కోరడం జరిగింది. జిల్లా కలెక్టర్‌గారితో కూడా మేం సంప్రదింపులు జరిపాం. ట్రైబల్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌తో కూడా మాట్లాడి, సాధ్యమైనంత త్వరలో ఈ వంతెన నిర్మాణం చేపట్టడానికి మేం ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : విజయనగరం జిల్లా జాం మండల కేంద్రం నుంచి కొట్టం వెళ్ళే రోడ్డు చాలా అధ్వాన్నంగా ఉంది. దానికోసం ప్రపోజల్ అధికారులు పంపించారు. నిధులు మాత్రం ఇంకా విడుదల కావడం లేదు. అధికారులను అడిగితే ప్రత్యేకంగా కొన్నింటికి మాత్రమే నిధులు ఇస్తారు, అన్నింటికి ఇవ్వరు అని చెప్పారు. ఈ సభ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. దయచేసి మంత్రిగారిని కోరుతున్నాను. అది 12 గ్రామాలకు సంబంధించిన రోడ్డు. జాం మండల కేంద్రం నుంచి కొట్టాం వరకు వెళ్ళే రోడ్డుకు సంబంధించి ప్రపోజల్స్ ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. దానికి ప్రియారిటీ ఇచ్చి జాం – కొట్టం రోడ్డుకు నిధులు కేటాయించవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి :- తప్పకుండా పరిశీలిస్తాము. వాస్తవానికి ఈ ప్రతిపాదన మా దృష్టికి రాలేదు. దీనిని తెప్పించుకుని మళ్ళీ ఇంకొకసారి ప్రయత్నం చేస్తాము.

**<u>ఆస్తుల బోగస్ రిజిస్ట్రేషన్లు</u>**

ప్రశ్న నెం. 5 (2294)
శ్రీ బి. కమలాకర్ రావు:

గౌరవనీయులైన దేవాదాయ, స్టాంపులు, రిజిస్ట్రేషను శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) రాష్ట్రంలో ప్రత్యేకించి గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను పరిధిలో మోసపూరిత ఆస్తుల రిజిస్ట్రేషన్ల నుండి ఉత్పన్నమయిన వ్యాజ్యాలతో రాష్ట్రంలోని చట్టానికి కట్టుబడి వున్న పౌరులు క్షోభపడుతున్న విషయం వాస్తవమేనా,

(ఆ) అయితే, రిజిస్ట్రేషన్ మోసాలను అరికట్టడానికి వీలుగా 1908, రిజిస్ట్రేషను చట్టాన్ని సవరించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదా,

(ఇ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

దేవాదాయ, స్టాంపులు, రిజిస్ట్రేషను శాఖ మంత్రి (శ్రీ జె. రత్నాకర్ రావు):

(అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ)1908, రిజిస్ట్రేషను చట్టం 69-ఎ విభాగం క్రింద డబుల్ రిజిస్ట్రేషన్లను/ మరొక వ్యక్తిగా వ్యవహరించడాన్ని రద్దు చేయడానికి రిజిస్ట్రేషను, స్టాంపుల శాఖ డిప్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్‌లకు అధికారాన్ని ఇచ్చే ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

శ్రీ బి. కమలాకర్ రావు (నామినేటెడ్) : ల్యాండ్ రిజిస్ట్రేషన్లో అవకతవకలు నిరోధించడానికి కాన్సిలేషన్‌ది మొదటి ప్రక్రియ. రెండవది పొరపాట్లు జరగకుండా రేషన్ కార్డులలో ఉపయోగించినట్లు ఐరిష్ 'ఐ' ఫోటోగ్రాఫ్ సిస్టం పెట్టినట్లయితే మనకు ఉపయోగకరంగా ఉంటుంది. అది గవర్నమెంట్ ఏదైనా చేస్తుందా. రెండవది మన గవర్నమెంట్ భూ భారతి అని ల్యాండ్ సర్వే కొరకు ఒక ప్రణాళికను పెట్టింది. అది త్వరలో పూర్తి చేసేట్టు ఉంటే రెవెన్యూ సర్వేలలో పొరపాట్లు లేకుండా, రిజిస్ట్రేషన్లు సరిగ్గా జరగడానికి అవకాశం ఉంటుంది. ఈ రెండు విషయాలు గవర్నమెంట్ పరిష్కరిస్తుందా?

శ్రీ జె. రత్నాకర్ రావు : అధ్యక్షా, ఈ ఫోటోగ్రాఫ్‌లకు సంబంధించి ఈ రోజు ప్రతి ఓటరు దగ్గర ఉంది కాబట్టి దీని గురించి ఇదివరకు ఏదైతే ఉందో, దీనిపై మాకు అధికారాలు లేకుండా ఉన్నాయి. కోర్టులోకి పోయే కేసులు పరిష్కారమై ఉండే. రిజిస్ట్రేషన్ అధికారులకు ఎవరికీ అధికారం లేదు. మేము రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన రిజిస్ట్రారుకు అధికారులు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఇది శాసన సభ ముందుకు పోవలసి ఉన్నది. అయిన తరువాత అటువంటి అవకాశం చూస్తాము. రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వచ్చిన వారందరూ కూడా రిజిస్ట్రారు దగ్గరకు వచ్చినప్పుడు అమ్మేవాళ్లు, కొనే వాళ్లు వాళ్ళ ఇద్దరి ఫోటోలు పెట్టి, నా పేరుంటే, ఆయన పేరుమీద ఫోటో పెట్టి రిజిస్టర్ చేసుకునే పద్ధతి ఉన్నది. ఆ పద్ధతి వలన చాలామందికి ఇబ్బందులు అవుతున్నాయి. హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో భూమి విలువ పెరిగిన తరువాత, చాలామంది ముగ్గురికి, నలుగురికి అమ్మే ప్రయత్నాలు చేస్తున్నారు కాబట్టి ఆ అమ్మే ప్రయత్నానికి అడ్డుకట్ట వేయాలన్న ఆలోచనతో కొన్ని కార్యక్రమాలు తీసుకువస్తున్నాము. బయో మెట్రిక్ విధానము, ఫోటో పెట్టే విధానం కూడా అమలులో ఉంది.

ఉ. 10.40

భూభారతి చట్టం వుంది. అయితే ఈ భూభారతి చట్టం రెవిన్యూ వారి చేతుల్లో వుంది. కొన్ని జిల్లాలకు, నిజామాబాదు వంటి వాటికి ఇచ్చారు. మిగతా అన్ని జిల్లాలకు కూడా ఇవ్వాలనే ఆలోచన వుంది. తప్పకుండా వారు చేసిన సూచనలను, ఫొటో లకి సంబంధించి ఐరిష్ కార్డులు ప్రతి వారి వద్ద వున్నాయి కాబట్టి, ఇక మీదట ఎవరైతే రిజిస్ట్రేషను చేస్తారో ఆ అమ్మే వారి ఫోటోలు కూడా ఏర్పాటు చేస్తాము. లోపభూయిష్టంగా వుండటం వల్ల కోర్టుకు పోతున్నారు కాబట్టి, కోర్టుల్లో కూడా 5 నుంచి 10 సంవత్సరాల వరకూ పడుతోంది కాబట్టి, ఆ అధికారం రిజిస్ట్రారుకే ఇచ్చే ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె.ఆర్. అమోస్ (అసెంబ్లి): ఫొటోల గురించి అధికారం ఇస్తాము అంటున్నారు. ఎగ్జామిన్ చేస్తామని అంటున్నారు. ఐరిష్ కెమెరాలు ప్రతి రిజిస్ట్రార్ ఆఫీసులో పెడితే ఆటోమేటిక్‌గా రిజిస్ట్రేషన్ అయ్యే టైములోనే ఫొటోలు రికార్డు అయ్యి సరైన పద్ధతిలో వుంటుంది.

శ్రీ జె. రత్నాకర రావు : ఆలోచన చేస్తాము. ఇమీడియెట్‌గా ఇంప్లిమెంట్ చేస్తాము.

శ్రీ దాడి వీరభద్రరావు : ఇటీవల ల్యాండు కాస్టు బాగా పెరగడం వల్ల రాష్ట్రమంతా మాఫియా గ్యాంగ్సు పెరిగిపోయాయి. దీని వల్ల ఒక స్థలాన్ని నాలుగు సార్లు రిజిస్ట్రేషను చేసే విధానం ఒకటైతే, మరొక కొత్త విధానం ప్రారంభమైంది ఏమిట ంటే, ఆ భూమిని ఏమీఅధికారం లేని వాడు వచ్చి, అమాయక రైతుని చేసి, ఒక గ్యాంగుగా తయారై ఆ భూమి సర్వే నెంబరు తీసుకుని ఒక జీ.పి.ని సృష్టిస్తున్నారు. నేనే దానికి ఓనరునని ఒక జీపీని రాసుకుని, నేనే దానికి ఒరిజినల్ ల్యాండ్ ఓనరునని, ఇంకో సేల్‌డీడ్ తయారు చేసుకుని, దానితో ఒరిజినల్ ల్యాండ్ ఓనరుతో బేరం పెడతాడు, నువ్వు సగం ఇస్తావా లేక పది లక్షలిస్తావా, ఇరవై లక్షలిస్తావా అని బ్లాక్ మెయిల్ చేస్తాడు. ఒరిజినల్ ల్యాండ్ ఓనర్ కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ తెచ్చుకోవలసిన అవసరం వస్తోంది. ఎందుకంటే ఈ ఫేక్ డాక్యుమెంటుతో అతడేం చేస్తాడోనని వొరిజినల్ ల్యాండ్ వోనర్ కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి వస్తోంది. అంత రక్షణ లేని పరిస్థితులు ఈ రోజు రావడం జరిగింది. అటువంటి బినామీ ట్రాన్సాక్షన్సును, ఫాల్సు ట్రాన్సాక్షన్సు నుంచి, అనధికార ట్రాన్సాక్షన్సు రద్దు చేయడానికి ఏవైనా చర్యలు తీసుకుంటారా? రిజిస్ట్రేషను ఆఫీసు వాళ్లేమంటున్నారంటే, మేము కేవలం పోస్టు మేన్‌లమే నండి, ఆఖరుకి రైల్వే స్టేషనును అమ్మేస్తామన్నా మేము రాయక తప్పదు, మేము రిజిస్ట్రేషను చేయక తప్పదు, మేము హెల్ప్ లెస్ అంటున్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి, మంత్రి గారు తగిన ఇంట్రెస్టు తీసుకోవాలి. అటువంటి రిజిస్ట్రేషన్సును కేన్సిల్ చేస్తే తప్ప, అంటువంటి విధానానికి రూపకల్పన చేస్తే తప్ప సాధారణ ప్రజలకు రక్షణ లేని పరిస్థితి వుంది.

శ్రీ జె. రత్నాకర రావు : వీరభద్ర రావు గారు చెప్పిన విషయాలు వాస్తవమే. అట్లా జరుగుతోంది. రిజిస్ట్రేషను వారి అధికారం ఏమిటంటే, అమ్మే వారి ఫొటో, కొనే వారి ఫొటో పెట్టి రిజిస్ట్రేషను చేయడమే. వారు సవివరంగా తెలుసుకుని రిజిస్ట్రేషను చేసే అలవాటూ లేదు, సాంప్రదాయమూ లేదు. ఇది వరకు కూడా అదే విధంగా జరిగింది. ఇది మా పరిధిలో లేదు సార్. రిజిస్ట్రేషను క్యాన్సిల్ చేసే అధికారం మా పరిధిలో లేదు. అది కోర్టుకే వుంది. అందువల్ల సెంట్రల్ గవర్నమెంటుతో విచారణ చేశాము. వీలైనంత త్వరలో డిఐజికి అధికారం ఇచ్చి, పరిశీలన చేసే అధికారం ఇస్తాము. ప్రతి ఒక్కటీ చాలా కట్టుదిట్టంగా, గట్టిగా చేస్తున్నాము. హైదరాబాదు చుట్టూ జరిగే కార్యక్రమాలన్నీ ఇదే విధంగా వున్నాయి. ప్రతి ఒక్కరూ తన స్వంత భూమిని కాపాడుకునేదానికి ఇదే పరిస్థితి ఎదురవుతోంది. కాబట్టి వీలైనంత వరకూ ఆ ప్రయత్నం చేస్తాము. పట్టాదారు పాస్

పుస్తకాలు కూడా పూర్తిగా పంపిణీ కాలేదు. కాబట్టి పట్టాదారు పాసు పుస్తకాలు కూడా చూడటం లేదు. తేది 1-4-2000 నుంచి పట్టాదారు పాసు పుస్తకాలతో రిజిస్ట్రేషనును విచారణ చేస్తాము.

<u>నియోజకవర్గ అభివృద్ధి నిధి</u>

ప్రశ్న నెం. 6 (2220)
శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి:

గౌరవనీయులైన ఆర్ధిక, ప్రణాళిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ జేస్తారా ;

అ) పొరుగు రాష్ట్రాల లోని శాసన పరిషత్తు సభ్యులకు శాసన సభ్యులతో సమానంగా నియోజకవర్గ అభివృద్ధి నిధిని కేటాయిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) సదరు అంశాన్ని మన రాష్ట్రంలో అమలు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

ఆర్ధిక, ప్రణాళిక శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య):

అ) అవునండీ. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలు శాసన పరిషత్తు సభ్యులకు నియోజక వర్గం అభివృద్ధి నిధులను కేటాయిస్తున్నాయి.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు): అధ్యక్షా, మన శాసన మండలికి, శాసన సభ్యులకే కాదు, కొత్తగా ఎన్నికైన రోశయ్య గారికి కూడా ఇది వర్తిస్తుంది. కొత్తగా మేము ఎన్నికైన రోజుల్లో 75 మంది ఎమ్మెల్సీలతో సంతకాలు చేయించి, ముఖ్యమంత్రి గారికి లేఖ ఇవ్వడం జరిగింది. రోశయ్య గారికి ఆ లేఖ అందజేశారో లేదో తెలియదు గానీ, రోశయ్య గారు బడ్జెటులో పెడతారనుకున్నాము గాని పెట్టలేదు. రెండు సంవత్సరాలు పూర్తి అయిపోయింది. కొత్త వాళ్లు కూడా వస్తున్నారు. పక్క రాష్ట్రాలైన కర్ణాటకలో ఒక కోటీ 50 లక్షలిస్తున్నారు. మహారాష్ట్రలో ఇస్తున్నారు. బీహారులో ఇస్తున్నారు. యు.పి.లో ఇస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా ఇంప్లిమెంటు చేయడానికి ఈ ఓట్ ఆన్ ఎకౌంట్‌లో పెడతారని కోరుతున్నాము. మా పరిస్థితి చాలా దారుణంగా వుంది. ముఖ్యంగా మా టీచరు, గ్రాడ్యుయేట్ నియోజక వర్గాల వారికి రెండు, మూడు, నాలుగు జిల్లాలున్నాయి. ఇక స్కూళ్ల దగ్గరకు వెడితే ఎంగిలి పూసే పరిస్థితి. కరెంటు లేదు. ఏం చెప్పాలి? రోడ్డు సౌకర్యం లేదు. ఏం చెప్పాలి? మరుగుదొడ్డి లేదు. ఏం చెప్పాలి? నోరు మూసుకుని వస్తున్నాము. దయచేసి మూడు నాలుగు జిల్లాలకు ప్రాతినిధ్యం వహించే వారికి, స్థానిక సంస్థల నుంచి వచ్చిన వారికి, గవర్నరు నామినేట్

చేసిన వారికి అందరికీ శాసన సభ్యులతో సమానంగా ఇవ్వాలి. నియోజక వర్గానికే 20 లక్షలూ, కోటి రూపాయలు ఇస్తున్నారు సార్. మూడు నాలుగు జిల్లాలున్న ఎమ్మెల్సీలకు నియోజకవర్గ నిధులు లేకపోవడం చాలా ఇబ్బందిగా వుంది. దయచేసి ఇప్పటికైనా గౌరవ ఆర్థిక శాఖా మంత్రి గారు ఆలోచన చేయాలి. ఎన్నో కొత్త పథకాలకు కోట్ల రూపాయలు ఇస్తున్నారు. ఆ పథకాలను ఇంప్లిమెంటు చేయడానికి శాసన మండలి సభ్యులకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ బి. మోహనరెడ్డి (మెదక్, నిజమాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్): అధ్యక్షా, ముఖ్యంగా శాసన మండలిని కాంగ్రెసు ప్రభుత్వం పట్టుబట్టి తీసుకువచ్చింది. అందులో అనుమానం లేదు. కృతజ్ఞతలు. రెండ వది, ముందు రోశయ్య గారు శాసన సభలో మెంబరుగా వుండేవారు. ఇప్పుడు ఇక్కడ మెంబరుగా వున్నారు. నాకు గర్వకారణం. మేము గొప్పగా చెప్పుకుంటున్నాము, మేము కూడా రోశయ్య గారంత అని. గొప్పగా చెప్పు కోడానికి పనికి వస్తోంది. రోశయ్య సారు ఈ సభకి వస్తే దీని గౌరవం పెరుగుతుంది. నేను చాలా ఏళ్ల నుంచి సార్‌ని చూస్తున్నాను. యూనియన్ లీడరుగా నేనున్నపుడు చూశాను. గొడవ ఏమిటంటే, రోశయ్య గారు ఆర్థిక మంత్రి గా వుంటే నిధులు వచ్చేది లేదు. ఎందుకంటే, కటింగ్ చేస్తాడు. ఎందుకని చెబుతున్నానంటే, కర్ణాటకకు పోయాము కమిటీలో మెంబరుగా. అక్కడ కోటీ యాభై లక్షలిస్తున్నారన్నారు. బాగానే వుంది. ముఖ్యమంత్రి గారి వద్దకు తీసుకువెళ్లి మనం కూడా పొందాలని అనుకున్నాం. రోశయ్య గారి దృష్టికి తెచ్చాను. ఎక్కడ మోహన్‌రెడ్డీ, డబ్బులు లేవు, ఇబ్బంది వుంది అన్నాడు. దేనికి ఇబ్బంది వుందని మానేస్తున్నాము? ఏదైనా మాని వేస్తున్నామా? శాసన మండలిని తీసుకువచ్చారు. ఎమ్మెల్సీలను చేశారు. పెద్దల సభ అన్నారు. ప్రొటోకాల్‌లో ఎమ్మెల్యేల కంటే ముందు పెట్టారు. ఒక సామెత ఉంది. విపరీతంగా తపస్సు చేశాక దేవుడు ప్రత్య క్షమై నీకు ఏం కావాలో కోరుకో అంటే, ఆలోచన చేసి, నాకు అన్నీ కావాలి అంటాడు. దురుద్దేశంతో అడుగుతు న్నాడని, అన్నీ ఇస్తా గానీ, నీకు మనశ్శాంతి మాత్రం ఇవ్వనంటాడు. మా శాసన మండలి సభ్యులకు కూడా అన్నీ ఇచ్చారు గానీ మనశ్శాంతి లేదు. నియోజకవర్గంలో విలువ లేదు. శాసనమండలి సభ్యులకు అసలు విలువ లేదు. వాస్తవమే చెబుతున్నాను. ఎమ్మెల్యేల తర్వాతనే ఎమ్మెల్సీగా వుంది. నియోజకవర్గ నిధులు మాకు ఎందుకి వ్వరు? మాకు విలువ లేదా? అక్కర్లేదా? రెండేళ్లయిపోయింది. సుబ్బారెడ్డి గారు చెప్పినట్లు మాకు స్థానిక సమస్యలున్నాయి. మమ్మల్ని స్కూలు టీచర్లు, లెక్చరర్లు అడుగుతారు. మా వద్ద నిధులు లేవు అంటే, మీరేం ఎమ్మెల్సీలయ్యా అంటే, మేము అటువంటి ఎమ్మెల్సీలమే అంటాము.

ఉ. 10.50

ఎందుకంటే, పవర్స్ ఏమీ లేవు. ఎమ్.ఎల్.సి.అని మూడు అక్షరాలు తగిలించుకొంటున్నాము. డబ్బులు లేకుండా అవతల వారిని శ్యాటిస్‌ఫై చేసే శక్తిని దేవుడు రోశయ్యగార్కి ఇచ్చారు. కానీ, ఆ శక్తిని మాకు దేవుడు ఇవ్వలేదు. నేడు రోశయ్య గారు శాసన మండలికి వచ్చారు. కాబట్టి, ఇప్పటికైనా నిధులు ఇవ్వాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. శాసన మండలి సభ్యులకు డబ్బు లేకపోతే ఎవరూ గౌరవం ఇవ్వరు. నియోజకవర్గంలో ఎమ్.ఎల్.ఏ. ముందు ఎమ్.ఎల్.సి. ఎందుకూ పనికిరాకుండా పోతున్నాడు. ఇక్కడ లైవ్ టెలీకాస్ట్ లేదు. ప్రెస్ ఏవిధంగా ఉందో మనందరకు తెలుసు. సభలో ఎన్ని మంచి అంశాలను ప్రస్తావించినా, గౌరవంగా మాట్లాడినా, పేపర్స్‌లో ఒక్క సెంటెన్స్ కూడా రాదు. హౌజ్ నుండి వెళ్లగొడితే, గొడవ చేస్తే పేపర్స్‌లో పెద్దగా వస్తుంది. ఈ విధమైన పరిస్థితి ఉంది. దీన్ని ఎట్లా చక్కబరుస్తారో మీరు, రోశయ్య గారు కలిసి ఆలోచించి, కొద్దిగా గౌరవం తీసుకురావాలని కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): అధ్యక్షా, మాకు మూడు జిల్లాల్లో ప్రాతినిధ్యం ఉన్నా, మమ్మల్ని అందర్ని ఒక నియోజకవర్గాని కే పర్మనెంట్‌గా కన్‌ఫైన్ చేశారు. ఒటరుగా ఎక్కడైతే ఉంటామో, దాన్నే శాసనసభ నియోజకవర్గంగా ఆప్ట్ చేసుకోవాలని చెప్పారు. మరి మా నియోజకవర్గంలో ఎమ్.ఎల్.ఎ.లు చెప్పిన పనులను మాత్రమే చేస్తున్నారు. ఎమ్.ఎల్.సి. లు చెప్పిన పనులు చేయడం లేదు. 'కొండెపి' నియోజకవర్గాన్ని నాకు కేటాయించారు. దీంట్లో 90లక్షల నిధులు ఫలనా వాటికి కావాలని మంత్రి గార్ని రెండు పర్యాయాలు అడిగినా ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు. ఆ నియోజకవర్గం ఎందుకు. దాన్ని కూడా తీసేస్తే సంతోషం. అందరికి కోటిన్నర రూపాయలు ఇస్తారా లేక 90 కోట్ల రూపాయలు ఇస్తారా అన్నది ఒక విషయం. మాకు ఇచ్చిన నియోజకవర్గంలో మేము చెప్పిన పనులు చేసే అధికారం ఇస్తారా?

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (అసెంబ్లి): అధ్యక్షా, ప్రతి ఎమ్.ఎల్.సి. భావం ఇదే. ఎమ్.ఎల్.ఏ.లకు ఎమ్.పి.లకు నిధులు ఉన్నట్లుగానే, ఎమ్.ఎల్.సి.లకు కూడా ఉండాలి. నియోజక వర్గంలో చిన్న చిన్న పనులు చేయించడానికి కూడా ఇబ్బందౌతోంది. ఈ విషయమై ఆర్థిక శాఖ మంత్రి ఆలోచించాలని కోరుతున్నాను. రూ.90 లక్షల వ్యవహారంలో నేను కూడా విక్టిమ్‌నే. ఆ సబ్జెక్ట్ నాకు తెలియను కూడా తెలియదు. అది జరిగింది. అందులో ఏమీ మొహమాటం లేదు.

జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోని కలెక్టర్ ఆఫీసులో ఒక రూమ్ ఎమ్.ఎల్.ఏ. ఎమ్.ఎల్.సి. ల సౌకర్యార్థం పెడితే వారు కలెక్టర్‌కి పిటీషన్స్ ఇవ్వడానికి వెళ్లినప్పుడు, ఇతరత్రా సమయాల్లో వినియోగించుకోవడాకి ఉంటుంది. ప్రజా ప్రతినిధులక గౌరవ ప్రదంగా కూడా ఉంటుంది. కర్నాటక తదితర రాష్ట్రాల్లో ఈ విధంగా ఉంది. ఈ విషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాను. ఒక అటెండరు, ఒక టైప్ మిషన్ ఉంటే ప్రజా ప్రతినిధులు ఆ రూమ్‌లో ఒక గంటో రెండు గంటలో ఉండి, ప్రజా సమస్యలపైన ఇంటరాక్ట్ కావడానికి ఆస్కారం ఉంటుంది. ఈ విషయమై ఆలోచించాలని కోరుతున్నాను. నిధులను తప్పనిసరిగా కేటాయించాలని, మా సహచర ఎమ్.ఎల్.సి.ల తరఫున అభ్యర్థిస్తున్నాను. డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నారు. హౌస్ సైట్స్‌కి సంబంధించిన విషయంపై కేసులు నడుస్తున్నాయి. ప్రజా అవసరాల దృష్ట్యా, నియోజకవర్గ నిధులను ఎమ్.ఎల్.సి.లకు కూడా కేటాయించాలని కోరుతున్నాను. ఈ విషయమై సహృదయంతో ఆలోచించి నిర్ణయం తీసుకొంటారని అనుకొంటున్నాను.

శ్రీ గిడుగు రుద్రరాజు (తూర్పుగోదావరి): అధ్యక్షా, స్థానిక సం స్థల ప్రజా ప్రతినిధులుగా శాసన మండలికి వచ్చాము. మేము అడగకపోతే, అడగలేదని బయట అంటారు. ప్రతి మండలం నుండి ఎమ్.పి.టి.సి.లు కానీ, జడ్‌పి.టి.సి.లు కానీ, కౌన్సిలర్స్ కానీ, కార్పోరేటర్స్ కానీ, జిల్లా యూనిట్ గా మామ్మల్ని ఎమ్.ఎల్.సి.లుగా చేశారు. ఎమ్.ఎల్.సి.లకు అభివృద్ధి నిధులు కేటాయిస్తే ఆయా పంచాయితీల్లో గానీ, గ్రామాల్లోగానీ అభివృద్ధి చేయవచ్చు అన్న దృక్పథంతో, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులందరూ ఉన్నారు, కాబట్టి, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధిగా మీ ద్వారా ఎమ్.ఎల్.సి.లకు నిధులు కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లి): అధ్యక్షా, సుధీర్ఘమైన రాజకీయ అనుభవం కలిగిన రోశయ్య గారు అంటే మాకు ప్రత్యేకమైన అభిమానం. 14 పర్యాయాలు అటు అసెంబ్లీలో కానీ, కౌన్సిల్‌లో గానీ బడ్జెట్‌ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కింది. ఈ దేశంలోనే అత్యంత పెద్ద బడ్జెటును ప్రవేశపెట్టిన ఘనత కూడా రోశయ్య గార్కే దక్కింది. ఈ విషయాలన్నీ ఆయనకు తెలియనివి కావు. మేము ఎన్నికై రెండు

సంవత్సరాలైంది. స్థానికంగా ఉన్న అనేక మంది, ప్రజాసమస్యలపై, చిన్న చిన్న విషయాలపై మా దగ్గరకు వచ్చి శాసనసభ్యులకు ఉన్నట్లుగానే మీకు కూడా నిధులు ఉంటాయా అని వారడగడం, వస్తాయని మేము చెప్పడం జరుగుతున్నది. మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇచ్చే డబ్బు కూడా అక్కడికి వెళుతుంది. కానీ మా జేబుల్లోకి వెళ్లదు. దయచేసి సహృదయంతో, విశాల హృదయంతో అర్థం చేసుకొని, ఈ విషయంలో ఆర్థిక మంత్రి దీని విషయంలో స్పందిస్తారని ఆశిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రశయన్ రెడ్డి (అసెంబ్లి): అధ్యక్షా, సంతోషకరమైన విషయమేమంటే, రోశయ్య గారు ఇక్కడ చీఫ్ ఆయన మా అందరి లీడర్‌షిప్ తీసుకొని, పోరాడి, సాధించాలని కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, ఎమ్.ఎల్.సి.ల పి.ఏ.లకు జీతాలు గత 8 మాసాలుగా రావడం లేదు. ఈ విషయాన్ని ఆర్థిక మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఎమ్.ఎల్.సి.ల పి.ఏ.లకు జీతాలు రావడం లేదని ప్రస్తావించారు. అది అడ్మినిస్ట్రేటీవ్ ప్రాబ్లమ్ తప్ప పి.ఏ.లకు జీతాలు ఇవ్వకపోవడమన్న ప్రశ్నే లేదు. అడ్మినిస్ట్రేటీవ్‌గా సరైన పద్ధతిలో లేదు. దీన్ని సరిదిద్దుతున్నారు. మీరు దాన్ని సార్ట్‌అవుట్ చేసుకోవచ్చు. 2006 వరకు మన రాష్ట్రంలో శాసనమండలి లేదు. శాసనసభ మాత్రమే ఉంది. మొట్ట మొదట్లో శాసనసభలో కాన్‌స్టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ అని రూ.50 లక్షలు ఇచ్చే వారం. గౌరవ సభ్యుల కోరిక మేరకు 2006-07వ సంవత్సరంలో ఒక కోటి రూపాయలకు పెంచడం జరిగింది. ఆ పథకం 31.3.2008తో రద్దు అయిపోయింది. ఇప్పుడు అమల్లో ఉన్న పథకం ఏమంటే, మండల లెవల్లో, మండల డెవలప్‌మెంట్ స్కీమ్ అని పెట్టి మండలానికి 90 లక్షల చొప్పున, సుమారు రూ. 990 లక్షలు గత సంవత్సరం బడ్జెట్ కేటాయించాము. మండల డెవలప్‌మెంట్ కోసం పెట్టాము. డెవలప్‌మెంట్ వర్క్సని అక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు, ఎమ్.ఎల్.సి.లకు ఏమైనా బార్‌ఉందన్న మాట నాకు తెలియదు. ఎవరైనా చెప్పి ఉంటే పొరపాటు అది. ఎమ్.ఎల్.ఏ.లు, ఎమ్.ఎల్.సి.లు, పార్లమెంట్ సభ్యులు, అక్కడ లోకల్ ప్రజాప్రతినిధులు కానీ.....

(అంతరాయం)

శ్రీ బి.మోహన్‌రెడ్డి : ఎమ్.ఎల్.సి. లను వారు పిలవడం లేదు.

(అంతరాయం)

శ్రీ పాటూరి సుధాకర్‌రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు): అధ్యక్షా, రోశయ్య గారు ఒక సమావేశంలో స్వయంగా చెప్పారు. శాసనసభ్యుల వత్తిడి ఎక్కువగా ఉంది. కాబట్టి మీకు ఒక కాన్‌స్టిట్యూయెన్సీని కన్‌ఫైన్ చేస్తున్నాను. వారి వత్తిడికి లొంగే మనం ఒక నియోజకవర్గానికి కన్‌ఫైన్ అయ్యాము. మా నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఎమ్.ఎల్.సి.లను గుర్తించడం జరుగుతోందా అంటే ఎవరూ గుర్తించడం లేదని చెపుతున్నాము. ఇప్పుడు మీరు (రోశయ్య) ఎమ్.ఎల్.సి. గా అయిన తరువాత రేపు మీకు ఏమి వస్తాయో నేనుకూడా చూస్తాను. (మైక్ లేకుండా మాట్లాడారు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, రేపు నాకు ఏమి వస్తుందో తెలియదు కానీ, ఈ రోజు కొంత మంది సభ్యులు మంచి మనస్సుతో మీరు కూడా మాతో వచ్చారని అనడమే అది నాకు కొండంత బలము.

ఉ. 11.00

నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఈ స్కీం అమలులో లేదు. నెక్స్ట్ ఎప్పుడైనా శాసన సభ్యులకు యిలాంటి కాన్సిస్టిటెన్సీ డెవలెప్‌మెంట్ ఫండు ఏర్పాటు చేసే పరిస్థితి వచ్చినప్పుడు తప్పని సరిగా శాసన మండలిలో వున్నటువంటి వారికి కూడా సమానమైన రీతిలో ఏర్పాటు చేసేదానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. కాని ఇప్పుడు ఆ స్కీం లేదు. దానిని మార్చాలి. ఆ స్కీమ్ ను నెక్స్ట్ మార్చుకుందాము.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, నాకు 6 మండలాలు ఉన్నాయి ఒక్క మండలంలో ఒక్క దానికి కూడా నేను ఎన్ని సార్లు పనికి సంబంధించి మంత్రి గారికి విన్నపం పంపినా వారు దానిని ఆనర్ చేయలేదు. అదే పరిస్థితి అందరికీ వుంది అన్నారు. మీరు మాకు సపెరేట్‌గా చేయకండి. కనీసం మాకున్న నియోజక వర్గాలలో మా హక్కులను కాపాడండి.

శ్రీ బి. రాధాకృష్ణయ్య : అధ్యక్షా, మండలానికి రూ. 90 లక్షలు యిచ్చిన దానిలో ఎమ్మెల్సీలకు ఏమైనా యిస్తే బాగుంటుంది. మేం ఆ విధంగా మాకు యివ్వవలసిందిగా మంత్రి గారి వద్దకు వెడితే ఆయన ఇన్‌ఛార్జ్ మినిస్టరు వద్దకు వెళ్లమని చెప్పారు. మేం ఇన్‌ఛార్జ్ మినిస్టరు వద్దకు వెడితే, వారు మాకు ముఖ్యమంత్రి గారు చెప్పింది ఎమ్మెల్యేలకు మాత్రమే చెయ్యమన్నారు. కాబట్టి వారికి మాత్రమే చేసాము, ఎమ్మెల్సీలకు కాదని అంటున్నారు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇవన్నీ కూడా బహుశా మాటల మధ్యలో వారు చెప్పి వుండవచ్చు. వీరు అడిగి వుండవచ్చు. కాని ప్రభుత్వం యిచ్చిన ఉత్తర్వుల గురించి నేను చెబుతున్నాను. ఎలాంటి విచక్షణా లేకుండా ఇన్‌ఛార్జ్ మినిస్టరుగా వుండేటువంటి ఆయన ఆ మండలానికి కావలసిన డెవలెప్‌మెంట్ వర్క్స్‌ను ఐడింటిఫై చేసి వాటికి మంజూరు యివ్వవలసిందిగా మాత్రమే చెప్పాము. అయితే, వాటిని ఐడింటిఫై చేసే విషయంలో ఒక్కొక్క ఇన్‌ఛార్జ్ మినిస్టరు ఒక్కొక్క రకంగా వ్యవహరించి వుండవచ్చు. నేనవన్నీ తప్పని కాని, లేదని కాని , వున్నదని కాని చెప్పలేను.

నేను ఎంతవరకూ ఎక్స్క్యూజ్ చేయగలను అంటే నెక్స్ట్ మళ్లా కాన్సిస్టిటెన్సీ డెవలెప్‌మెంట్ ఫండ్ లో పెట్టే స్కీం ని మనం రాష్ట్రంలో అమలు పరచడంలో చేసే ప్రయత్నంలో ఆన్ పార్ విత్ ఎమ్మెల్యేలతో బాటు ఎమ్మెల్సీలను కూడా ట్రీట్ చేసే దానికి నేను ముఖ్యమంత్రి గారితోను, మత్రి వర్గం వారితోనూ మాట్లాడతాను. తప్పకుండా ఆ స్కీం పునరుద్ధరణ అయినప్పుడు మనకు కూడా వస్తుంది.

ఒకటి, ఇక్కడ మాకు డబ్బు లేకపోతే మమ్మల్ని అందరినీ చాలా తక్కువగా చూస్తున్నారు అని అన్నారు. అది పొరపాటు. అసలీ సభ పేరే పెద్దల సభ. మీకు గౌరవం లేదంటే ఎలా? మీ అందరూ గౌరవనీయులు, మీరు ప్రశాంతంగా ఆలోచిస్తారని, ఎక్కడా కూడా ఉద్రిక్త వాతావరణం లేకుండా కార్యక్రమాలు సక్రమంగా జరుగుతాయని అందరూ అనుకుంటూ వుంటే, మాకు గౌరవం లేదంటే అది మనని మనం చులకన

చేసుకున్నట్లు అవుతుంది. అలా మనని మనం చులకన చేసుకోవద్దు. మనకు మంచి గౌరవం వుంది. గౌరవం ఒక్కటే కాదు, మీ బాధ్యతల నిర్వహణలో కూడా అవకాశం కల్పించడానికి, మీకు కూడా కొంత ఛాయిస్ యివ్వడానికి, భవిష్యత్తులో కాన్సిస్టిటెన్సీ డెవలెప్‌మెంట్ ఫండు పేరుతోగానీ, మరో పేరుతో గానీ ఏ దైనా మనం ఒక స్కీం టేకప్ చేసేప్పుడు ఆన్ పార్ విత్ ఎమ్మెల్యేస్ ఎమ్మెల్సీ లను కూడా చూసే దానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాను.

## మెదక్ జిల్లాలోని ముత్తంగికి టోల్‌ప్లాజాను తరలించుట

ప్రశ్న నెం . 7 (2309)
శ్రీ వి. భూపాల్ రెడ్డి:

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయ చేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) పటాన్ చెరువు – రామచంద్రాపురం వద్ద 9 వ నెంబరు జాతీయ రహదారిపై టోల్‌ఫ్లాజా ఏర్పాటు చేసి, వాహన దారులందరి నుండి టోల్ ట్యాక్సును వసూలు చేస్తున్న విషయం వాస్తవమవేనా?

ఆ) పటాన్ చెరువు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు ఆ ప్రాంతంలోని మండల కార్యాలయాలకు హాజరైనప్పుడల్లా వారిని టోల్ ట్యాక్స్ చెల్లించ వలసిందిగా బలవంతం చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, టోల్ ట్యాక్స్ చెల్లింపు నుండి చుట్టు ప్రక్కల ప్రాంత గ్రామస్తులను మినహాయించడం గాని, టోల్ సెంటర్‌ను పటాన్ చెరువు నుండి ముత్తంగికి తరలించడానికి గాని ఏదేని ప్రతిపాదన ఉన్నదా?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి. జీవన్ రెడ్డి) :

అ) అవునండీ.

ఆ, ఇ) మెదక్ జిల్లా కలెక్టరు ఆదేశాలను అనుసరించి, టోల్‌ప్లాజా మీదుగా నడుస్తున్న పటాన్ చెరువు పట్టణంలోని స్థానిక వాణిజ్యేతర వాహనాలను పటాన్ చెరువు/రామచంద్రాపురం తహసీల్దారు జారీ చేసిన గుర్తింపు కార్డును సమర్పించిన మీదట టోల్ ట్యాక్స్ చెల్లింపు నుండి మినహాయించడమవుతున్నది. తదనుసారంగా, టోల్ ప్లాజా నుండి 10 కిలో మీటర్ల దూరంలో నివసిస్తున్న స్థానిక నివాసితులకు పటాన్ చెరువు , రామచంద్రాపురం తహసీల్దార్లు గుర్తింపు పాసులను జారీ చేయనారంభించారు.

శ్రీ వి. భూపాల్ రెడ్డి (మెదక్): అధ్యక్షా, తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. నేను ప్రశ్న వేసినప్పుడు నిజమే అప్పుడు టోల్ ప్లాజాలో 10 కిలో మీటర్ల లోపున్న ప్రాంతంలో వసతి కల్పించలేదు. ఎమ్మార్వో సర్టిఫికెట్ మీద మినహాయింపు లేదు. అందుకే నేను ఆ ప్రశ్న వేశాను. బి మటుకు నేను ఏమీ మాట్లాడదలచుకోలేదు.

టోల్ ట్యాక్స్ చెల్లింపు నుంచి చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి పటాన్ చెరువు, రామచంద్రాపురం నుండి ఎక్కువ ప్రజలు అటూ యిటూ పోతారు గనుక , దానిని ముత్తంగికి గనుక తరలిస్తే బాగుంటుందని మా ప్రతిపాదన వుంది. దానిని చాలా మంది కోరుతున్నారు. మంత్రిగారిని కోరడం మూలంగా దానికి మాకు అవకాశం యిచ్చారు. కాబట్టి దీనిని కూడా చేస్తే చాలా బాగుంటుందని నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. వెంకట రామారెడ్డి (నిజామాబాదు) : అధ్యక్షా, గౌరవ మంత్రి గారిని కోరేదేమిటంటే, ఈ టోల్ ప్లాజాను పెట్టడం వల్ల పటాన్ చెరువు, రామచంద్రాపురం వాస్తవ్యులు ట్రాఫిక్ ఎక్కువగా వుండటం వల్ల మోటర్ సైకిల్సు, ఫోర్ వీలర్సు మీద పోతున్నారో , దాని వల్ల ట్రాఫిక్‌కి బాగా అంతరాయం కలుగుతున్నది. కాబట్టి వారికి సెపరేట్ రూట్ పెడితే బాగుంటుందని కోరుతున్నాను. లేదా దూరం వాస్తవ్యులైన అంటే నిజామాబాద్ ,మెదక్ , కర్ణాటక వాస్తవ్యులకు కూడా చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. దే ఆర్ బ్లాకింగ్ ఎంటైర్ వే. కాబట్టి వారికి సపెరేట్‌గా ఒక వే పెడితే బాగుంటుంది.

రెండవది మిత్రులు భూపాల్ రెడ్డి గారు చెప్పినట్లు దీనిని ముత్తంగికి మార్చే కంటే రుద్రారానికి మారిస్తే బాగుంటుంది. రుద్రారం చాలా పాతది, చాలా కన్వీనియంట్‌గా వుంటుందని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ టోల్‌ప్లాజా అన్నది ఎన్ని సంవత్సరాలలో కంప్లీట్ అవుతుంది? ఎన్ని సంవత్సరాలలోపు దానికి వసూలు చేస్తారు? దానికి గడువు ఏమైనా వుందా?

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు ట్రాఫిక్‌కు సైకిల్సు, రిక్షాలు, వైహికిల్సు మూలంగా అంతరాయం ఏర్పడుతుంది అంటున్నారు. ఎక్కడెక్కడైతే పట్టణాలు, హాబిటేషన్సు వస్తాయో అక్కడ సర్వీసు రూల్సు ఏర్పాటు చేస్తున్నాము. దాని ప్రకారం ఈ నేషనల్ హై వేల మీద ప్రయాణం చేసే భారీ మరియు ఇతర వాహనాలకు అంతరాయం కలుగకుండా వుండాలన్న ఆలోచనతో మేం రూల్సు తయారు చేస్తున్నాము. దీని నిర్మాణాన్ని రెండు సంవత్సరాలు చేయడం జరిగింది. టోటల్ కలెక్షన్ పీరియడ్ ఇయర్స్ 14 ఇయర్స్ . ఇప్పుడు మూడు సంవత్సరాలు పూర్తి అయింది. కాబట్టి, ఇంకా మిగిలిన కలెక్షన్ చెయ్యవలసిన పీరియడ్ టోటల్ 11 సంవత్సరాల 7 మాసాలు మాత్రమే వుంది. ఆ పీరియడ్ మాత్రమే కలెక్షన్ చేయడం జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, గతంలో రోడ్డు నిర్మాణానికి అయినటువంటి ఖర్చు రికవరీ అయ్యే వరకే టోల్ గేట్‌ను వసూలు చేసే సంప్రదాయం వుండేది. ఆ రకంగా రికవరీ అయిపోయిన తర్వాత కూడా టోల్‌గేట్స్ కంటిన్యూ అవుతున్న సందర్భాలు ఈ రాష్ట్రంలో చాలా ఎక్కువగా వున్నాయి. మీకు వీటిని గురించిన ఆన్సర్ వుందో లేదో నాకు తెలియదు. మీ వద్ద ఆన్సర్ రెడీగా వుండక పోవచ్చు. ఆ విధంగా డబ్బు రికవరీ అయిపోయినా కూడా యింకా కలెక్షన్స్ కంటిన్యూ అవుతున్న టోల్‌గేట్స్ ఎన్ని వున్నాయో మంత్రి గారు సమాధానం చెప్పగలరా? అలా అయినట్లైతే ఆ టోల్ గేట్స్‌ని రద్దు చేయడానికి ఏమైనా ప్రతిపాదన చేస్తారా?

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, ఈ టెండర్ ప్రక్రియ చేపట్టినప్పుడే దాని నిర్మాణ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకుని , ఎన్ని సంవత్సరాలు దాని టోల్‌గేట్ కలెక్టు చేసినట్లైతే వారికి రికవరీ వస్తుందో చూడటం జరుగుతుంది. ఆ విధంగా ఇన్ని సంవత్సరాలని టోల్‌గేట్ రికవరీ చేయడం జరుగుతుంది. బిల్ట్ ఆపరేషన్ దీనికి పీరియడ్ 11 సంవత్సరాల 7 మాసాలని మనం భావించాము. ఆ పీరియడ్ లోపల నిర్మాణం చేసిన కాంట్రాక్టరు కలెక్షను చేసుకోవడం జరుగుతుంది. ఆ పీరియడ్ పూర్తి అయిన తర్వాత ఆ సంబంధిత శాఖ తిరిగి తన అధీనంలోకి తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్ నేను బి.ఓ.టి గురించి అడగడం లేదు. దానికంటే ముందు గవర్నమెంట్ ఏషియన్ బ్యాంకు సహకారంతో, వరల్డ్ బ్యాంకు సహకారంతో రోడ్సు ఫార్మ్ చేసినవి వున్నాయి. దానికి మామూలుగా గవర్నమెంటే వసూలు చేస్తుంది. ఆ విధంగా ఆల్ రెడీ రికవరీ అయినటువంటి రూట్ ఉదాహరణకు విశాఖపట్నం టు అనకాపల్లి . అది ఏషియన్ బ్యాంకు డెవలెప్‌మెంట్ అథారటీ సహకారంతో, దాని ఇన్వెస్ట్‌మెంట్‌తో నిర్మాణం చేయడం జరిగింది. ఆ అమౌంటు అంతా కూడా రికవరీ చేయడం కూడా జరిగిపోయింది. అయిపోయిన తర్వాత కూడా యింకా టోకల్‌గేట్ కలెక్షన్సు కంటిన్యూ చేస్తూనే వున్నారు. ఇలాంటివి యింకా చాలా వున్నాయి. బి.ఓ.టి కింద కాకుండా గవర్నమెంట్ ఫండ్‌తో లేక వరల్డ్ బ్యాంకు ఫండుతో లేక ఏషియన్ బ్యాంకు ఫండుతో ఫార్మ్ చేసినవి చాలా వున్నాయి. మీ దగ్గర వాటికి సంబంధించి ఇన్ఫర్మేషన్ వుండక పోవచ్చు. వాటిని గుర్తించి, వాటిని పరిశీలించి దయచేసి రద్దు చేయడానికి ప్రయత్నం చేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, గతంలో ఆ విధంగా టోల్‌గేట్ కలెక్షన్ కు నిర్ణయించిన పీరియడ్ ముగియడంతోనే కలెక్షన్ రద్దు చేయవలసిందిగా నిర్ణయించడం జరిగింది. రాష్ట్ర పరిధిలో ఎక్కడెక్కడైతే ఈ విధంగా టోల్ ట్యాక్స్ కలెక్టు చేస్తున్నారో అది అక్కడ నిర్ణయించబడిన పీరియడ్ ప్రకారమే, నిర్మాణ వ్యయాన్ని రాబట్టుకున్న తర్వాత, ఆ పీరియడ్ ముగియగానే టోల్‌గేట్ కలెక్షన్ నిలిపివేయడం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సంబంధించి యింకా టోల్‌గేట్ ట్యాక్స్ కలెక్షన్ కొనసాగుతున్నట్లైతే మేం తప్పకుండా పరిశీలింపజేసి, దానికి తగు విధంగా చర్యలు తీసుకుంటాము.

ఉ. 11.10

<u>గురుకుల పాఠశాలలో అడ్‌హాక్ ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ</u>

ప్రశ్న నెం. 8 (2252)
శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి:

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ నైవాసిక పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన పని చేస్తున్న ఉపాధ్యాయులు, వారు పని చేస్తున్న కాలపరిమితితోపాటు వారు ఎంత మంది ఉన్నారు?

ఆ) వారు రెగ్యులర్ పదవులలో రెగ్యులర్ పే స్కేల్సుతో పని చేస్తున్నారా?

ఇ) వారి సర్వీసులను క్రమబద్ధం చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఈ) లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి? ఎప్పటిలోగా వారి సర్వీసులను క్రమబద్ధం చేయడమవుతుంది?

సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు (శ్రీ పిల్లి సుభాస్ చంద్రబోస్):

అ) గత 20 సంవత్సరాలుగా ఎపిఎస్‌డబ్ల్యుఆర్ విద్యా సంస్థల్లో 39 మంది తాత్కాలిక ఉపాధ్యాయులు పని చేస్తున్నారు.

ఆ) అవునండీ.

ఇ) అవునండీ.

ఈ) ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ పాఠశాలలో 20 సంవత్సరాల క్రితం ఆ రోజులలో టీచర్స్ రిక్రూట్‌మెంట్ మీద బ్యాన్ ఉండడం జిల్లా కలెక్టర్సు, ప్రిన్సిపల్స్‌తో ఏర్పాటు అయిన కమిటీకి అడ్‌హాక్‌గా టీచర్సు నియామకం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఆ ఆదేశాలకనుగుణంగా ఆ కమిటీ 42 మందిని అడహాక్ టీచర్స్‌గా అపాయింట్ చేశారు. వారిలో ఒకరు చనిపోయారు, ఇద్దరు టీచర్స్ రిటైర్ అయ్యారు. మిగిలిన 39 మందిని టీచర్సును రెగ్యులరైజ్ చేయలేదు. వారందరూ రెగ్యులర్ పోస్టులలో పని చేస్తున్నారు, రెగ్యులర్ పే స్కేల్సు పొందుతున్నారు. అప్పటి నుండి వారికి వార్షిక ఇంక్రిమెంట్ కూడా రెగ్యులర్‌గా పే చేస్తున్నారు. కాని వారిని ఇప్పటి వరకు ఎందుకు క్రమబద్దీకరణ ఎందుకు చేయలేదు? వారి తరువాత అపాయింట్ అయిన కాంట్రాక్టు టీచర్సు రెగ్యులర్‌గా అపాయింట్ కాకున్నా వారందరిని రెగ్యులరైజ్ చేశారు. వీరంతా పూర్తి స్కేల్‌లో పని చేస్తున్నప్పటికి, క్వాలిఫై అయినప్పటికీ క్రమబద్దీకరణ చేయకపోవడానికి కారణం ఏమిటి? మా మంత్రిగారిని ప్రశంసిస్తున్నాను. వారు ఒప్పుకున్నారు. వారి హయాంలో అయినా వారందరి సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం): ఇంతవరకు వేలమంది కాంట్రాక్టు లెక్చరర్సును రెగ్యులరైజ్ చేశారు. 39 మంది మిగిలారు. ఆ ఫైలు గవర్నమెంట్‌కు పంపించారా? దాని మీద ఏమైనా రెస్పాన్స్ వచ్చిందా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వి. బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): గురుకుల పాఠశాలల్లో ఈ సంవత్సరం ఐదవ తరగతి పిల్లలను చేర్చారు. ఇప్పటి వరకు గురుకుల పాఠశాలల్లో ఆరవ తరగతి వారిని చేర్చేవారు. కాని ఈ సంవత్సరం అతి చిన్న పిల్లలైన 5వ తరగతి వారిని చేర్చారు మరియు +2 వారిని కూడా ఈ సంవత్సరం

చేర్చడం జరిగింది. ఈ కంపోజిషన్ చాలా ఇబ్బందిగా ఉంది. అతి పెద్ద పిల్లలను, అతి చిన్న పిల్లలను ఒకేసారి చేర్చారు. వీరందరికీ కావలసిన సౌకర్యాలను మాత్రం కల్పించలేదు. గతంలో గురుకుల పాఠశాల వ్యవస్థకు అనుగుణంగా సీట్సు, రూమ్సు ఉండేవి. కాని ఇప్పుడు కొత్తవారిని చేర్చడం వల్ల వారందరికి రూమ్సు, భోజన వసతి సదుపాయాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేదు. అందువల్ల పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి వారందరికీ అదనంగా రూమ్సు, భోజన వసతి సదుపాయాలు కల్పించాలని, టీచర్సును అదనంగా చేర్చాలని కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాస్ చంద్రబోస్: ఈ అడ్‌హాక్ టీచర్సును 1987 నుండి 1989 వరకు జిల్లాల లెవెల్‌లో జిల్లా కలెక్టర్లు అపాయింట్ చేసుకోవడం జరిగింది. అప్పుడు దాదాపు వంద మందిని అపాయింట్ చేసుకున్నారు. 58 మందిని అడహాక్ టీచర్సును రెగ్యులరైజ్ చేయడం జరిగింది. ఫైనాన్సు అండ్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ తే.25.11.1993న ఒక జిఒ ఇష్యూ చేసింది. అప్పటికి ఐదు సంవత్సరాలు ఎవరైతే ఫుల్‌ఫిల్ చేశారో వారందరిని రెగ్యులర్ చేయమని, the persons appointed should possess qualifications as per Rules. రూల్సు ప్రకారం ఎవరికైతే క్వాలిఫికేషన్సు ఉన్నాయో వారిని రెగ్యులరైజ్ చేయమని అన్నారు. దే షుడ్ బి విథిన్ ది ఏజ్ లిమిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పాటించి, ఈ కండిషన్సుతో జిఒ ఇచ్చారు. తే.25.11.1991 కట్ ఆఫ్ డేట్ ఇచ్చారు. ఆ ప్రకారంగా 50 మందిని రెగ్యులరైజ్ చేయడం జరిగింది. వారిలో ముగ్గురు రిటైర్ అయ్యారు. ఇంకా 39 మంది ఉన్నారు. వారందరికీ హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ ప్రకారం వారందరికీ పే స్కేల్సు, ఇంక్రిమెంట్సు ఇవ్వడం జరిగింది. వారందరిని రెగ్యులరైజ్ చేయాలని మాకు కూడా ఉంది. సుధాకర్ రెడ్డిగారు చెప్పినట్లు కాంట్రాక్టు టీచర్సును గౌరవ ముఖ్యమంత్రిగారు ఉదార హృదయంతో 1243 మందిని రెగ్యులరైజ్ చేయడం జరిగింది. 39 మంది మాకు భారం కాదు. జిఒ నెం.212 ను రిలేక్సేషన్ చేయాలి. దానికి సంబంధించి లా సెక్రటరీ గారు ఫైనాన్సు డిపార్ట్‌మెంట్ కాంకరెన్సు పొందాలని అన్నారు. దాని మీద ఫైల్ ఇనిషియేట్ చేయడం, ఫైనాన్సు డిపార్ట్‌మెంట్‌కు పంపడం చేసాం. బోర్డు ఆఫ్ గవర్నెన్సుకు దాని మీద మీటింగు ఏర్పాటు చేసి రూల్సును క్వాలిఫికేషన్సు ఉన్న వారిని రిలాక్సేషన్ చేసి ఆమోదించడం కోసం ఫైనాన్సు డిపార్ట్‌మెంట్ పరిశీలనలో ఫైల్ ఉంది. ఈ లోపు ఫైనాన్సు అండ్ ప్లానింగ్ ఇచ్చిన కట్ ఆఫ్ డేట్ మించి వారు చేయలేరు. ముఖ్యమంత్రిగారికి డైరెక్ట్‌గా ఫైల్ ఇనిషియేట్ చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారి నుండి ఫార్మల్ అప్రూవల్ తీసుకొని ఫైల్ తయారుచేస్తాము. తరువాత ఫైనాన్సు డిపార్ట్‌మెంట్ క్లియరెన్సు పొందడం ఈజీ అవుతుందని చూస్తున్నాము. మా సెక్రటరీగారు, ప్రిన్సిపల్ సెక్రటరీగారికి కూడా చేయాలని ఉంది. 1243 మందిని రెగ్యులరైజ్ చేసిన తరువాత 39 మందిని కూడా రెగ్యులరైజ్ చేయాలని ఉంది. అది ఇబ్బంది కాదు.

శ్రీ వి. బాలసుబ్రహ్మణ్యం: గురుకుల పాఠశాలల్లో కొత్తగా చేరిన పిల్లల సదుపాయాల గురించి ఏమి చేశారు.

శ్రీ పిల్లి సుభాస్ చంద్రబోస్: అభివృద్ధి ప్రొవైడ్ చేయడం అనేది నిరంతర ప్రక్రియ. ఫేజ్డ్ మ్యానర్‌లో చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

## ఇ.బి.సి. ఇంజనీరింగు విద్యార్థులకు ఫీజును తిరిగి చెల్లించుట

ప్రశ్న నెం .9 (2333)
సర్వశ్రీ గిడుగు రుద్రరాజు, కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్:

గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన ఇంజనీరింగు విద్యార్థులకు ఫీజును తిరిగి చెల్లిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, రాష్ట్రంలో ప్రత్యేకించి తూర్పుగోదావరి జిల్లాలో ఈ పథకం కోసం ఖర్చు చేసిన మొత్తం ఎంత? ఎంతమంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారు?

ఉన్నత విద్యాశాఖామాత్యులు (శ్రీ ఆర్. చెంగారెడ్డి):

అ. లేదండీ.

ఆ.ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గిడుగు రుద్రరాజు:ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి నేతృత్వంలో దేశంలోనే ఎక్కడా లేని విధంగా వెనుకబడిన కులాలకు సంబంధించి, మైనారిటీలకు స్కాలర్‌షిప్ రీఇంబర్స్‌మెంట్ కాన్‌సెప్ట్ తీసుకురావడం జరిగింది. అగ్రవర్ణాల్లో చాలామంది ఆర్థికంగా వెనుకబడిన వారు ఉన్నారు. ప్రొఫెషనల్ కోర్సులలో ఇంజనీరింగ్, ఎమ్‌బిఎ, మెడిసెన్ మొదలైన కోర్సులలో వారి పిల్లలను చదివించడానికి ఆర్థిక స్థోమత లేని పరిస్థితి ఈ సమాజంలో ఉంది. దీనిని పరిశీలించి బిసి, మైనారిటీలకు స్కాలర్‌షిప్స్, రీఇంబర్స్‌మెంట్ ఇచ్చిన విధంగా ఆర్థికంగా వెనుకబడిన వారికి కూడా స్కాలర్‌షిప్, ఫీజు రీఇంబర్స్‌మెంట్ ఇచ్చే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉందా? ఆ విధంగా వారికి కూడా అమలు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత వెనుకబడిన తరగతులకు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, ఫిజికల్లీ హ్యాండీకాప్డ్ మొదలైన అందరికీ ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేయడం జరిగింది. ఇందులో అమౌంట్ ఎస్టిమేటెడ్ to be required for saturation, దీనికి శాంక్షన్ చేయడం జరిగింది. ఈ స్కాలర్‌షిప్స్ అన్నీ మానిటర్ చేయడం కోసం జిఒ నెం.276 ప్రకారం హయ్యర్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ కమిటీ పెట్టి వీటన్నిటి శాంక్షన్సు రిలీజ్ చేయడం జరుగుతుంది. అదే విధంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి, ఎకనామికల్లీ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు రీఇంబర్స్‌మెంట్ కన్సిడర్ చేయడం జరిగింది. డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో, పాలిటెక్నిక్ , ప్రొఫెషనల్ కోర్సుల వారికి అకడమిక్ ఇయర్ 2009-10లో రు.1లక్ష లోపు ఆదాయం ఉండే వారికి ఫీజు రీఇంబర్స్‌మెంట్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ఉ. 11.20

కాబట్టి, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు కూడా న్యాయంచేయడం జరుగుతోంది.

## కొత్త విశ్వవిద్యాలయాల స్థాపన

ప్రశ్న నెం.10 (2278)
శ్రీ దాడి వీరభద్రరావు, శ్రీ నిమ్మకాయల చినరాజప్ప, శ్రీ చుక్కా. రామయ్య:

గౌరవనీయులైన న్యాయ, కోర్టులు, ఉన్నత విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గత నాలుగున్నర సంవత్సరాలలో, రాష్ట్రంలో మంజూరయిన విశ్వవిద్యాలయాల సంఖ్య ఎంత?

ఆ) అందులో యుజిసి ద్వారా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల వివరాలేమిటి?

ఇ) 2008-09 సంవత్సర కాలంలో విశ్వవిద్యాలయాల వారీగా విడుదలయిన నిధుల వివరాలేమిటి? కేటాయించిన భూమి విస్తీర్ణం ఎంత?

ఈ) శాఖలు, బోధనా సిబ్బంది, విద్యార్థుల వివరాలు సభా సమక్షంలో ఉంచడమయిందా?

న్యాయ, కోర్టులు, ఉన్నత విద్యా శాఖ మంత్రి (శ్రీ ఆర్.చెంగారెడ్డి)

అ) 17 రాష్ట్ర విశ్వవిద్యాలయాలను మంజూరు చేయడమయ్యింది.

ఆ) యుజిసి చట్టం 2 (ఎఫ్) విభాగం ప్రకారం అన్ని విశ్వవిద్యాలయాలు గుర్తింపు పొందాయి.

ఇ) 2008-09 సంవత్సర కాలంలో విశ్వవిద్యాలయాల వారీగా విడుదలయిన నిధుల వివరాలు, కేటాయించిన భూమి విస్తీర్ణం ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | విశ్వవిద్యాలయం పేరు | విడుదల చేసిన నిధులు (రూ.కోట్లలో) | కేటాయించిన భూవిస్తీర్ణం |
|---|---|---|---|
| 1 | తెలంగాణ విశ్వవిద్యాలయం నిజామాబాద్ | 12.00 | 577 ఎకరాలు |
| 2 | మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం నల్గొండ | 10.00 | 230 ఎకరాలు |
| 3 | ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం, రాజమండ్రి | 12.00 | 173 ఎకరాలు (సేకరణ క్రింద) |
| 4 | యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప | 42.00 | 473 ఎకరాలు |
| 5 | పాలమూరు విశ్వవిద్యాలయం, మహబుబ్‌నగర్ | 2.50 | 170 ఎకరాలు |
| 6 | శాతవాహన విశ్వవిద్యాలయం, కరీంనగర్ | 2.50 | 209 ఎకరాలు ప్రభుత్వ భూమిని గుర్తించడమయింది. |
| 7 | డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం, శ్రీకాకుళం | 2.50 | 208 ఎకరాలు |
| 8 | కృష్ణా విశ్వవిద్యాలయం, మచిలీపట్నం | 2.50 | 200 ఎకరాలు ప్రభుత్వ భూమిని గుర్తించడమయింది. |
| 9 | రాయలసీమ విశ్వవిద్యాలయం, కర్నూలు | 2.50 | 152 ఎకరాలు |
| 10 | విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, నెల్లూరు | 2.50 | 150 ఎకరాలు ప్రభుత్వ భూమిని గుర్తించి, 65 ఎకరాలుఅప్పగించడమయింది. |
| 11 | జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, కాకినాడ | 65.00 | కాకినాడ, అనంతపురం, హైదరాబాదు (మాసబ్ ట్యాంక్) వద్ద జెఎన్‌టియు కళాశాలలో ఇదివరకటి ఆవరణలు. |
| 12 | జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, అనంతపురం | | |
| 13 | జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు | | |
| 14 | రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్, ఇడుపులపాయ, కడప జిల్లా | 301.00 | 275 ఎకరాలు |
| 15 | ఎ.పి.న్యాయ విశ్వవిద్యాలయం, విశాఖపట్నం | 0.55 | 155 ఎకరాలు ప్రభుత్వ భూమిని గుర్తించడమయింది. |
| 16 | శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం, తిరుపతి | 51.40 | 215 ఎకరాలు |
| 17 | ఎ.పి హార్టికల్చర్ విశ్వవిద్యాలయం, తాడేపల్లిగూడెం | 9.86 | 589 ఎకరాలు |

ఈ) అవునండీ. వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

| వరుస సంఖ | విశ్వవిద్యాలయం పేరు | శాఖల సంఖ్య | ప్రొఫెసర్ల సంఖ్య | అసోసియేట్ ప్రొఫెసర్ల సంఖ్య | అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఖ్య | విద్యార్థుల సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| 1 | తెలంగాణ విశ్వవిద్యాలయం నిజామాబాద్ | 18 | 12 | 17 | 49 | 540 |
| 2 | మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం, నల్గొండ | 6 | 6 | 12 | 21 | 180 |
| 3 | ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం, రాజమండ్రి | 8 | 8 | 15 | 25 | 240 |
| 4 | యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప | 26 | 26 | 52 | 104 | 780 |
| 5 | పాలమూరు విశ్వవిద్యాలయం, మహబూబ్‌నగర్ | 8 | 5 | 8 | 18 | 310 |
| 6 | శాతవాహన విశ్వవిద్యాలయం, కరీంనగర్ | 8 | 8 | 12 | 28 | 260 |
| 7 | డా.బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం, శ్రీకాకుళం | 13 | 11 | 45 | 15 | 518 |
| 8 | కృష్ణా విశ్వవిద్యాలయం, మచిలీపట్నం | 6 | 6 | 12 | 24 | 180 |
| 9 | రాయలసీమ విశ్వవిద్యాలయం, కర్నూలు | 13 | | 65 | | 800 |
| 10 | విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, నెల్లూరు | 6 | 6 | 12 | 24 | 180 |
| 11 | జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, కాకినాడ | 15 | 30 | 44 | 111 | 800 |
| 12 | జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, అనంతపురం | 15 | 32 | 48 | 117 | 955 |
| 13 | జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు | 9 | 8 | 10 | 27 | 260 |
| 14 | రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్, ఇడుపులపాయ, కడప జిల్లా | + 2 కోర్స్ | | 347 మెంటార్స్ | | 6310 |
| 15 | ఎ.పి. న్యాయ విశ్వవిద్యాలయం, విశాఖపట్నం | విద్యాపరమైన కార్యక్రమం ప్రారంభం కాలేదు. | | | | |
| 16 | శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం, తిరుపతి | 33 | 109 | 171 | 360 | 1678 |
| 17 | ఎ.పి హార్టికల్చర్ విశ్వవిద్యాలయం, తాడేపల్లిగూడెం | 12 | 23 | 61 | 149 | 517 |

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, ఒక యూనివర్శిటీకి రూ.65 కోట్లు, ఇంకొక యూనివర్శిటీకి రూ.300 కోట్లు, మరో యూనివర్శిటీకి రూ.2.50 కోట్లు ఇచ్చారు. వీటిని ఏ ప్రాతిపధికపై మంజూరు చేస్తున్నారు?

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, 17 యూనివర్శిటీలను మంజూరు చేసారు. అయితే, చాలా చోట్ల, దాదాపు అన్ని చోట్ల కూడా టెంపరరీ, ఇన్‌సఫిషియంట్ ఎకామడేషన్‌తో యూనివర్శిటీలు నడుస్తున్నాయి. ఇప్పుడు అలాట్‌మెంట్ అయినా సరే, కనీసం బిల్డింగుల నిర్మాణం కోసమైనా సఫిషియంట్ ఫండ్స్ విడుదల చేసిన దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. ఇడుపులపాయ యూనివర్శిటీకి రూ.300 కోట్ల మంజూరు చేసారు. కనీసం ఆ బేసిస్‌లోనైనా మిగిలిన యూనివర్శిటీలకు కూడా ఒక్కొక్క దానికి రూ.100 కోట్లైనా మంజూరు చేసి ఉంటే న్యాయం జరిగేది. కాని చాలా తక్కువగా రూ. 12 కోట్లు, రూ.10 కోట్లే మంజూరు చేసారు. మరో ఏడు యూనివర్శిటీలకైతే రూ.2.50 కోట్లు, మరో యూనివర్శిటీకి కేవలం రూ.55 లక్షలు ఇవ్వడం జరిగింది. ఇవన్నీ సరిపోతాయా? ఎందుచేతనంటే, ఒక విశ్వవిద్యాలయం పెట్టినప్పుడు Status of the University should be maintained. దాని dignity and decorum కాపాడితేనే, యూనివర్శిటీ లెవెల్ వస్తుంద తప్పా, యూనివర్శిటీలను కూడా కాలేజీల స్థాయికి మార్చేటువ ంటి పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి. యూనివర్శిటీలను పెట్టామనేది ప్రాముఖ్యం కాదు. పెట్టిన వాటికి సఫిషియంట్‌గా, పూర్తిగా fullfledged గా రూపుదిద్దుకునేలా త్వరగా చర్యలు తీసుకుంటారా? ఈ యూనివర్శిటీలకు తగిన బిల్డింగులను ఏర్పాటుచేయుటకు సరిపడిన ఫండ్స్‌ను, రైజ్ చేసి మళ్లీ earmark చేస్తారా? అని ప్రశ్నిస్తున్నాను.

రెండవది, చాలాచోట్ల, అయిదు, ఆరు డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. అయిదు, ఆరు అనేది చాలా తక్కువ డిపార్ట్‌మెంట్స్ కాబట్టి, వాటన్నింటినీ, కనీసం 12 నుండి 13 వరకు పెంచకపోతే లాభంలేదు. లేదంటే, ఆ యూనివర్శిటీలు fullpledged గా ఉండే పరిస్థితి లేదు. మిగిలిన కోర్సుల కొరకు వేరే యునివర్శిటీలకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి, యూనివర్శిటీలన్నింటిలోనూ డిపార్ట్‌మెంట్స్‌ను పెంచడానికి తగిన చర్యలు తీసుకుంటారా?

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, చారిత్రక కారణాల వలన తెలంగాణా ప్రాంతం వెనుకబడిన విషయం మీకు తెలుసు. మీరు ఇచ్చిన అలాట్‌మెంట్లను చూసినట్లయితే, తెలంగాణా యూనివర్శిటీకి రూ. 12 కోట్లిచ్చారు. నల్గొండ యూనివర్శిటీకి రూ. 10 కోట్లే ఇచ్చారు. శాతవాహన యూనివర్శిటీకి కూడా చాలా తక్కువ ఇచ్చారు. అంటే పేరుకు యూనివర్శిటీలనుపెట్టి, సంతృప్తిపరచదలచారా? లేక ఆ యూనివర్శిటీల వర్కింగుకు కావలసిన డబ్బును ఇవ్వదలచుకున్నారా? అది స్పష్టంగా చెప్పవలసినదిగా కోరుతున్నాను.

రెండవది, ఎంతమంది ఫ్యాకల్టీల అపాయింట్‌మెంట్ జరిగింది? ఎక్కడ ఏ ఏ ఫ్యాకల్టీల నియామకం జరుగుతున్నాది? రెండు సంవత్సరాలు అయ్యింది. తెలంగాణా యూనివర్శిటీ ఎప్పుడు ఏర్పాటు అయ్యిందో, అప్పుడే యోగీ వేమన యూనివర్శిటీ కూడా ఆరంభమైయ్యింది. మీరు దాని డెవలప్‌మెంట్లను చూడండి, డిచ్‌పల్లిలో ఉన్న తెలంగాణా యూనివర్శిటీ యొక్క నిర్మాణాలను చూడండి. ఈ వివక్షత ఉన్నదని ప్రజలలో అసంతృప్తి వస్తుందని, మీరు గుర్తిస్తున్నారా అని మీకు మనవిచేస్తున్నాను.

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి (మహబూబ్‌నగర్): అధ్యక్షా, ఒకే ఒక్క క్వశ్చన్ అధ్యక్షా, మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు విశ్వవిద్యాలయానికి కేవలం రూ. 2.50 కోట్లు, 170 ఎకరాల ల్యాండ్ అలాట్ చేసారు. ఈ 170 ఎకరాల స్థలానికి కాంపౌండ్ వాల్ కట్టడానికి ఎమైనా ఎస్టిమేట్స్ తయారుచేసారా? విద్యార్థులకు సంబంధించిన మరుగుదొడ్లు నిర్మించడానికి ఎమైనా ఎస్టిమేట్స్ తయారుచేసారా? ఇప్పుడిచ్చిన ఈ రూ.2.50 కోట్లతో కనీసం కాంపౌండ్ వాల్ మరియు అక్కడ చేరిన విద్యార్థులకు మరుగుదొడ్లు నిర్మించడానికి కూడా ఈ బడ్జెట్ సరిపోతుందా? చెప్పవలసినదిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లి): అధ్యక్షా, ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం, ఇది రాజమండ్రిలో ఏర్పాటు చేయబడింది. ఇది ఉభయ గోదావరి జిల్లాలకు ప్రధానమైనది. తతిమా యూనివర్శిటీలకన్నింటికీ ల్యాండ్ ఎక్విజిషన్ జరిగింది. రాజమండ్రిలో ఉన్న ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం విషయంలో, ల్యాండ్ ఈజ్ అండర్ ఎక్విజిషన్ అని ఇచ్చారు. ఎంతవరకూ ల్యాండ్ ఎక్వైర్ చేసారు, ఏ మేరకు దాని యొక్క స్థితి ఉందనే విషయాలను చెప్పాల్సిందిగా తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఆర్.చెంగారెడ్డి: అధ్యక్షా, యూనివర్శిటీలను ఇంత పెద్ద ఎత్తున పెట్టడమే మన ఆంధ్రప్రదేశ్‌కి గర్వకారణం. ఎందుకంటే, ఒకేసారి 17 యూనివర్శిటీలను, జిల్లాకొక యూనివర్శిటీగా పెట్టడం జరిగింది. ఇంతకుముందు ఆంధ్ర యూనివర్శిటీ ఉండేది, వెంకటేశ్వర యూనివర్శిటీ ఉండేది. వాటిని ఏర్పాటుచేసినప్పుడు కూడా, infrastructure గాని, faculty గాని, ఉన్నట్లు అన్నీ పెట్టలేదు. కాని ప్రారంభం కాబట్టి, బడ్జెటరీ ప్రొవిజన్, ఫైనాన్షియల్ ప్రొవిజన్ చూసుకొని, అప్పట్లో బడ్జెట్ అలోకేట్ చేయడం జరిగింది. అదేవిధంగా, ఇప్పటి యూనివర్శిటీలకు కూడా need based ఎక్కడ అవసరం ఉందో, అక్కడ పెట్టడం జరుగుతుంది. ఫైనాన్షియల్‌గా ఇంప్రూవ్‌మెంట్ అయిన తరువాత వాటిని తప్పక అన్ని విధాలుగా infrastructure, faculty ని ఏర్పాటుచేయడం జరుగుతుంది.

తరువాత రాజీవ్ గాంధీ యూనివర్శిటీ, It is a new experiment, గ్రామీణ ప్రాంతాలలో ఉండే విద్యార్థులందరికీ ఉపయోగపడేలా ఉంటుందని, ఒక ఛాలెంజ్‌గా తీసుకొని చేసిన యూనివర్శిటీ ఇది. 6,300 మంది విద్యార్థులను చేర్చడం జరిగింది. ప్రభుత్వం కూడా కావలసిన ఆర్థిక వనరులను చేకూర్చుకొని, infrastructure, including buildings కూడా ఏర్పాటుచేయడం జరుగుతుంది. తరువాత జె.ఎన్.టి.యు కూడా మూడు ప్రాంతాలలో కాకినాడ, అనంతపురం, హైదరాబాదు అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ, అన్నింటికీ కలిపి రూ.65 కోట్లు అలోకేట్ చేయడం జరిగింది.

ఉ. 11.30

ఈ విధంగా ఆదికవి నన్నయ్య యూనివర్సిటీకి సంబంధించిన ల్యాండ్ ఎక్విజీషన్ గురించి ఇప్పుడు కోర్టులో పెండింగు ఉంది. అతి తొందరగా ఈ 2009 సంవత్సరంలోనే దానికి కూడా ఒక పరిష్కారం ఏర్పడుతుంది.

మిస్టర్ ఛైర్మన్:- వైజాగ్ "లా" యూనివర్సిటీ గురించి కూడా చెప్పారు.

శ్రీ ఆర్.చెంగారెడ్డి:- వాటికి కూడా బడ్జెట్ అలొకేట్ చేయడం జరుగుతుంది, because the Hon'ble Chairman is very much interested in that.

MR.CHAIRMAN:- There are also Law Universities proposed in Vizag, Cuddaph, but the amount allocated is very meagre.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఆర్థిక వనరులు ఇంప్రూవ్ అయిన తర్వాత తప్పనిసరిగా వాటికి కూడా తగిన బడ్జెట్ అలొకేట్ చేయడం జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు:- అధ్యక్షా, మంత్రిగారు కనీసం ఈ బడ్జెట్‌లో రివిజన్ పెట్టి తక్కువగా కేటాయించిన డబ్బులు ఏవైతే ఉన్నాయో రూ.55 లక్షలు విశాఖపట్టణం "లా" యూనివర్సిటీకి కేటాయిస్తే "లా" యూనివర్సిటీ ఛైర్మన్ గారు కూడా పాయింట్ అవుట్ చేశారు. అలాగే ఏడు యూనివర్సిటీలకు రెండున్నర కోట్ల రూపాయలు ఇచ్చారు. వాటిని రివైజ్ చేసి బిల్డింగ్సుకు కావలసినటువంటి అమౌంట్సును ఇయర్ మార్క్ చేస్తారా అన్నది స్పష్టంగా చెప్పండి.

శ్రీ ఆర్.చెంగారెడ్డి:- "లా" యూనివర్సిటీకి కూడా కేటాయించింది 2008-2009 వరకే. 2009 నుంచి వాళ్లకు కావలసినంత అమౌంటు కేటాయించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుంది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:- అధ్యక్షా, పాలమూరు జిల్లాలో ఎక్కువగా లేబర్ ఉంటారు కాబట్టి ఆ విశ్వ విద్యాలయంలో లేబర్‌కు సంబంధించినటువంటి ఫ్యాకల్టీ ఏమైనా ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీ సింగం బసవ పున్నయ్య (అసెంబ్లి):- అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం కృష్ణా విశ్వ విద్యాలయాన్ని ప్రారంభించి మచిలీపట్టణంలో స్థాపించినందుకు ముందుగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. తరువాత మచిలీపట్టణం అనే విషయానికి వచ్చే సరికి మచిలీపట్టణంలో స్వాతంత్ర్య భావాలను ప్రచారం చేయడానికి వంద సంవత్సరాలనాడు కోపెల్ల హనుమంతరావు, డా.పట్టాభి సీతారామయ్య, ముట్నూరి కృష్ణారావు గార్లు కలిసి జాతీయ కళాశాలలను పెట్టారు. ఆ కళాశాలల ఉద్దేశ్యం ప్రజలలో స్వాతంత్ర్య భావాలను పెంపొందించి జాతీయ భావాలను ప్రభోదించడానికి పెట్టినటువంటి కళాశాల. అలాంటి కళాశాల ప్రాంగణంలోనే ఈ కృష్ణా విశ్వ విద్యాలయాన్ని పెట్టారు. అందుచేత ప్రభుత్వం వారిని, మంత్రి గారిని నేను అడిగేది ఏమిటంటే ఆ కళాశాలలను కూడా ఈ విశ్వ విద్యాలయంలో విలీనం చేసుకోవడానికి ఏమైనా ప్రపోజల్స్ ఉన్నాయా? విలీనం చేసుకోవడానికి మీరు ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు బసవ పున్నయ్య గారు చెప్పినట్లుగా విలీనం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

(అంతరాయం)

MR.CHAIRMAN:- Please take your seat. Now, Question hour is over.

MR. CHAIRMAN: All papers deemed to have been laid on the Table of the House.

## సభాసమక్షంలో ఉంచిన పత్రాలు

1) A copy of the 33rd Annual Report of the Sponge Iron India Ltd., for the year 2007-2008, as required under Section-619 (2) of the Companies Act 1956,

2) A copy of the Annual Accounts of Andhra Pradesh State Road Transport Corporation, for the year 2006-2007 together with Audit Report, as required under Section 33 (4) of Road Transport Corporation Act, 1950 and

3) A copy of the 33rd Annual Report of the Andhra Pradesh Forest Development Corporation Ltd., for the year 2007-2008, as required under Section 610-A of the Companies act, 1956.

## కమిటీ నివేదిక సమర్పణ

MR. CHAIRMAN: Now, I will request Sri Singam Basava Punniah, Member of the Committee on Rules, to move a motion to present the " First Report of the Committee on Rules" to the House.

SRI SINGAM BASAVA PUNNAIAH MEMBER, COMMITTEE OF RULES: Sir, on behalf of the Chairman of the committee on Rules, I beg to present to the House :

"The First Report of the Committee on Rules.'

MR. CHAIRMAN: Report presented.

(Thumping of desks and claps by the Hon'ble Members)

మిస్టర్ ఛైర్మన్:- రూల్స్ కమిటీ ఒక రిపోర్టు ఇచ్చింది. దానికి మీరందరు కూడా సహకరించారు. ఇప్పుడు అడ్‌హాక్ రూల్స్ పోయి we are getting regular rules. I congratulate the Members who co-operated also.

శ్రీ దాడి వీరభద్రరావు:- ఛైర్మన్‌గారు ఈ రూల్స్ కమిటీ మీద తగినటువంటి శ్రద్ధ తీసుకోవడం జరిగింది. ఇతర రాష్ట్రాలలో ఉన్న కౌన్సిల్స్‌ను కూడా పరిశీలన చేసి మరి ఛైర్మన్‌గారే ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం జరిగింది. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఒక ఫస్ట్ రిపోర్టును సబ్‌మిట్ చేసినందుకు ఛైర్మన్ గారికి అభినందనలు. కమిటీలో మేము కూడా సభ్యులుగా ఉన్నాం, కాని మేము అంత ఎక్కువ న్యాయం చేయలేకపోయాం. ఛైర్మన్‌గారే ఎక్కువ శ్రద్ధ తీసుకొని చేసినందుకు వారికి మా ప్రత్యేకమైన అభినందనలు తెలియపరుస్తున్నాం .

ప్రకటన

విషయం: **10.2.2009** న **4.00** గంటలకు జరుగు యునిసెఫ్‌వారి కార్యక్రమం గురించి

MR.CHAIRMAN: I have an announcement to make.

I am to announce to the House that as part of the knowledge partnership with the United Nations, the UNICEF is bringing out a book regarding the Child Related Issues brought out by the Members and would felicitate some Hon'ble Members at 4.00 P.M. today 10th February, 2009 in the Old Assembly Hall, Hyderabad.

The Hon'ble Chief Minister will grace the occasion. All the Members are requested to attend the programme.

Now Tea break for 10 minutes.

(The House then adjourned at 11-34 A.M for Tea Break for 10 minutes)

మ.12.00

(టీ విరామానంతరం సభ మ.12.00 గంటలకు సమావేశమైనది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో వున్నారు.)

MR.CHAIRMAN: Presentation of Petitions. ముందర ~~ఈ~~ కార్యక్రమం జరగనీయండి.

అర్జీల సమర్పణ

శ్రీ యం.వి.యస్. శర్మ: సార్, రాష్ట్రంలోని ప్రైమరి అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ సొసైటీల్లో పనిచేసేటటువంటి దాదాపు పది వేల మంది ఉద్యోగులు వారి జీత, భత్యాల విషయంలో వ్యత్యాసంపై పిటీషన్ ఇస్తున్నారు. ఆ పిటీషన్‌ను తమరి ద్వారా సభకు సమర్పిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ జల్లి విల్సన్ గారు, ప్రెజెంటేషన్ ఆఫ్ పిటీషన్‌పై మాట్లాడండి.

శ్రీ జల్లి విల్సన్ (అసెంబ్లి): అధ్యక్షా, తమరితో మనవి చేసుకునేదేమనగా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పనిచేస్తున్నటువంటి సిబ్బంది అనగా ఫీల్డ్ అసిస్టెంట్లు 27,000 మంది, టెక్నికల్ అసిస్టెంట్లు 4,000 మంది, కంప్యూటర్ ఆపరేటర్లు 2,500 మంది మొత్తం 33,500 మంది వున్నారు. వీరికి కనీస వేతనం కూడా చెల్లించకుండా నామమాత్రపు వేతనాలివ్వడం అన్యాయం. ~~ఈ~~ పథకం క్రింద పనిచేస్తున్న కూలీలకు రోజుకు రూ.80/-లు చెల్లిస్తుంటే, ~~ఈ~~ పథకాన్ని చిత్త శుద్ధితో అమలుచేస్తున్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్లకు మాత్రం రోజుకు రూ.40/-లు మాత్రమే చెల్లిస్తున్నారు. గతంలో ఎఐటియుసి ఆధ్వర్యంలో పలుమార్లు ఆందోళన నిర్వహించగా నెలకు రూ.2,200/-లు చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అది కూడా పని దినాలతో ముడిపెట్టి ఇస్తున్నారు. పోనీ, అదైనా అన్ని జిల్లాల్లో అమలు చేస్తున్నారా అంటే అదీ లేదు. కొన్ని జిల్లాల్లో రూ.1,200/-లు, మరి కొన్ని జిల్లాల్లో రూ. 2,200/-లు ఇస్తున్నారు. లక్షలాది మంది కూలీలకు ఎంతో మేలు

చేస్తున్న ఈ పథకాన్ని ప్రజోపకరంగా తీర్చిదిద్దుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు నెలసరి వేతనం రూ. 6,500/-లుగా ప్రకటించి, 33,500 కుటుంబాలను ఆదుకోవాలని, అలాగే హెచ్.ఆర్. పాలసీని అమలు చేసి వారికి ఉద్యోగ భద్రతను కల్పించాలని కోరుతున్నాను. ఈ పథకం బ్రహ్మాండంగా ముందుకు పోతోంది. పథకం ఇంకా నిర్విఘ్నంగా, మరింత ఉపయుక్తంగా అమలుకావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుకుంటు నేను తమరికి ఈ పిటీషన్‌ను సమర్పించడం జరుగుతుంది.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, మేము కూడా రూల్ 311 క్రింద ఇచ్చాం. జాక్టో మరియు ఎయిడెడ్ టీచర్స్ అసోషియేషన్ ద్వారా ఎయిడెడ్ టీచర్ల విషయంలో రిక్రూట్‌మెంట్ లేదని, ప్రమోషన్స్ రావడం లేదని, అందువల్ల రాష్ట్రంలో వున్నటువంటి స్కూల్స్ దెబ్బతింటున్నాయని ప్రభుత్వం దృష్టికి తెలియజేశాం. దానిపై గౌరవ మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్: ఆ విషయంపై ఇప్పటికే మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. విద్యా శాఖ మంత్రి గారి గ్రూప్, వారి బ్యాచ్ రేపు వున్నది. వారు రేపు స్టేట్‌మెంట్ ఇస్తారు.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అలాగే స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వారి మీద కూడా కొన్ని ఆరోపణలు చేశాం. సార్. దాని మీద కూడా తమరు గౌరవ మంత్రి గారికి డైరెక్షన్ ఇవ్వండి. బడ్జెట్ పై మేము కూడా ఇచ్చాం.

మిస్టర్ ఛైర్మన్: బిజినెస్ వుంటే తప్పకుండా వారు సభకు వస్తారు. మళ్లీ డైరెక్షన్ ఎందుకు.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ఇంకా బడ్జెట్‌పై చర్చ జరగాల్సిన అవసరం వుంది. ఇప్పుడు గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలియజేసే కార్యక్రమం జరుగుతూ వుంది. గవర్నర్ ప్రసంగంపై చర్చను ఈవాల్టితో పూర్తిచేసినట్లైతే, దానిపై గౌరవ ముఖ్యమంత్రి గారు రిప్లై చేసినట్లైతే సరిపోతోంది. అలాగాకుండా బడ్జెట్‌తో గవర్నర్ గారి ప్రసంగాన్ని క్లబ్ చేస్తే బాగుండదు. అట్లా గాకుండా చూడవలసిందిగా మేము తమరిని కోరుతున్నాం.

మిస్టర్ ఛైర్మన్: లేదు, అలా జరగదు. I will take care of it. శ్రీ చుక్కా రామయ్య గారు మాట్లాడండి. శ్రీ చేరుపల్లి సీతారాములు గారు శ్రీ చుక్కా రామయ్య గారు ప్రసంగించిన తదుపరి మీకు అవకాశం ఇస్తాను.

## గవర్నరు ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ (కొనసాగింపు)

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, ఈ గవర్నరు ప్రసంగం ఒక సామాన్యమైన మనిషి చేసింది కాదు. అతను స్వతహాగా ఒక స్వాతంత్ర్య సమరయోధుడు. కొన్ని విలువలు పాటించేటటువంటి మనిషి ఆయన. నేను చిన్న నాటి తనంలో అతన్ని స్వాతంత్ర్య సమరయోధునిగా చూశాను. ఆనాటి స్ఫూర్తి ఇచ్చినటువంటి మనిషి, ఈ ప్రసంగం చేయడమనేది మన అందరి యొక్క అదృష్టంగా నేను భావిస్తున్నాను. ఆ ప్రసంగంపైన మాట్లాడే అవకాశాన్ని తమరు నాకు ఇచ్చినందుకు మొదటగా నేను మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అతను ప్రస్తుతం ఒక రాజ్యాంగమైనటువంటి యొక్క Constitution పోజిషన్ మీద వున్నాడు. అతను ఇచ్చినటువంటి

స్పీచ్, ప్రభుత్వం యొక్క వైఖరిని, ప్రభుత్వం యొక్క పాలసీనే వ్యక్తం చేస్తున్నదని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు అధికారంలో వున్నది. అధికారంలో నాలుగు సంవత్సరాలు వున్నారు కాబట్టి, ఈ ప్రభుత్వం వెళ్లిపోతున్న సమయం లోపల ఈ నాలుగు సంవత్సరాలలోపల ప్రభుత్వం చేసిన విషయం చెప్పడమనేది సహజం. ఆ విషయంలో తమ యొక్క అచివ్‌మెంట్స్‌ను వారు చెప్పినందుకు మాకెటువంటి అభ్యంతరం లేదు. కానీ, నిర్ణయించవలసింది అదృష్టవశాత్తు ఈ సంవత్సరం ప్రజలే. ప్రజలే నిర్ణయించబోతున్నారు. కేవలం శాసన మండలిలో మరియు శాసన సభలో చర్చించినంత మాత్రాన అది ప్రజా ఆమోదం అవుతుందో, కాదో అనేది మనం తేల్చవలసి వున్నది. ఆ విషయం సభలో చర్చకు రాబోతోంది. ఈ నాలుగు సంవత్సరాల లోపల అచివ్‌మెంట్స్ మాత్రమే కాదు, ఈ లక్ష్యాలు సాధించడాని కోసం మనం ఏ మార్గాలను అవలంభించామనేది కూడా ప్రజలు చూస్తారు. అంటే Means are also important. The ends are also equally important. The values that you cherished are also important. ప్రభుత్వం వీటి అన్నింటిపైన ఒక అభిప్రాయాన్ని ఈ గవర్నరు గారి అడ్రస్‌లో వ్యక్తపరచింది. దీన్ని నిర్ణయించవలసింది మరియు నిర్దేశించవలసింది ప్రజలు కాబట్టి ప్రజల యొక్క చర్చలో ఇది రావల్సివుందని మాత్రమే నేను సభ వారికి మనవి చేయదలచాను. నేను గవర్నర్ గారి అడ్రస్‌ను సుదీర్ఘంగా చదివాను. దీనిలో ప్రత్యేకంగా మీరు 'State Domestic Production' మీద ఉదహరించారు. అది చాలా మంచి, గొప్ప విషయం. మీరు సాధించిన దానిపై నేను అభినందనలు తెలుపుతున్నాను. కానీ ఒకసారి మిమ్ములను భారత దేశం యొక్క సర్వే కూడా చూడాల్సిందిగా నేను ప్రార్థిస్తున్నాను. 2004-05 లో మన రాష్ట్రం యొక్క స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్షన్ 6.96, అదే ఆలిండియా విషయానికొస్తే 7.45. 2005-06 లో మన యొక్క స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్షన్ 8.72 కానీ ఆలిండియా విషయానికొస్తే 9.40. 2006-07లో మన యొక్క స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్షన్ 8.87, ఆలిండియాది 9.62. 2007-08లో అది 10.37, ఆలిండియాది 8.73. ఒకసారి ఆ విషయాన్ని పరిశీలించినట్లైతే, నాలుగు సంవత్సరాల లోపల మన యొక్క స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్షన్ ఆలిండియా కన్న తక్కువగా వున్నది. కానీ ఈ ఒక్క సంవత్సరం మాత్రం 10.37 మనదైతే ఆలిండియాది 8.73 అని మీరన్నారు. అందుకు చాలా అభినందనీయం. మీ యొక్క ఆశయాలు ఏవైతే మీకు వున్నాయో, అందుకు నేను అభినంద నలు తెలుపుతూ వున్నాను. కానీ ఒక విషయంలో మీరు మరచిపోవద్దు. పర్‌ఫార్మెన్స్ విషయంలో గతంతో పోల్చి చూసుకుంటే, మనం తక్కువగా వున్నాం. మనం ఊహించుతున్న, మనం తలంచుచున్న విషయంలో మాత్రం ఎక్కువగా వున్నాం. అంటే మన యొక్క పర్‌ఫార్మెన్స్ లో మనం వెనుకబడి వున్నాం, కానీ, మనం ఊహించడంలో మాత్రం, టార్గెట్‌లో మాత్రం మన ఆలోచనలు పెద్దగా వున్నట్టు మనకు కనబడుతున్నది. నేను ఒక టీచరుగా మిమ్ములను కోరేదేమిటంటే, ఏది కాంక్షిస్తున్నారో, అది ఆచరణాత్మకంగా చేయడానికి మీరు ప్రయత్నం చేయండని మాత్రం నేను చెబుతున్నాను. ఆచరణకు, అమలుకు దగ్గరి సంబంధం వుంటేనే దాన్ని ప్రజలు నమ్ముతారని మాత్రమే నేను మీకు మనవి చేయదలచాను.

మ. 12.10

అదే కాకుండా మీరు గవర్నరుగారి ప్రసంగం చూసినట్లయితే నాలుగు విషయాలు ముఖ్యంగా ఉదహరించారు. 1. Plan Expenditure 2. Development Expenditure 3. Social Sector Expenditure 4. Capital Expenditure. ఈ నాలుగింటిలో కూడా మనం భారతం దేశంలో అన్నింటికన్నా ఎక్కువ ఉన్నామని చెపుతున్నారు. ఇన్నింటిలో ఎక్కువ ఉన్నా గానీ, భారత దేశం యొక్క స్టేట్ డొమెస్టిక్ ఎక్స్‌పెండిచర్ యొక్క ప్రొడక్ష న్‌లో మనం ఎందుకు తక్కువ ఉన్నాం? ఈ నాలుగు సెక్టార్లలో ఎక్కువ ఉన్నామని చెపుతున్నాం. కానీ డొమెస్టిక్ సెక్టార్ ప్రొడక్షన్‌లో తక్కువ ఉన్నాం. మన యొక్క ఆచరణలో ఎక్కడైతే లోపం ఉన్నదో ప్రభుత్వం గుర్తించవలసిందని నా యొక్క ప్రార్థన అని మనవి చేస్తున్నాను. ఇది అన్నింటికన్నా

ప్రధానంగా ఆలోచించవలసింది. ఇంతే కాకుండా రాష్ట్రం యొక్క పెరుగుదల ఏదైతే జరిగిందో, అది ఒకనాటితో జరిగింది కాదు. ఈ పెరుగుదలకు కారణాలు కేవలం ఈ నాలుగు సంవత్సరాలే కాదు, గత 20-30 సంవత్సరాలలోపల ఈ రాష్ట్రంలోనే ఒక పెద్ద మహా విప్లవం వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థులు ప్రపంచంలోనే ఒక రికార్డుని సృష్టించారు. అది మాత్రం మీరు గుర్తించాలని మనవి చేస్తున్నాను. ఈనాడు అమెరికాలో సిలికాన్ వ్యాలీని సృష్టించిన ఘనత ఆంధ్రప్రదేశ్ విద్యార్థులదేనని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఇక్కడ కూడా ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు చక్కటి భూమిక వేశారు. ఇవాళ ఏదైతే డొమెస్టిక్ సెక్టార్ పెరిగిందని అంటున్నారో, దీనిలో ప్రధానంగా విద్యార్థుల యొక్క పాత్ర ఉందని, గవర్నర్ అడ్రస్‌లో మీరు ఉదహరిస్తే చాలా బాగుంటుందని నా యొక్క భావన. కానీ ప్రభుత్వం ఏదైతే ఉన్నదో దానిని ఉదహరించలేదని మనవి చేస్తున్నాను. ఒకసారి మీరు ఎడ్యుకేషన్ గురించి ఆలోచించే ముందు ఆర్థిక సంక్షోభాన్ని కూడా చూడండి. ప్రపంచంలో ఆర్థిక సంక్షోభం వచ్చింది. అమెరికా యొక్క పాపం తలా పిడికెడన్నట్లు ఆర్థిక కష్టాలు అన్ని రాష్ట్రాల మీద కూడా వస్తూ ఉన్నాయి. రావడమే కాదు, మన రాష్ట్రంలోపల విజ్ఞానవంతులైన, నిపుణులైనటువంటి వారు చాలా మంది బయటకు వస్తున్నారు. ఆలాంటి సమయంలో మార్కెట్ యొక్క ఒడిదుడుకులు ఆ రంగంలో కూడా సంక్షోభానికి కారణం ఉందని మీకు మనవి చేస్తున్నాను. ఈవాళ అందరికన్న ఎక్కువ సంక్షోభానికి గురవుతున్నది ఎవరంటే, చదువుకున్న నిపుణులు గరవుతున్నారు. నిపుణులకు ఎక్కడా ఉద్యోగాలు దొరకని పరిస్థితి వచ్చింది. ఒకరు మీ దగ్గర నిపుణులు లేరన్నారు. ఇప్పుడు నిపుణులు, చదువుకున్నవారు ముందుకు వచ్చారు. కానీ వారికి ఆదరణ లేకుండా, ఆర్థిక సంక్షోభం యొక్క ఫలితం ఎలా ఉన్నదో, మన యొక్క విద్యారంగంలో, మానవ రంగంలో కూడా వచ్చేటటువంటి అవకాశం ఏర్పడిందని మీకు మనవి చేయదలచుకున్నాను. దీనిని తట్టుకోవడం కోసమై గవర్నర్ అడ్రస్‌లో కొంతైనా ఉదహరిస్తే బాగుండేదని నా యొక్క అభిప్రాయం. ఈ యేడాది మన దగ్గర 550 ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి. ఇవన్నీ మన రాష్ట్రంలోనే ఉన్నాయి. ఇంతే కాకుండా రెండు లక్షల మంది విద్యార్థులు అక్కడ చదువుతున్నారు, బయటకు వస్తున్నారు. అంతే కాకుండా భారత దేశంలో ఇంకో యాభైవేలమంది బయట రాష్ట్రాలలో చదువుతున్నారు. మొత్తం 2,50,000 మంది ఇంజనీర్లు తయారవుతున్నారు. వాటిపైన వ్యాఖ్యానం ఏం చేశారో ఒకసారి ఆలోచించండి. అన్నింటికన్న ఒకసారి ప్రధానంగా అన్ని రిపోర్ట్స్ చూస్తే 4 శాతం కన్నా ఎక్కువ లేరని చాలా కాన్ఫిడెంట్ అథారిటీస్ చెపుతున్నాయి. మన దగ్గర ఇంజనీరింగ్ చదువుకున్న విద్యార్థులలో నాలుగు శాతం కన్నా ఉపయోగకరమైనటువంటి మనుషులు లేరని నా అభిప్రాయం. మన దగ్గర ఎక్కడ లోపం ఉన్నది? ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్‌లో ఎక్కడ లోపమున్నది? దానిపైన ఎసెస్‌మెంట్స్ లేవు. సంఖ్య మాత్రం పెంచుతున్నాం కానీ ఇలాంటి క్వాలిటీ గల ఇంజనీర్లు తయారవుతున్నారు. అది ఎప్పుడైనా మనం ఆలోచిస్తున్నామా? దానిపైన రిపోర్టు ఏదైతే ఉన్నదో ఈ సభ వారికి చెప్పవలసిన బాధ్యత లేదా అని అడుగుతున్నాను. మనం ప్రజల డబ్బును వినియోగిస్తున్నాం. ఒకసారి ఆలోచించండి. దీని తరువాత చూసినట్లయితే ఒక్కొక్క తల్లిదండ్రులు ఎంత సొమ్ము ఖర్చు పెడుతున్నారు? ఈ సొమ్ము ఖర్చు పెట్టినదానికి ఏ విధమైన ఖర్చు అవుతున్నది? దీనిమీద కూడా మీరు ఆలోచించవలసిందని మరోసారి మనవి చేస్తున్నాను. ఈ నాడు ఇంజనీరింగ్ విద్య సంక్షోభానికి గురైనటువంటి పరిస్థితి ఏర్పడింది. దాని రిపోర్టును ఇందులో చూపించకపోవడం సరైంది కాదని నేననుకుంటున్నాను.

ఇదే కాకుండా 17 యూనివర్శిటీలు పెట్టామని చెపుతున్నారు. మిత్రులారా! యూనివర్శిటీలంటే అవి కేవలం పాఠశాలలు కావు. యూనివర్శిటీస్ చాలా గొప్ప విషయం. వెనకటి యూనివర్శిటీ అంటే రీసెర్చ్, ఎక్స్‌టెన్షన్, టీచింగ్ ఉండేది. ఈ నాడు ఆ కాన్సెప్ట్ పోయింది. క్రొత్త కాన్సెప్ట్ వచ్చేసింది. ఎడ్యుకేషన్, సర్వీస్

మరియు ఎక్స్‌టెన్షన్ అనే భావన వచ్చింది. అంటే యూనివర్శిటీకున్నటువంటి భావనే పోయింది. యూనివర్శిటిలో 1. Education, 2. Knowledge 3. Decimination of Knowledge జరగాలి. మనం యూనిర్శిటీస్ పెడుతున్నాం కానీ ఈ Functions చేయించగలుగుతున్నామా లేదా? భవనాలు కట్టగానే యూనివర్సిటీలు కాదు. అక్కడ నుంచి వచ్చే పరిశోధనలు ఆ ప్రాంతాలకు ఉపయోగపడాలి. నల్గొండలో యూనివర్శిటీ పెట్టాం. దానికి మహాత్మాగాంధీ యూనివర్శిటీ అన్నాం. తెలంగాణా ప్రాంత ప్రజలందరూ సంతోషపడ్డాం. గాంధీ గారి పేరుతో వచ్చిన యూనివర్శిటీ అని సంతోషపడ్డాం. కానీ చివరకి స్థలం లేకుండా ఒక స్థూపంలాగా మిగిలి ఉన్నదని మీకు మనవి చేస్తున్నాను. గాంధీగారిని అపహాస్యం చేయకండి. మహాత్మాగాంధీగారి యూనివర్శిటీ అని ఎప్పుడైతే అంటారో దానిని జాతీయ యూనివర్శిటీగా మార్చండి. లేకపోతే దానిని ఒక స్టేట్ యూనివర్శిటీగా ఉంచండి. పేరు పెట్టినప్పుడు మాత్రం ఆ పేరుకు తగ్గట్టు ఆ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేయండి. యూనివర్శిటీ యొక్క రీసెర్చ్ చూసినట్లయితే మీతో ఒకటే ప్రార్థిస్తున్నాను, 60 సంవత్సరాల నుంచి నల్గొండ జిల్లాలో ప్రజలు మంచినీళ్లు లేక, ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్నారు. అక్కడ ప్రజల యొక్క అవసరాలపైన రీసెర్చ్ లేకుండా, అక్కడ యూనివర్సిటీపై రీసెర్చ్ చేస్తే ప్రజలు దానిని కోరరు. ఇవి ఒయాసిస్‌లుగా మారిపోతాయి. మీకు గ్లోబల్ రీసెర్చ్ ఎంత ప్రధానమో, లోకల్ రీసెర్చ్ కూడా అంతే ప్రధానం. మీరు ఆ లోకల్ రీసెర్చ్ మీద శ్రద్ధ వహించడం లేదు. మన యొక్క రీసెర్చ్‌ను, యూనివర్సిటీలను ప్రజలు అంగీకరించడం లేదనే మీకు మనవి చేయదలచాను. యూనివర్సిటీ యొక్క ఎడ్యుకేషన్ మామూలుగా రాదు. ఏ దేశంలో కూడా సెకండరీ ఎడ్యుకేషన్ పటిష్టం కాకుండా యూనివర్శిటీ ఎడ్యుకేషన్ అభివృద్ధికాలేదు.

నేను సైన్స్, లెక్కల టీచర్‌ని. క్లాసుకుపోయి చూస్తుంటే నన్నయ్య పద్యం ఎలా చెపుతున్నామో, న్యూటన్ సిద్ధాంతాన్ని కూడా అలాగే చెపుతున్నాం. మన యొక్క చదువులోపల సైన్స్ అని చెపుతున్నామా! లేక సైంటిఫిక్ టెంపరమెంట్ మనం తీసుకువస్తున్నామా! ఒకసారి మీరు ఆలోచించండి. దానికి బేస్‌మెంట్ ఎక్కడ రావాలంటే సెకండరీ ఎడ్యుకేషన్‌లోనే సైంటిఫిక్ టెంపర్ రాలేని పరిస్థితి ఉందని మనవి చేస్తున్నాను. ఒకసారి ప్రైమరీ ఎడ్యుకేషన్ గురించి చెపుతాను. నేను ఈ మధ్యనే ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో రెండుసార్లు చెప్పాను. ఈ మధ్యనే ఆల్ ఇండియా సర్వే జరిగింది. అది రాజకీయ నాయకులు చేసింది కాదు, లేక పొలిటికల్ పార్టీలు చేసింది కాదు. ఒక ఎక్స్‌పర్ట్ బాడీ చేసింది. ఆ బాడీ 30 స్టేట్స్ తిరిగిన తరువాత రీసెర్చ్ చేసి దాని మీద ఒక రిపోర్ట్ ఇచ్చారు. ఆ రిపోర్ట్ ప్రకారం మన స్టేట్‌యొక్క నెం. 27. అంటే మీరు అర్థం చేసుకోండి. జార్ఖండ్ కన్నా, బీహార్ కన్నా మనం ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో ఎంత వెనకబడిపోయామో చూడండి. ప్రైమరీ ఎడ్యుకేషన్ నుంచి, టీచర్ పోస్టులని తక్కువ చేయడం. అవన్నీ అప్‌గ్రేడ్ చేయడం సరైన పద్ధతి కాదు. ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో స్కూళ్లు మూయాలని ఎలా అయితే ఉన్నదో, అది ఈ రాష్ట్రంలోనే జరుగుతున్నది. ఇంత తక్కువలో ఉన్నా ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో స్కూళ్లు మూయడమంటే, అది ఎక్కడో అపచారం జరుగుతున్నటువంటిది. మనకు స్కూళ్లు మూయడానికి ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లే రావక్కరలేదు. స్కూళ్లు తెరవడానికి కావాలి. ఎందుకోసం స్కూళ్లు మూయబడుతున్నాయి? దీని మీద ఎప్పుడైనా పరిశోధన చేశారా? నేను విద్యారంగం గురించే మాట్లాడాను.

చివరగా మీరు 30 ప్రాజెక్టులు కట్టామని చెపుతున్నారు. వ్యవసాయ రంగం చాలా అభివృద్ధి చెందిందని చెపుతున్నారు. నేను కూడా చూస్తున్నాను. చాలా దిక్కుల, చాలా కాలువలు త్రవ్వుతున్నారు. ఈ రిపోర్టు చూస్తుంటే ఒక్క ఎకరం భూమి కూడా సాగులోకి రాలేదు. ప్రాజెక్ట్ యొక్క ఫలితం ఎలా చూడాలంటే

ఏదైనా భూమి ఎకరం సాగు ఎక్కువైందా? తక్కువైందా? అది మీకు కొలమానం కావాలే కానీ, ప్రాజెక్టులను చూపించి దేశం అభివృద్ధి అయిందంటే, ప్రజలు నమ్మరని చెపుతున్నాను. కాబట్టి చివరకు ఒకటే అంటున్నాను.

ము.12.20

పథక ఆరంభంతో మనం మెప్పిస్తున్నాము.

(ట్రెజరీ బెంచీల నుంచి తీవ్ర అభ్యంతరాలు. అంతరాయం)

ఇది రాజకీయ ఉపన్యాసం అనుకుంటారు గాని, వారి రిపోర్ట్సు నుంచే ఉదహరిస్తున్నాను. నా వద్ద సోషల్ సర్వే రిపోర్టు ఉంది. ఆ రిపోర్టు నుంచే ఉదహరిస్తున్నాను. మీరిచ్చిన రిపోర్టు తప్పు అని చెప్పండి. ఆ రిపోర్టు నుంచే నేను చదువుతున్నాను.

అధ్యక్షా, వాస్తవాలు వినడానికి వారు సిద్ధంగా లేరు. ప్రజలే చూస్తారు. దాని కన్న నేను ఎక్కువ మాట్లాడదలచుకోలేదు. వాస్తవాలు తెలుసుకోవాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటాను.

మిస్టర్ ఛైర్మన్ : ఎవర్నీ ఎలవ్ చేయను. కూర్చోండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లి): అధ్యక్షా, ఈ రోజు గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సందర్భంగా నాకు మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. ఒక విషయం. గవర్నరు ప్రసంగం మీద చర్చ సందర్భంగా మాకు ఇచ్చే సమయం తక్కువ. ఆ సమయంలో మమ్మల్ని మాట్లాడకుండా ఆటంకాలు కల్పించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ఎందుకంటే, ప్రతిపక్షంలో ఉన్నవాళ్ల కంటే పాలకపక్షంలో ఉన్న వాళ్లు ఎక్కువ మాట్లాడేరు. అధ్యక్షా, ఒక్కొక్కరూ గంట గంట మాట్లాడేరు. మేము ఏదీ అభ్యంతరం చెప్పలేదు. వాళ్లు చెప్పినపుడు నోట్ చేసుకున్నాం.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (రవాణా శాఖమంత్రి): అధ్యక్షా, రామయ్య గారంటే మా అందరికీ గౌరవం. కొన్ని కొన్ని సందర్భాలలో రికార్డ్సులోకి తప్పుడు సమాచారం పెడుతున్నపుడు రికార్డ్సును సరిదిద్దవలసిన అవసరం ప్రభుత్వపరంగా వుంటుంది. సర్వే రిపోర్టు అంటున్నారు. సంబంధిత మంత్రి గారు లేరు. వ్యవసాయం గురించి మాట్లాడేటప్పుడు ఆయన మాట్లాడతారు. ఎన్ని ఎకరాలు ఇరిగేట్ అయిందీ, ఎన్ని ఎకరాలు పెరిగిందీ, భారతదేశ చరిత్రలో ప్రొడక్షను ఎంత ఇన్‌క్రీజ్ చేసిందీ అని. రికార్డుల్లోకి తప్పుడు సమాచారం పెడుతున్నపుడు సరిదిద్దవలసినది ప్రభుత్వం. ప్రభుత్వం వైపు నుంచి సరిదిద్దాల్సిన అవసరం కూడా ఉంది. అందువల్ల చెబుతున్నాం తప్ప, మేమేది పడితే అది మాట్లాడతాం, రికార్డుల్లోకి తప్పుడు సమాచారం పెడుతున్నా మీరు కూర్చోవాలి అంటే ఎట్లా? రామయ్య గారూ, మీరేదో రిపోర్టు చూసి చదవొచ్చు. కాని దాంట్లో ఎట్లా పడిందో, ఏమిటో గాని, నేను డినై చేయడం లేదు. రికార్డుల్లోకి వెళ్లడం జరుగుతోంది. ప్రజాస్వామ్యంలో అటువంటివి సరి చేయాల్సిన అవసరం ఉంది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అది గవర్నమెంటు నివేదిక.

మిస్టర్ ఛైర్మన్ : ప్లీజ్ టేక్ యువర్ సీట్. కూర్చోండి. సీతారాములు గారూ, పది నిముషాల్లో కంప్లీట్ చేయండి.

(మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ చేరుపల్లి సీతారాములు : గవర్నరు గారి ప్రసంగం మీద చర్చ జరుగుతోంది కాబట్టి పెద్దలు రామయ్య గారు ఆ అంశాన్ని ప్రస్తావించారు. నేను అదే అంశాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. గవర్నరు ప్రసంగంలో అంశం. బడ్జెటు ప్రసంగంలో ఉన్న అంశాన్ని 1994-2004 కాలంలో 5.75 శాతం సగటు వార్షిక వృద్ధి రేటు నమోదు అయింది. 2004-08లో 8.96 శాతం అని వుంది. వ్యవసాయ రంగంలో 1999-2004 లో 2.18 శాతం ఉండగా 2004-08లో 7.13 శాతం అని వుంది. నేను కోరేది సోషియో ఎకనామిక్ ట్రెండ్ స్టేట్ ప్లానులో గవర్నమెంటు రూపొందించి ఇచ్చిన దానిలో డాక్యుమెంట్ నెం. 3 లో పేజీ నెం.7 లో ఫుడ్ గ్రెయిన్స్ 2008-09లో 71.70 లక్షల హెక్టార్లు సేద్యం అయింది. ఉత్పత్తి 179.01 లక్షల టన్నులు వుంది. 2007-08 లో 73.87 ఉత్పత్తి 198.17 లక్షల టన్నులు అని వుంది. ధాన్యం 2008-09లో 131.13 టన్నులు. 2007-08లో 133.24 అని వుంది. ఇది గవర్నమెంటు సప్లయి చేసిన సోషియో ఎకనామిక్ సర్వే డాక్యుమెంటు నెం.3 పేజ్ నెం.7. అదే సందర్భంలో ప్రభుత్వం ఏం చెప్పిందంటే, అందులో 12 ప్రాజెక్టులు పూర్తి చేయడం జరిగిందన్నారు. వీటికి తోడు 13 ప్రాజెక్టులకు నీరు విడుదల చేసి పాక్షికంగా సాగునీటి సామర్థ్యాన్ని ఏర్పాటు చేయడం అయిందన్నారు. 2008 డిసెంబరు 31 వరకూ 42 భారీ, 28 మధ్య తరహా ప్రాజెక్టులు చేపట్టడం జరిగింది. రూ. 37,539.66 కోట్లు ఖర్చు పెట్టామని వుంది అందులో. నేను అనేది, రూ.37,539.66 కోట్లు ఖర్చు పెట్టి ఎన్ని ఎకరాల సేద్యం పెంచారు? ఎన్ని ఎకరాలకు సేద్యం కల్పించిందీ గవర్నరు ప్రసంగంలో గాని, బడ్జెటు ప్రసంగంలో గాని లేదు. ఎందుకు లేదని నేను అడుగుతున్నాను. మేము చెప్పిన అంశం గవర్నరు ప్రసంగంలో లేదు, బడ్జెటు ప్రసంగంలో కూడా లేదు.

మ. 12.30

ఇన్ని ఎకరాలకు నీటిని అందించామని గవర్నర్ ప్రసంగంలో కానీ, బడ్జెటు ప్రసంగంలో కానీ ప్రస్తావించ లేదు. 12 లక్షల ఎకరాలకు అందించే లక్ష్యంగా పెట్టుకొన్నారు. అది ఇచ్చారా, లేదా అన్నది పాయింట్. 2007-08 సంవత్సరంలో జరిగిన అభివృద్ధి 2008-09లో ఎందుకు జరగలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. అధికారులు తప్పు చేశారా? మీరు తప్పు చేశారా? స్పష్టంగా సమాధానం చెప్పాలి. లక్షా 50వేల కోట్లరూపాయలతో ఒక కోటి 9లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని అంటున్నారు. నీరు ఇవ్వాలన్న కోరిక అందరికి ఉంది. అది అనుకొన్న పద్ధతిలో అమలు జరుగుతోందా, లేదా అన్నది చూడాలి. లోపాలు ఉన్నాయా లేదా ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. ఆత్మ పరిశీలన చేసుకోకుండా ఎదురుదాడి దిగడం సరి కాదని తెలియజేస్తున్నాను. ఈ ఐదు సంవత్సరాలు ప్రగతికి సోపానాలని గవర్నర్ గారి ప్రసంగంలో ఉంది. ఈ ఐదు సంవత్సరాల్లో వర్షాలు బాగా పడ్డాయి. ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది.ఈ ఐదు సంవత్సరాలు కరువు రాలేదు. గతంలో ప్రతి ఐదు సంవత్సరాలకు గాను మూడు సంవత్సరాలో, రెండు సంవత్సరాలో కరువు వస్తుండేది. అది రావద్దని కోరుకొంటున్నాను.

(అంతరాయం)

అది ప్రకృతికి సంబంధించిన విషయం. వర్షాలు పడాలి. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి. ఈ ఐదు సంవత్సరాల అభివృద్ధి, వచ్చిన సంపద లక్షా నాలుగు వేల కోట్లు. దీన్ని మనం సద్వినియోగం చేసుకొన్నామా? గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పినట్లు ఈ ఐదు సంవత్సరాల కాలంలో సుభిక్షంగా ఉన్నామన్న మాటతో మేమూ ఏకీభవిస్తున్నాము. ఈ చక్కని సదవకాశాన్ని, ప్రకృతి ఇచ్చిన వరాన్ని, భూములు అమ్ముకోవడం ద్వారా, మద్యం ద్వారా, రిజిస్ట్రేషన్ ద్వారా, పన్నుల ద్వారా, అప్పుల ద్వారా రకరకాలైన విధాలుగా లక్షా నాలుగు వేల కోట్ల రూపాయలు కూడ బెట్టారు. ఈ కూడ బెట్టిన డబ్బుని రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం వాడుకొన్నామా? నిజాయితీగా పరిశీలించాలని కోరుతున్నాను. మీరు 'జలయజ్ఞం' అని చెప్పవచ్చు. మాకు అభ్యంతరం లేదు. చరిత్రలో కలిసి వచ్చిన ఈ ఐదు సంవత్సరాల్లో వచ్చిన ఆదాయాన్ని, మన రాష్ట్రం తగిన విధంగా వాడుకోలేకపోయింది. రాష్ట్ర సమగ్రాభివృద్ధిని సాధించలేకపోయాము. రాజకీయపరమమైన అంశాలకే అధిక ప్రాధాన్యత ఇచ్చాము.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : సంక్షేమ కార్యక్రమాలను ఆపమంటారా, చెప్పండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : మేము వద్దు అనడం లేదు. నన్ను మట్లాడనీయండి. జలయజ్ఞంకి ఎన్నో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా అనుకొన్న సమయంలో ఆశించిన ఫలితాలు వచ్చాయా? అని అడుగుతున్నాను. ఆత్మ విమర్శ చేసుకొందాము. ప్రాజెక్టులనేవి ఒక ప్రాధాన్యతా క్రమంలో చేపట్టలేదు. రాజకీయ ప్రయోజనాలే ప్రాధాన్యతా క్రమంగా మార్చుకొన్నారు. ఇది నా అభిప్రాయం. వెనుకబడిన తెలంగాణా ప్రాజెక్టులను ఎప్పుడు మొదలు పెట్టారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ఎప్పుడు శంకుస్థాపన చేశారు? తెలంగాణా ప్రజలపై ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వచ్చిన ఆర్నెల్లకో, సంవత్సరానికో శంకుస్థాపన చేసివుంటే ఆ ప్రాజెక్టు పూర్తి కావడానికి అవకాశం ఉండేది. రూ.78,500 కోట్ల విలువ కలిగిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుల్ని ఇప్పుడు శంకుస్థాపన చేస్తే, ఇది సమగ్రాభివృద్ధికి తోడ్పడుతుందా అని అడుగుతున్నాను. ఈ విధంగా చేస్తే సమగ్రాభివృద్ధి సాధ్యమౌతుందా? అని అడుగుతున్నాను. మా నల్గొండ జిల్లాలోని ఎస్.ఎల్.బి.సి. 1983వ సంవత్సరంలో మొదలైనా ఇప్పటి వరకూ పూర్తి కాలేదు. ఎస్.ఆర్.ఎస్.పి. కూడా నేటి వరకు పూర్తి చేయలేదు. గోదావరీ నదీ జలాలను వాడుకోలేకపోయాము. మనకు వచ్చిన డబ్బులను వినియోగించి, ప్రజలకు నీరిచ్చే ప్రాజెక్టులకు ఫస్ట్ ప్రియారిటీ ఇచ్చి ఉంటే అవి పూర్తి అయ్యేవి. విస్తీర్ణం పెరిగేది, పంట పెరిగేది. కానీ ఇప్పుడు జరిగిందేమిటి, అక్కడ కొంచెం, అక్కడ కొంచెం కాలువలు త్రవ్వడం వల్ల డబ్బు ఖర్చైనప్పటికి ఫలితాలు రాలేదు. ఈ విషయాలు మేము చెపుతుంటే మీరు ఎదురుదాడి చేస్తారు. హుస్సేన్ గారు, దుర్గేష్ ప్రసాద్‌గారు మేము ప్రాజెక్టులకు వ్యతిరేకమని చెప్పారు. మహా కూటమి గురించి కూడా చెప్పారు. వాస్తవాలను అర్థం చేసుకోని మాట్లాడాలి. మేము ప్రాజెక్టులకు ఎప్పుడూ వ్యతిరేకం కాదు. పోలవరం ని ఆధారంగా చేసుకొని, మేము ప్రాజెక్టులకు వ్యతిరేకమని అంటున్నారు. మీరు డాక్యుమెంట్స్ తిరగేయండి. పోలవరం డిజైన్‌ని మార్చడం ద్వారా లక్ష ఎకరాల ముంపు తగ్గుతుంది. రెండు లక్షల మంది నిర్వాశితులు కాకుండా ఉంటారు. పోలవరంపై.....

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : ప్లస్ 150 అడుగులతో నిర్మించాలని అఖిల పక్షంతో తీర్మానం చేసినప్పుడు వాకౌట్ చేసిన ఏకైక పార్టీ సి.పి.ఐ.ఎమ్.

శ్రీ చేరుపల్లి సీతారాములు : ఆనాడు వాటర్ వర్క్స్ శాఖ ద్వారా, నిపుణుల కమిటీని నియమించి దాని ద్వారా పోలవరం ప్రాజెక్టుని, అధ్యయనం చేయించి, ఒక రిపోర్టు సబ్మిట్ చేస్తే మేము అంగీకరిస్తామని చెప్పాము. మీరు ఆ పని చేశారా? అధ్యయనానికి కూడా మీరు సిద్ధం కాలేదు. ప్రాజెక్టులకు వ్యతిరేకమనే ఏక సూత్ర కార్యక్రమంతో మాపై దాడి చేయడం సరైన పద్ధతి కాదు. మేము ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు. మా వైపు నుండి మేమువ్యాల్యుబుల్ సజషన్స్ ఇచ్చినా ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా లేదు. ఈ ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలు కావాలి. పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ పనులకు నిధులను ఆఘమేఘాలపై ఇచ్చారు.

విశ్వ విద్యాలయాలపై ఇప్పుడే చర్చ జరిగింది. ఇడుపులపాయలో ఉన్న ఐ.టి. మిషన్‌కి మూడు వందల కోట్ల రూపాయలను ఇచ్చారు. ఆ నిష్పత్తిలోనే అన్ని ప్రాంతాల వారికి ఇవ్వాలా? వద్దా? ఆ నిష్పత్తి ప్రకారంగానే అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలా? వద్దా? ఈ విషయాలను మనం పరిశీలించాలి కదా. పరిశీలించడానికి సిద్ధంగా లేకపోతే ఎట్లా? ఆ విధమైను పరిశీలన చేయాలని కోరుతున్నాను.

మ. 12.40

భూ పంపిణీ వుంది. ముఖ్యమంత్రి గారు శాసన సభలో చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 40 లక్షల ఎకరాల భూములు మేం పంపిణీ చేశాము అని. దురదృష్టం ఏమంటే అందులో 25 లక్షల ఎకరాల భూములు పేదల నుంచి పెద్ద వాళ్ల స్వాధీనం అయ్యాయి. కాబట్టి మూడు మాసాలలో అలాంటి వారంతా కూడా తమ వద్ద వున్న భూములను ప్రభుత్వానికి సరెండర్ చేయాలి. ఆ విధంగా ప్రభుత్వానికి స్వాధీనమైన భూములను పేదలకు పంపిణీ చేస్తాము అని ముఖ్యమంత్రి గారు శాసన సభలో చెప్పారు. కాని జరిగింది ఏమిటి? ఇడుపులపాయలో పట్టాలు యిచ్చారు. కాని పట్టాలు ఎక్కడికి పోయాయో అర్థం కావడం లేదు. భూమి తీసుకుని ఎటుపోయారో అర్థం కావడం లేదు. కానీ రాజీవ్ టెక్నాలజీ మిషన్ మాత్రం వచ్చింది. దానికి డబ్బులు మాత్రం ఖర్చు అవుతున్నాయి.

ఇడుపులపాయలో పట్టాలు యిచ్చిన మాట నిజమా కాదా? అక్కడ 900 ఎకరాల భూమి పోయింది. అసలు ఈ 25 లక్షల ఎకరాల భూమి పెద్దల పాలయింది, తిరిగి ప్రభుత్వం వద్దకు తెస్తామన్నది ఎక్కడకు పోయింది? 6 లక్షల ఎకరాల భూమిని పంచామని చెప్పారు. మంచిది. చాలా సంతోషం . ఈ పేరు మీద చట్టాన్ని మార్చారు అధ్యక్షా.

తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం పుణ్యమా అని భూ సంస్కరణల చట్టం వచ్చింది. పి.వి. నరసింహా రావు గారి కాలంలో ఈ చట్టం వ స్తే, ఈ కాలంలో దానిని మార్చి వేశారు. ఆ చట్టంలో వున్నదేమిటి? ఇదివరకు పేద వారి భూమిని తీసుకుంటే ఆ భూమిని చట్టం ప్రకారం అదే పేద వాడికి యివ్వాలి. ఆ పేద వాడు దొరకకపోతే యింకొక పేదవాడికి యివ్వాలి. కాని యిప్పుడు ఆ చట్టాన్ని మార్చేశారు. అసలు భూమిని పేదవాడికి యివ్వడమే లేదు. ప్రభుత్వం తలచుకుంటే ఏమైనా చేయగలుగుతుంది. ఆ చట్టం వచ్చింది కాబట్టే భీం రావు వాడా ఇళ్ల స్థలాలను ఆక్రమించే పరిస్థితి వచ్చింది. ఈ చట్టాన్ని ఆధారం చేసుకుని వచ్చినటువంటి అంశం అధ్యక్షా యిది.

కోనేరు రంగారావు గారిని ఈ కమిటీ రిపోర్టును ఇంప్లిమెంట్ చేయమని మేం అడిగాము. మీరు ఇంప్లిమెంట్ చేయలేదు. అలాగే ఎస్‌సి, ఎస్‌టి లకు నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేయమని కూడా అడిగాం. దానిని కూడా మీరు చేయలేదు. 16.2 శాతం ఎస్.సి, ఎస్.టి లకు రూ. 800 కోట్లు కేటాయించారు. ఆ విధంగా రూ. 800 కోట్లు కేటాయిస్తే, అందులో రూ. 300 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.

నిన్న సోషల్ వేల్ఫేర్‌కు సంబంధించిన చర్చ జరిగింది. రూ. 366 కోట్లు రెయిజ్ చేస్తే అందులో రూ. 175 కోట్లు మాత్రమనే ఖర్చు చేయడం జరిగింది. ఆ విధంగానే ఎస్‌సి, ఎస్‌టి, నోడల్ ఏజెన్సీల విషయంలో కూడా జరిగింది.

అదే విధంగా చేనేత, కల్లుగీత, రజక, మత్స్యకారులు, గొర్రెలు మేకలు కాచుకునే వారు, క్షౌరకారులు, ఇతర సంచార జాతులు వీరందరికి సంబంధించిన బడ్జెటు పరిశీలించండి అధ్యక్షా. అన్నిటిలో వేరియేషన్స్ చూపుతున్నారు. డబ్బులు లేవు. ఆ విధంగా ఈ ప్రభుత్వం వుంది అధ్యక్షా.

ధరలు విపరీతంగా పెరిగిన పరిస్థితి ఈ రోజు వుంది అధ్యక్షా. ఈ ధరలు పెరిగిన పరిస్థితి మీద ప్రభుత్వం చెబుతున్నది ఏమంటే, ఈ విధంగా ధరలు పెరగడం మనకే కాదు, ప్రపంచం అంతా పెరిగాయి, అంతటా ఆర్థిక మాంద్యం వచ్చిందని చెప్పి ఇంకేమీ మాట్లాడకుండా వదలి వేస్తున్నారు. ఈ ధరల పెరుగుదలను అరికట్టేందుకు గాను ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుందో కూడా చెప్పడం లేదు.

మిష్టర్ డెప్యూటీ ఛైర్మన్: సీతారాములు గారూ యిక ముగించండి. మీకు 15 నిమిషాల సమయం యిచ్చాము. ఇంకా చాలా మంది మాట్లాడాలి.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, వారందరికీ గంటలు గంటలు మాట్లాడేందుకు సమయం యిచ్చారు. నాకు కూడా సమయం యివ్వాలండీ. మరో 5 నిమిషాలు యివ్వండి.

అధ్యక్షా, ఈ ఆరోగ్యశ్రీ విషయంలో, పెరిగిన ధరల విషయంలో మేం అనేక సూచనలు చేశాం. దానిని గురించి కూడా ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదు.

ఇక అవినీతికి సంబంధించిన విషయం. సత్యం, మైటాస్, ఎలుగుబంటి, సరసా దేవి, వోక్స్ వ్యాగన్, మెట్రో రైల్ కమిషన్, ఈ విధంగా అనేక విషయాలలో అవినీతికి సంబంధించిన విషయాలను మేం ప్రస్తావించడం జరిగింది. సూచనలు చేశాం, క్వశ్చన్ చేశాము. అయినాగాని ఈ ప్రభుత్వం పట్టించుకుంటున్న పరిస్థితి లేదు.

అధ్యక్షా, పావులా వడ్డీకి సంబంధించి కూడా మేం సూచనలు చేశాము. స్థానిక సంస్థలకు అధికారాలు యివ్వడం గురించి, నిధులు – విధుల గురించి కూడా మేం చెప్పాము. చర్యలు తీసుకోమని కూడా చెప్పడం జరిగింది. అందుకనే గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పడానికి ప్రభుత్వం తీసుకునేటువంటి చర్యలు సుముఖంగా లేవు, ప్రజోపయోగ కరంగా కూడా లేవు. ఏది ఏమైనా ఈ సభలో మాట్లాడటానికి మాకు

చాలా ˇక్కువ అవకాశం వచ్చింది. ఈ వున్న విషయాలన్నింటితో రానున్న కాలంలో మేం ప్రజల దగ్గరకు పోతాము, ప్రజలకు ఈ విషయాలను తెలియజేస్తాము.

ఇక మహా కూటమి సంగతి గురించి మేం తెలియజేస్తాము. మహా కూటమంటే మీకు భయం కలుగుతోంది. అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

( వామ పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : యాదగిరి గారూ కూర్చోండి. కొత్త సభ్యులు వచ్చారు. వారు ఫస్ట్ టైం సభకు వచ్చారు. సభలో మాట్లాడేందుకు అవకాశం వచ్చింది. వారిని మాట్లాడనీయండి. వినండి.

శ్రీ నారదాసు లక్ష్మణ రావు (మెదక్, నిజామాబాదు, ఆదిలాబాదు, కరీంనగర్): అధ్యక్షా, సభకు నమస్కారం. అధ్యక్షుల వారు సభకు నన్ను పరిచయం చేయకపోయినా మీరు కోరిన విధంగా నాకు నేను స్వయంగా పరిచయం చేసుకుంటాను. మొన్న డిసెంబర్‌లో జరిగినటువంటి గ్రాడ్యుయేట్స్ కాన్సిస్టిటెన్సీ మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, జిల్లాలకు పట్టభద్రుల నియోజక వర్గానికి చెందిన ఎమ్మెల్సీగా ఉప ఎన్నికలో నేను తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ తరఫున గెలుపొందిన శాసన మండలి సభ్యుడిని. నా పేరు నారదాసు లక్ష్మణ రావు.

1987 నుంచి ఇప్పటివరకూ నేను న్యాయవాద వృత్తిలో కొనసాగిన వాడిని. కరీం నగర్‌కు చెందిన వాడిని. నేను నూటికి నూరు పాళ్లూ కరీం నగర్ జిల్లాలో పుట్టి పెరిగిన వాడిని, ఎక్కడి నుంచో వలస వచ్చిన వాడిని కాదు. నిఖార్సయిన తెలంగాణాకు చెందిన వాడిని నేను. నిఖార్సయిన తెలంగాణా వాదిని. ఈ రోజు గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేటువంటి కార్యక్రమంలో నాకు అవకాశం యిచ్చినందుకు ఛైర్మన్ గారికి హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

గవర్నరు గారి ప్రసంగంలో ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో వారి ప్రసంగంలో ఏవైనా అభినందించే అంశాలు వున్నాయా అని ఆ ప్రసంగ పాఠాన్ని నేను మొత్తం పరిశీలించి విశ్లేషణాత్మకంగా దానిని చదవడం జరిగింది. కాని అందులో చూపించినటువంటి అంశాలలో ఏ అంశం కూడా అభినందించడానికి అనుకూలమైనటువంటి అంశంగా ఏదీ కనపడ లేదు. ఎందుకంటే, గవర్నరు గారి ప్రసంగంలో చూపించినటువంటి విషయాలన్నీ నిజమే అయితే, అవి వాస్తవాలే అయితే, ఈ రాష్ట్రం యిదివరకే పేదల పాలిట స్వర్గంగా విలసిల్లాల్సివుండేది. కాని ఆ విధంగా లేదు. ఎందుకంటే మూడున్నర లక్షల మంది ఉపాధ్యాయులు 14 రోజుల నుంచి బడిలో చదువు చెప్పాల్సిన వారు, వారి భార్యా బిడ్డలతో బజారులో పడి సమ్మెలు చేశారు. అలాగే ఐ.కె.పి ఉద్యోగస్తులు ఈ రోజు సమ్మె చేస్తున్నారు. అదే విధంగా గ్రామ సేవకులు 40 రోజులపాటు సమ్మె చేశారు. అలాగే అంగన్‌వాడీ వర్కర్సు సమ్మె చేస్తున్నారు. అంటే మరి అభివృద్ధి జరిగిందా? అవి నీతికి వుండాల్సిన వారు, దూరంగా వున్నారా తెలియడం లేదు. అనేకమైనటువంటి తప్పుడు విషయాలతో ఒక పెద్ద మనిషితో చెప్పించినటువంటిది ఈ ప్రసంగం , గవర్నరు గారి ప్రసంగం. ఇది సత్యానికి, వాస్తవానికి దూరంగా వుందని తెలియజేస్తున్నాను.

మ. 12.50

గవర్నర్‌గారి ప్రసంగంలో తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన విషయాన్ని ప్రస్తావించకపోవడం విచారకరము. 2004వ సంవత్సరంలో కాంగ్రెసు పార్టీ వారు టిఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకున్న సందర్భంలో ఏమి చెప్పారంటే, కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వస్తే తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆనాడు ప్రకటించడం జరిగింది. కాని ఆ రోజు దాని గురించి రాష్ట్రపతి ప్రసంగంలో చెప్పినప్పటికీ, ప్రధానమంత్రిగారు ప్రెస్‌మీట్‌లో చెప్పినప్పటికీ, కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో ప్రకటించినప్పటికీ, సబ్‌కమిటీ వేసినప్పటికీ తెలంగాణా ఏర్పాటు చేయకుండా నాన్చి వేసిన విధానం కాంగ్రెసు పార్టీది. ఐదు సంవత్సరాలు అయినప్పటికీ తెలంగాణా అంశం పట్ల ఏ నిర్ణయం తీసుకోకుండా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెసు పార్టీ. రాష్ట్రంలోని తెలంగాణా ప్రజలందరూ తెలంగాణ రాష్ట్రాన్ని కోరుతున్నారు. తెలంగాణాలోని అన్ని రాజకీయ పార్టీలు, నాయకులు తెలంగాణాకు అనుకూలంగా వారి ఆమోదాన్ని తెలపడం జరిగింది. ఏ ఒక్క ఆమోదం తెలపకుండా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెసు పార్టీ. తెలంగాణా రాష్ట్రాన్ని తీవ్రంగా అడ్డుకుంటున్న ఒకే ఒక నాయకులు ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు. శాసన మండలిలో నిషేధించబడ్డ తెలంగాణా నినాదం ఈ రోజు మూడున్నర కోట్ల తెలంగాణా ప్రజల గుండెల్లో నిత్య నినాదమై మారుమ్రోగుతుంది. తెలంగాణ రాష్ట్రం కావాలనే ఆకాంక్ష ఆ ప్రజలకు ఎంత ఉందో అర్థం అవుతుంది. తెలంగాణాకు సంబంధించి ప్రాజెక్ట్సు విషయంలో కాని, విద్యాపరమైన విషయాలలో కాని, కేటాయించిన బడ్జెట్సు కాని, బడ్జెట్‌లో ఖర్చు చేసిన నిధులు చూస్తే ఎంత నిర్లక్ష్యానికి గురి అయ్యామో అర్థమవుతుంది. ఆనాడు నిధులతో, నదులతో అనేక వనరులతో అలరారిన తెలంగాణా ప్రాంతం ఈ రోజు నీళ్లు లేక నిధులు లేక బడ్జెట్ లేక కుళ్లిపోతున్న గ్రామాలు ఎన్నో ఉన్నాయి.

మా పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యముతో ఏర్పడింది. అభివృద్ధికి మేము దూరం కాదు. జరిగిన అభివృద్ధి నిజమా అని మాత్రమే ప్రశ్నిస్తున్నాను. అభివృద్ధి అంటే ఏమిట ని ప్రశ్నిస్తున్నాను. అభివృద్ధి అంటే రోడ్సు వేయడం లేదా పాఠశాలల బిల్డింగ్సు కట్టడమేనా అభివృద్ధి? అవన్నీ సివిక్ ఎమినిటీస్ క్రిందకు వస్తాయి. భవిష్యత్తు మీద బెంగ లేకుండా వర్తమానంలో ఏ ఇబ్బంది లేకుండా మనిషి ప్రశాంతంగా జీవించడాన్ని అభివృద్ధి అంటారు. ఈ అభివృద్ధి మమ్ములను గెలిపిస్తుందని, రాష్ట్రం అంతా అభివృద్ధితో ఉందని చెప్పడం జరిగింది.

మొన్న జరిగిన ఉప ఎన్నికలలో ప్రాజెక్ట్సు దేవుడు రాజశేఖర్ రెడ్డిగారు అని చెప్పడం జరిగింది. ఎక్కడ కూడా ఏ ప్రాజెక్టు కూడా పూర్తి చేయడం జరగలేదు. 1954లో ఏర్పడిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిజాం కాలంలో 25 లక్షల ఎకరాలకు నీళ్లు అందించాలని ప్రతిపాదించబడిన ప్రాజెక్టు. కాని అది తెలంగాణాలో, ఆంధ్రాలో ఉన్న పాపానికి అది 15 లక్షల ఎకరాలకు కుదించబడింది. ఫస్ట్ ఫేజ్‌లో 5 లక్షల ఎకరాలకు నీరు అందించాలని ప్రకటించబడింది. కాని ఇప్పటికీ ఫస్ట్ ఫేజ్ పూర్తి కాలేదు. రెండవ ఫేజ్ కూడా పూర్తి కాలేదని ఈ సందర్భంగా చెబుతున్నాను. వరద కాలువ 1996లో వచ్చినా ఈనాటికి పూర్తి కాకపోవడం, గోదావరి మీద ఉన్న ప్రాజెక్ట్సు పెండింగులో ఉండడం, అవన్నీ పేరుకు ప్రస్తావించడం తప్ప ఆచరణలో పూర్తి కాలేదు. ఈ ప్రభుత్వం అనసరిస్తున్న విధానం తెలంగాణా వివక్షతకు నిదర్శనమని భావిస్తున్నాను. ఇప్పటికైనా మునిగిపోయింది ఏమి లేదు. ఈ ఐదు సంవత్సరాలు ప్రజలు అధికారం ఇవ్వడం జరిగింది. తెలంగాణా పట్ల మీ వివక్షత ప్రజలు చూడడం జరిగింది. రాబోయే ఎన్నికలలో ప్రజలు సరైన సత్కారం చేయబోతున్నారు. మహా కూటమి ఏర్పాటు అయింది. మీ ప్రభుత్వం ఓటమి ఖాయం అయింది. అప్పుడు తెలంగాణ రాష్ట్రం

ఏర్పాటు అవుతుంది. అది కూడా ఖాయం అయిపోయిందని మేము భావిస్తున్నాము. రాబోయే ఎన్నికలలో మీ అభివృద్ధి నిజమో, మా తెలంగాణా ఆత్మగౌరవం నిజమో ప్రజలే తేలుస్తారు. మీ పార్టీకి ప్రజలు పెద్దయెత్తున గుణపాఠం చెప్పదలచు కున్నారని భావిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతకు తెలియచేస్తున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర్ రావు (నామినేటెడ్)‌ః గవర్నర్‌గారి ప్రసంగం ........

శ్రీ బి. మోహన్ రెడ్డిః ఫ్లోర్ లీడర్సు ఉన్నది ఎందుకు సర్? ఫ్లోర్ లీడర్సు మాట్లాడిన తరువాత వారికి అవకాశం ఇవ్వవచ్చు కదా.

మిస్టర్ డిప్యూటి ఛైర్మన్ః ఛైర్మన్‌గారు వ్రాసి ఇచ్చిన లిస్టులో ప్రభాకర్‌గారి పేరు తరువాత మీ పేరు ఉంది. ఆ విధంగా చదవడం నా ధర్మం.

శ్రీ జూపూడి ప్రభాకర్ రావుః అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగం మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అనేక అంశాలు నా కన్నా ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడారు. ఐదు సంవత్సరాలు చేసిన ఈ ప్రగతిని, పురోగతిని చూసి వాస్తవాలను అంగీకరించలేని విధంగా కనపడుతుంది. ఈ దేశానికి, రాష్ట్రానికి కావలసింది ఒక పాజిటివ్ నాయకులని గుర్తు చేయదలచుకున్నాను. అరవై సంవత్సరాలుగా ఒకరినొకరు విమర్శించుకొని, బడ్జెట్ మీద, పథకాల మీద విమర్శలతో బయట జనం అంతా చూసి నోటి మీద వేలు వేసుకునే విధంగా ప్రవర్తిస్తున్నాము. ప్రభుత్వ పథకాల గురించి ఒక పేదవాడి తరపున, దళితుడి తరపున వాటిని శ్లాఘించడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో మూడు పూటలా అన్నం తినడానికి గత్యంతరం లేని జనాభా 30 కోట్లు. ఇది నేను చెప్పింది కాదు కొన్ని సర్వేలు చెబుతున్నాయి. ముప్పై కోట్ల మంది ఒక పూట అన్నంతో వారు తమ జీవనాన్ని వెళ్లబుచ్చుతున్నారు. దీనికి శాశ్వత ప్రతిపాదన ఏమైనా ఉందా అంటే ఈ రాష్ట్రంలో జలయజ్ఞం ఖచ్చితంగా పూర్తి కావాలి. అనేక వందల వేల ఎకరాలు సస్యశ్యామలం కావాలి. వీటి ద్వారా పట్టెడు అన్నం పేదలకు పెట్టాలనే ఉద్దేశ్యాన్ని పాజిటివ్‌గా ఎందుకు చూడలేకపోతున్నారో నాకు అర్థం కావడం లేదు.

మ. 1.00

పనికి పిలవడానికి సరైన వసతులు కూడా కల్పించలేనటువంటి, ఒక వ్యవస్థ ఈ రాష్ట్రంలో ఉన్నప్పుడు, దానిని మార్చి ప్రతి రోజూ కూలి కల్పిస్తూ, జీవన విధానాన్ని మెరుగుపరచడానికి తీసుకున్న, ఈ ఎన్.ఆర్.ఐ.జీ.పీ ప్రోగ్రాం, ప్రధానంగా ఈరాష్ట్రంలోని పేదలకి ఉపయోగపడుతుందని వారితరపున నేను చెప్పదలచుకున్నాను. అదే క్రమంలో అనేకమైన అంశాలు ఈరోజు ప్రధానంగా చూసినప్పుడు, ఈ సొసైటీ మొత్తం రెండు వర్గాలుగా చీలిపోయి ఉన్నది. పేదలు, పేదల తరపున మాట్లాడటానికి ఉన్న కొన్ని రాజకీయ పార్టీలు. నేను ఎవరి మీద బురదచల్లడానికి ప్రయత్నం చేయడంలేదు సుమా... గత 20 సంవత్సరాలుగా రాష్ట్ర రాజకీయాలలో వస్తున్న మార్పులు, పేదల తరపున ఎవరైనా సరే, శాశ్వతంగా ఉండి మాట్లాడటానికి ప్రయత్నిస్తున్నారా? అంటే ఎక్కడా లేదని సమాధానం వస్తుంది. దళితులను అదేవిధంగా, below poverty line క్రింద ఉన్న కోట్లాదిమంది జనాలను విస్మరించి, వాళ్ల రోజు వారి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకోకుండా, అధికారం కోసం సర్వస్వం, అన్ని విధానాలను ప్రక్కన పెట్టి, ప్రతిసారి ఎన్నికల్లో పేదల తరపున కాకుండా, అధికారం వైపు పయనించేటువంటి

రాజకీయ పార్టీలకు ఈరోజు నేను ఒక ప్రశ్న వేయదలచుకున్నాను. అధికారమే శాశ్వతమైపోయిన, విధానం కనబడుతున్న క్రమంలో, మార్క్సిజమ్, లెనినిజం, మావో ఆలోచన విధానం ప్రధానంగా ఏమిచెబుతుంది. పేదల తరపున ఉండాలా? పాలక వర్గాల తరపున ఉండాలా? పోయినసారి ఎన్నికల్లో, ఎన్నికలు వచ్చే ఆరు మాసాల ముందు, ఈ రాష్ట్రాన్ని ఎవరైనా సునిశితంగా పరిశీలించనట్లయితే, ఎన్నికలకి ఆరు మాసాల ముందు, ఆనాటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఈ రాష్ట్ర ప్రజలు అనేకమైన పోరాటాలు చేసారు. విద్యార్థులను చూడండి, ఉద్యోగులను చూడండి, ఆర్.టీ.సి ఉద్యోగులను చూడండి. అదేవిధంగా, కార్మికులను చూడండి. పట్టెడన్నం కోసం పొలం పండించుకునే రైతులను చూడండి. అన్నిరకాల ప్రజలు రోడ్లమీద పడి, పోరాటాలు చేసిన ఘనత గత ప్రభుత్వ ఆరు నెలల చివరి కాలంలో సుధీర్ఘంగా కనబడింది. తత్ఫలితంగా కలిసినటువంటి రాజకీయ పార్టీలు...

శ్రీ చేరుపల్లి సీతారాములు: (శ్రీ జూపూడి ప్రభాకర రావు గారిని ఉద్దేశించి) ఇప్పుడు చేసే పోరాటాలు మీకు కనిపించడం లేదా?

శ్రీ జూపూడి ప్రభాకర రావు: తత్ఫలితంగా కలిసిన రాజకీయ పార్టీలు, పోరాటాల వైపునుండి, ప్రజలు, కార్యకర్తలు, రాజకీయనాయకులు మూడు భాగాలుగా రాజకీయ చిత్రపటాన్ని మీరు చూడగలిగితే, ప్రజలు ఒక వైపు, కార్యకర్తలు ఒకవైపు, రాజకీయ పార్టీ నాయకులు ఒక వైపు. ప్రజల ఆకాంక్షలకి అనుకూలంగా, కార్యకర్తలు తీసుకున్న నినాదంగా కలిసినటువంటి పొరాటమే, పోయినసారి కలిసిన ఒక కూటమని నేను గుర్తుచేయదలచుకున్నాను. అయితే, ఇప్పుడేర్పడిన ఈ కూటమి గురించి, నేను విమర్శకోసం ప్రధానంగా ఇక్కడ చేయడం లేదు సుమా. ఈ కూటమి యొక్క ప్రధానమైన ఉద్దేశం ఏమిటి? ప్రజలు కోరుతున్నారా? కార్యకర్తలు కోరుతున్నారా? లేక రాజకీయ పార్టీ నాయకులు మాత్రమే కోరుకున్నారా? ఈ కూటమికి రేపు ప్రజా కోర్టులలో సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా ఉందని నేను గుర్తుచేయదలచుకున్నాను.

ఈ కూటమి ఏమిచేయబోతున్నది? నిజంగా పేద ప్రజల ఆకాంక్షల్ని తీర్చబోతున్నదా? ఒక వేళ పేద ప్రజల ఆకాంక్షలను తీర్చాలనుకుంటే, వాళ్లకున్న అజండా ఏమిటి? ఏ అజెండాతోటి, సామాజిక న్యాయాన్ని పాటిస్తామని చెపుతున్న, ఆ వర్గానికి సంబంధించిన సమాజిక న్యాయం ప్రదర్శిస్తున్న తీరు మరియు వింతలు ఎలా కనబడుతున్నాయి. **Fifty, Fity formulas** ఏమి చెబుతున్నాయి. ఈ దేశంలో దళితులకు రాజ్యాధికారం అవసరం లేదా? ఈ రాష్ట్రంలోని దళితులు అధికారంలో ఉండి, తమకు కావలసిన పాలసీలను పంచుకునే విధానాన్ని కల్పించడం, లేదా సభ్యులు నారాయణగారు చెప్పినటువంటి విషయాన్ని నేను ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను.

ఈ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడుగారు చిరంజీవిగారు చెరొక రెండున్నర సంవత్సరాలు వీళ్లిద్దరూ పంచుకుంటే సరిపోతుంది. ఒక క్రొత్త ఫార్ములాను వారు చికెన్ తింటూ చూపిస్తున్న విధానం కనబడింది. అంటే ఈ రాష్ట్రంలో ఇక ఎవరూ లేరా? సామాజిక ఉద్యమాలు చేస్తున్నటువంటి కుల ఉద్యమాలున్నాయి. ప్రతి వక్కళ్లు వాటిని గుర్తిస్తున్నారు. ఆ వ్యవస్థ నుంచి, ఆ సామాజిక నేపథ్యం నుంచి బయటకు వచ్చిన నాయకులున్నారు. వాళ్లకు అధికారాన్ని ఇవ్వాలని, ఏనాడైనా ఈ కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు ఎందుకు మాట్లాడలేకపోతున్నారని అడుగుతున్నాను. ఇది మార్క్సియిజమా? అని అడుగుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: (సభ్యులు శ్రీ జూపూడి ప్రభాకర రావు గారిని ఉద్దేశించి) మీరు ముఖ్యమంత్రి అయితే మేము సంతోషిస్తాం.

శ్రీ జూపూడి ప్రభాకర రావు: సీతారాములుగారు, మీరు మాట్లాడినంతసేపు మేము ఎవరము మాట్లాడలేదు. మీకు ఏమైనా ఉంటే మీరు దయచేసి తరువాత మాట్లాడండి. మీరు ఒక్కళ్లే కాదు, ఈ రాష్ట్రంలో చాలా మంది కమ్యూనిస్టులున్నారు. దళితుల అజెండాగా పుట్టిన కమ్యునిస్ట్ పార్టీ, భూమిని పంచుతామని సుధీర్ఘ పోరాటాలు చేసిన కమ్యూనిస్ట్ పార్టీ. ఈరోజు అనేకులైన కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు రెడ్లుగాని, కమ్మలుగాని, ఆ తరములలో నాయకత్వం వహించిన వాళ్లు, భూములను పోగొట్టుకొని, సర్వస్వం త్యాగం చేసిన కమ్యూనిస్ట్ నాయకులున్నారు, లేరని కాదు. ఈరోజు జరుగుతున్నది ఏమిటి. నిజంగా పేద ప్రజలు కమ్యూనిస్ట్ పార్టీని తమ మనస్సుల్లో పెట్టుకున్నారా? నేను ఒక పేదవాడిగాఅడుగుతున్నాను. భూములను పంచుతామన్న సిద్ధాంతం ఎటుపోయింది? రాజ్యాధికారమే పరమావధి అయ్యింది. రాజ్యాధికారం కోసం జరిగే పోరాటానికి మేము ముందుంటాం. అయితే మీ జండాలకు బొంగులై, మీ ప్రతి కార్యక్రమానికి ముందుండి నిలిచినటువంటి పేదలు, ఈరోజు మీ అధికారం వచ్చేసరికి, వాళ్లకు అవకాశం లేకుండా ఎందుకు పోతున్నది? ప్రపంచ బ్యాంకును తీసుకువచ్చి కళ్లముందు పెట్టి, రాష్ట్రం మొత్తాన్ని మాయచేయాలని ప్రయత్నించిన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆరోజు మీకు శత్రువు ఎలా అయిపోయాడు? ఈరోజు మిత్రుడెలా అయిపోయాడు? అని కూడా నేను ప్రశ్నించదలచుకున్నాను.

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి: అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెల్పుతున్నారా? లేక శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మీద విమర్శలు చేస్తున్నారా?

శ్రీ జూపూడి ప్రభాకర రావు: (శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారిని ఉద్దేశించి) ఎస్, దానిలో భాగమే మిత్రమా, దానిలో భాగమే. మా ప్రశ్నలకు సమాధానాలు కావాలి. నిన్నగాక మొన్న జరిగిన ముదిగొండ కాల్పుల్లో మరణించిన దళితులెవ్వరు? ఈ ముదిగొండ కాల్పుల్లో మరణించిన దళితుల తరపున ఏ కుటుంబం బాధపడుతుంది? ఏ రాజకీయ పార్టీ బాధపడుతున్నది? వాటి గురించి కూడా చెప్పాలని ప్రయత్నం చేస్తున్నాను. ఒక వేళ భుజాలెవరైనా తడుపుకుంటే, రేపు ప్రజా కోర్టుల్లో ప్రజలు తేల్చడానికే సిద్ధంగా ఉన్నారు. మీరెందుకు మాట్లాడతారు? ఏరోజైనాసరే పేదల కోసం, లేక దళితుల కోసం స్పష్టంగా ఇది చేశామని చెప్పే, సత్తా కనబడిందా? పోయిన 5 సంవత్సరాలలో గాని లేక ఇప్పుడు రాబోయే రోజులలోగాని, ఈ రాజకీయ పార్టీ కమ్యూనిస్టులు మీతో ఎందుకు కలిసారని ప్రజలు అడుగుతున్నారు. ఇక్కడ మేమొక్కళ్లము అడుగుతున్నది కాదు. ఈ వికృతమైన ఈ కలయిక ఎందుకు కలవాల్సి వచ్చింది? ఏ సామాజిక న్యాయం లేనటువంటి ఈ కలయికను గురించి ప్రజలు అడుగుతున్నారు. దానికి కూడా సమాధానం చెప్పాలి.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, Point of Order sir.

శ్రీ జూపూడి ప్రభాకర రావు: అధ్యక్షా, అదే క్రమంలో ఈ రాష్ట్రంలో ఉన్న అనేక అంశాల్ని పరిశీలించినప్పుడు. అది దాగా కూటమో... మాయా కూటమో... ఓటమి కూటమో... రేపు ఎన్నికల్లో కచ్చితంగా చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అయితే ఇవన్నీ కూడా జరిగే టటువంటి అంశాలు, పేదల తరపున అనేకమైన అంశాలు వస్తూవున్నాయి. ఈ అంశంల్లో ప్రాధానంగా జల యజ్ఞం. ఈ జల యజ్ఞంలో...

(అంతరాయం)

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (అనంతపూర్): (శ్రీ జూపూడి ప్రభాకర రావుగారిని ఉద్దేశించి) దానిని ధన యజ్ఞంగా మార్చండి.

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి: అధ్యక్షా, వారికి (శ్రీ జూపూడి ప్రభాకర రావు గారిని ఉద్దేశించి) సంతనూతల పాడు టికెట్ కన్‌ఫామ్ అయ్యింది, ఎందుకు దాని మీద...

శ్రీ జూపూడి ప్రభాకర రావు: అధ్యక్షా, అవన్నీ ఆటోమేటిక్‌గా వస్తాయి. అవన్నీ ఆటోమేటిక్‌గా వచ్చే ఒక చర్య ఇది. ఇక్కడ ఎవరు ఏమి ప్రస్తావించాల్సిన అవసరం లేదు, టికెట్ల కోసం కాదిది. (శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారిని ఉద్దేశించి) మిత్రమా వాస్తవాలు చాలా చేదుగా ఉంటాయి. ఈ వాస్తవాలను మీరు కచ్చితంగా అంగీకరించి తీరాలి. వీటిని గొంతులు నొక్కేయడానికో, ఇంకొక దానికో ప్రయత్నం చేస్తే కుదిరేది కాదు. కాబట్టి, జల యజ్ఞం ఏదైతే ఉన్నదో....

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, వారు మాట్లాడుతున్నది, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు మీదనా? మా కూటమి మీదనా?

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: సీతారాములుగారు మీరు కూర్చోండి.

శ్రీ జూపూడి ప్రభాకర రావు: అధ్యక్షా, సీతారాములుగారు, మీరు మాట్లాడినంత సేపు నేను మాట్లాడలేదు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: సీతారాములు గారు మీరు మాట్లాడినప్పుడు అందరూ సైలెంట్‌గా విన్నారు.

శ్రీ జూపూడి ప్రభాకర రావు: We are here to maintain the dignity and decorum of this House. Yes. At least I am disciplined. I would like to say something. When the Chairman asked me to sit down, I sat down. When you are talking, I have never opened my mouth. If such is the case, you always talk. Why do you obstruct others? We can also speak in English, speak in Hindi also.

జలయజ్ఞంలో ఈరోజు జరుగుతున్న విషయాలు. ఈ కడుతున్న డ్యాములు. నేను ఒక పేదవాడి యాంగిల్‌ని మాత్రమే చూడదలచుకున్నాను. దానికి మీరు విమర్శలు ఎన్నైనా చేయండి. ఒక డెవలప్‌మెంటల్ యాంగిల్‌ను ఈ దేశానికి, ఈ రాష్ట్రానికి 60 సంవత్సరాల తరువాత కూడా చూడడానికి నిరాకరించిన నాయకులుగాని, ప్రజలుగాని, ఎవరైనా ఉన్నట్లయితే, ఈ దేశాన్ని , ఈ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాల సరసన మనం ఏ విధంగా పెట్టదలచుకున్నామే కూడా చెప్పాల్సిన అవసరమున్నది. చూడండి, You compare with all the Countries in the World. After all మనం అనుకున్న ఒక అంశం ఒలంపిక్ క్రీడలను నిర్వహించాలని. ఈ దేశానికి ఇవ్వడానికి వీలులేదని, ప్రపంచ అగ్రదేశాలు శాసిస్తున్న క్రమంలో, చైనా దేశం ఒక ఛాలెంజ్‌గా తీసుకొని, నడిపినటువంటి విధానం, ఆ దేశంకన్నా ముందు స్వాతంత్ర్యాన్ని పొందిన, మన దేశానికి కనువిప్పుకలగకపోతే మనం ఏమిచేయలేము. ప్రజల పార్టిసిపేషన్ ఉండటానికి ప్రయత్నం చేయండి.

ము.1.10

ఈ దేశమంటే నాయకులు లేకపోతే వేరే తత్వం గల వారు వాళ్లలో వాళ్లు చంకలు దులుపుకుపోయేటటువంటి విధానం కాదు. ఈ దేశాన్ని అభివృద్ధి వైపున ఒక ప్రణాళికను తయారు చేసిన బాధ్యత మన మీద ఉన్నది. Whether he is a politician, bureaucrat or the other leader. మనం ఆ యొక్క యాంగిల్‌లోనే కాకుండా కేవలం విమర్శల కోసమే, పదవుల కోసమే చేస్తున్నటువంటి సమస్య కాదు. ఈ దేశ భవిష్యత్తు నిర్ణయించడానికే మనమందరం ఇక్కడ ఉన్నామని నేను స్పష్టం చేయదల్చుకున్నాను. ప్రపంచ దేశాల సరసన ఈ దేశం ఉండాలనుకుంటే 62 సంవత్సరాలుగా నిరంతరంగా ఒక ప్రజాస్వామిక దేశంలో 39 సంవత్సరాలుగా ఉన్నటువంటి కమ్యూనిస్టు పార్టీని ఇవ్వాళ మీరు అనేక అంశాలలో ఉదాహరణగా ఎలా చెప్పగలుగుతున్నారు? వారు చేసినటువంటి భూసంస్కరణలు కాదా లేకపోతే కొన్ని రాష్ట్రాలలో జరిగినటువంటి అనేకమైనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు కాదా? అందుకే ఇక్కడున్నటువంటి రాజశేఖర్‌రెడ్డి గారు ముప్పై, నలభై సంవత్సరాల తన సుధీర్ఘమైన రాజకీయ అనుభవాన్ని అనేకమైన కళలను పెట్టుకుని ఒక అవకాశం ఇచ్చినప్పుడు తను చేస్తున్నటువంటి కార్యక్రమాలను ముందుండి మనం జేజేలు పలకవలెనా లేకపోతే ప్రతి దానికి విమర్శించి వెనక్కి తీసుకోవాలా ఇది కూడా మీ విజ్ఞతకే నేను వదిలేస్తున్నాను. ఈరోజు ఈ రాష్ట్రంలో పేదలు లేకపోతే సామాన్య ప్రజలు పొట్ట చేత పట్టుకుని వలసలు వెళుతున్న విధానాన్ని ఆపటానికి ఎవరైనా ప్రయత్నం చేస్తే సంతోషించాలా, విమర్శించాలా కూడా తేల్చుకోండి. ఈ రాష్ట్రంలో పేదలు మాకు ఇళ్లు లేవు, అరవై సంవత్సరాల క్రితం అప్పుడెప్పుడో ఇందిరమ్మ ఇచ్చిన ఇళ్లు తప్ప ఈ మధ్య మాకు ఇళ్లు లేవు, మేం పూరి గుడిసెల్లోనే ఉంటున్నాం, ఒక తండ్రికి ఇద్దరు ముగ్గురు పిల్లలుంటే ఒక పంచలోనే ఆ రెండు, మూడు కుటుంబాలు రాత్రుళ్లు జీవనం సాగిస్తున్నారు. ఇది మానవ అభివృద్ధిని తెలియజేస్తున్నదా లేకపోతే వికృత రూపాన్ని తెలియజేస్తున్నదా? దాని కోసం ఇందిరమ్మ ఇళ్లు అని ఇళ్లు ఇస్తే ఆ ఇంటి మీద జరుగుతున్న అవినీతిని గురించే మాట్లాడుతున్నాం గాని ఆ ఇళ్లు ఇచ్చినటువంటి ఒక వ్యక్తి ఆత్మ గౌరవంతో తను జీవించే విధానాన్ని కొంతైనా చూయించగలిగాడా లేదా అన్నది చూడలేకపోతున్నాం అని మనవి చేస్తున్నాను.

అదే క్రమంలో జరుగుతున్న అనేక రకాలైన వెల్ఫేర్ యాక్టివిటీస్, సెల్ఫ్ యాక్టివ్ గ్రూప్స్ ఏవైతే ఉన్నాయో, ఉమెన్ ఆర్గనైజేషన్ చూస్తున్న విధానం గురించి చెప్పాలంటే నిజంగా మిత్రులారా మొన్న నేను మా ఊరికి వెళితే మా చిన్నమ్మ చెబుతున్నది ఒరేయ్ అంతకు ముందు పరిస్థితి ఏమో గాని ఇప్పుడైతే మేం మూడు పూటలూ అన్నం తినగల్గుతున్నాం అన్నది. I want to quote this example from my own family... ఈ ప్యాతటిక్ సిటువేషన్‌ను పైకి తీసుకురావాలని ప్రయత్నించే వాళ్ల మీద మనం బురద చల్లాల్నా లేకపోతే మనం ఏ రాజకీయ పార్టీకి లేకపోతే ఏ ఆర్గనైజేషన్‌కు సంబంధించిన మంచిని మంచిగా చూడాల్నా , చెడ్డగా చూడాల్నా అనే విధానాన్ని కూడా మనం చూడాల్సిన బాధ్యత ఉన్నది, ప్రజలుచూస్తున్నారు. ప్రజలు అనేక విషయాల మీద చాలా తెలివిగా ప్రవర్తిస్తున్నారు. ఈ ప్రజాస్వామ్యం అంటే వచ్చే అయిదు సంవత్సరాలలో మీరా మేమా అని తేల్చుకునే కురుక్షేత్రాలు కాదు, రణ యుద్ధాలు కాదు. Dr.Baba Saheb Ambedkar has given a definition of human touch to the democracy. ఆయన కోరుకున్న డెమోక్రసీ వేరు. మనం ఈరోజు చూపిస్తున్న డెమోక్రసీ వేరు. ఇదే విధంగా చూయించగలిగితే ఇంకొక అరవై సంవత్సరాలు, వంద సంవత్సరాలు వెనక్కి పోయే విధానం కూడా ఉందని నేను చెబుతున్నాను.

గవర్నర్ ప్రసంగంలో ఉన్నటువంటి పాజిటివ్ అంశాలు, పెరిగిన జి.డి.పిని మనం చూడాలి, జరుగుతున్న డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌ను మనం చూడాలి, అదే విధంగా రాబోయే కాలంలో ఏ విధమైన విజన్‌ను, డ్రీమ్‌ను అప్లికబుల్‌గా యాక్షన్‌లో పెట్టడానికి ఒక బ్రాండును, ఒక ఓరియెంటేషన్‌తో ఈ ప్రభుత్వం ఉన్నదా లేదా, ఈ నాయకులు ఉన్నారా లేదా అది చూయించగలిగిన యాంగిల్‌ను మాత్రమే నేను తీసుకుని చెబుతున్న విధానం. ఈ రాష్ట్రంలో దాదాపు రెండు కోట్ల మంది దళితులు ఈ రోజు ఆరాటపడుతున్నారు, ఉల్లాసపడుతున్నారు, కోరుకుంటున్నారు, ఇలాంటి ప్రభుత్వం, ఇలాంటి రాజశేఖర్‌రెడ్డి గారు మళ్లీ మళ్లీ తిరిగి తిరిగి రావాలని కోరుకునే క్రమంలో ఉన్నటువంటి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అవకాశాన్ని నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ బి. మోహన్‌రెడ్డి:- అధ్యక్షా, గవర్నర్ ప్రసంగానికి దన్యవాదాలు తెలిపే భాగంలో మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గవర్నర్ ప్రసంగంలో చాలా అంశాలు ప్రజలకు ఉపయోగపడే పథకాలు రాజశేఖర్ రెడ్డి గారి గవర్నమెంటు ఏదైతే అమలు చేస్తుందో దాన్ని చాలా స్పష్టంగా పేర్కొనడం జరిగింది. ముఖ్యంగా జలయజ్ఞం గురించి ఎంత చెప్పినా తక్కువే. మా ఊరు నిజామాబాద్ జిల్లాలో నందిపేట్ మండలం, అన్నారంలో ఎత్తిపోతల పథకం గురించి ఎన్నో రకాల పోరాటాలు చేశాం. కాని సక్సెస్ కాలేదు. రాజశేఖర్ రెడ్డిగారు వచ్చిన తర్వాత ఏదైతే నిజాంసాగర్ కెనాల్ ముప్ఫై సంవత్సరాల నుంచి పూడుకుపోయి ఇన్ని సంవత్సరాల నుంచి నిరుపయోగంగా ఉన్నాయో ఆ కెనాల్స్ ద్వారానే ఎత్తిపోతల పథకం ద్వారా వచ్చి వాటర్ పారుతుంటే అక్కడి ప్రజలల్లో ఆనందం వెల్లి విరుస్తుంది. ఇక్కడ మాట్లాడే వాళ్లు ఒక్కసారి గ్రామాలకు వెళ్లి పరిశీలిస్తే జలయజ్ఞం ఏ విధంగా డెవలప్‌మెంటు అవుతుందో అర్థమవుతుంది. ఈ ప్రాజెక్టులు మెల్లిగా పూర్తి అవుతాయి కాని ఒకేసారి స్పీడ్‌గా ఇళ్లు కట్టినట్లుగా జరగడానికి అవకాశం ఉండదు. కాబట్టి జలయజ్ఞం యొక్క ఫలితాలు ఇంకా పది సంవత్సరాలు అంటే ఎన్ని రోజులు గడచినా కొద్ది దాని ఫలితం అంత ఎక్కువ అవుతుందనే విషయాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

వృద్ధులకు పెన్షను రూ.200/- నుంచి రూ.500/-కు పెంచడం జరిగింది. అంతే కాకుండా ఎంప్లాయీస్‌కు ఏ విధంగా మొదటి తేదీన జీతం వస్తుందో అదే విధంగా వృద్ధుల పెన్షన్ కూడా మొదటి తారీఖుననే వస్తున్నది. వారందరు చాలా సంతోషంగా ఉన్నారు. ఆ విషయాన్ని కూడా వారు ప్రస్తావించడం జరిగింది.

ఎడ్యుకేషన్‌కు సంబంధించిన విషయాన్ని సక్సెస్ స్కూల్లో 6,500 స్కూళ్లను సక్సెస్ స్కూళ్లుగా పేర్కొనడం జరిగింది. దాంట్లో అన్ని స్కూల్ అసిస్టెంట్లను సైడుకు చూపించడం జరిగింది. డైరెక్టరు పొరపాటు వల్ల 3,300 అని చెప్పి భాషా పండితులకు అదే విధంగా పి.ఇ.టిలకు 2,500 చిల్లర ఆ పద్ధతిలో క్రింది స్థాయి పోస్టులు చూపెట్టడం వల్ల సక్సెస్ స్కూల్లో గ్రేడ్ -I పోస్టు రాకపోవడం వల్ల ఈరోజు ధర్నాలు చేస్తున్నారు. కాని ఒక డైరెక్టర్ పొరపాటు చేయడం వల్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందనే విషయాన్ని కూడా మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

(ప్యానల్ వైస్ ఛైర్మన్ డా.రాయపాటి శ్రీనివాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఆంధ్రప్రదేశ్ పుట్టిన తర్వాత మన రాష్ట్రంలో ఇంత వరకు ఎప్పుడూ ఇన్ని అంటే 27,900 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు కాలేదు. ఈరోజు పోస్టులు మంజూరై ప్రమోషన్స్ పొందారంటే ఒక్కొక్క ఉపాధ్యాయుడు ఎంతో సంతోషంగా ఉన్నాడనే విషయాన్ని కూడా మీ ద్వారా తెలియజేస్తున్నాను. భాషా పండితులు అదే విధంగా ఫిజికల్ డైరెక్టర్ -II పోస్టులు కూడా పెంచితే బాగుంటుందని, గవర్నర్ ప్రసంగంలో చూపిస్తే బాగుంటుందన్న విషయాన్ని నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను. అంతే కాదు పాఠశాలలకు క్రీడారంగ సామాగ్రి కానివ్వండి, మౌలిక సదుపాయాలు కానివ్వండి ఖచ్చితంగా బడ్జెట్ పెంచాల్సిన అవసరం ఉందనే విషయాన్ని కూడా గవర్నరు ప్రసంగంలో ఉంటే బాగుంటుందనే విషయాన్ని నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. బడ్జెట్ ప్రసంగంతోపాటు మిగతా అంశాలన్నింటిని కూడా ఏ దానికి ఎంత కేటాయిస్తున్నాం అని గవర్నర్ ప్రసంగంలో చూపించారో వాటన్నింటిని కూడా గతంలో కన్నా ఎక్కువగానే ఉన్నాయని చెబుతున్నాను. అయితే యూనివర్సిటీలకు మాత్రం ప్రారంభించారు, చాలా సంతోషం.

ఇక నిధుల విషయానికొస్తే అన్ని యూనివర్సిటీలకు సమానంగా నిధులు విడుదల చేయడం లేదు. నిజామాబాద్‌లో తెలంగాణా యూనివర్సిటీ ప్రారంభించబడింది, చాలా సంతోషం, మరి దానికి కొద్ది నిధులను విడుదల చేసి మౌలిక సదుపాయాలను కల్పిస్తే దానికి న్యాయం చేకూర్చిన వాళ్లం అవుతామనే విషయాన్ని కూడా నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదే విధంగా వైస్ ఛాన్సలర్స్ అనేది కూడా ఒకప్పుడు యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్స్ నిష్ణాతులను, పర్‌ఫెక్టుగా ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో నాలెడ్జి ఉన్న వాళ్లను, కాకలు తిరిగిన వాళ్లను వైస్ ఛాన్సలర్‌గా నియమించేవాళ్లు. ఇప్పుడు కొంత రాజకీయంగా రంగు ఉన్న వాళ్లే వైస్ ఛాన్సలర్స్‌గా వస్తున్నారు. ఆ విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా జూనియర్ లెక్చరర్ల పోస్టులు, టీచర్సు నుండి జూనియర్ లెక్చరర్ పోస్టులు రావలసినటువంటి సుమారు 4,500 అన్నీ కూడా రాకుండా పోతున్నాయి, ఖాళీలు ఉన్నాయి. ఖచ్చితంగా స్కూల్ అసిస్టెంటు నుండి ప్రమోషన్ పొంది జూనియర్ లెక్చరర్స్‌కు వెళ్లే వ్యవస్థను మళ్లీ తిరిగి ప్రారంభించాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని కూడా మీ ద్వారా తీసుకు వస్తూ అదే విధంగా డిగ్రీ కాలేజీలలో లెక్చరర్స్ పోస్టుల కొరత ఉన్నది, ప్రిన్సిపాల్స్ పోస్టుల కొరత ఉన్నది, ఈ మధ్య కొన్ని భర్తీ చేసినప్పటికి కూడా డిగ్రీ కాలేజీలు అదే విధంగా జూనియర్ కాలేజీలు రెండు మూడు మండలాలకు కలిపి ఇంకా కొత్తగా సాంక్షన్ చేస్తే బీదవాళ్లు కార్పోరేట్‌లో చదవకుండా, బీదవాళ్ల పిల్లలు గవర్నమెంటు జూనియర్ కాలేజీల్లో, డిగ్రీ కాలేజీల్లో చదువుకోవడానికి అవకాశం ఉంటుంది.

అదే విధంగా మెడికల్ విద్యార్థికి, రూ.రెండు లక్షల వరకు స్కాలర్‌షిప్పు, ఇంజనీరింగు విద్యార్థికి కూడా సుమారు రూ.ముప్పై రెండు వేల వరకు స్కాలర్‌షిప్స్ ఇవ్వడం వల్ల బీద ప్రజల పిల్లలు ఎవరైతే కాస్ట్లీ చదువులను మేమేం చదువుతాం అని చదువు మధ్యలో ఆపేసిన పిల్లలు ఇప్పుడు రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ విధంగా స్కాలర్‌షిప్స్ ఇంత పెద్దయెత్తున ఇవ్వాలనే ఆలోచన రావడం వలన ఆ స్కాలర్‌షిప్ వల్ల బీదవాళ్లు కూడా ఇంజనీరింగు అదే విధంగా మెడికల్ చదవడానికి అవకాశం ఏర్పడింది, చదువుతున్నారు, సంఖ్య పెరిగిందనే విషయాన్ని కూడా నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎయిడెడ్ టీచర్ల విషయం ఈ గవర్నర్ ప్రసంగంలో ఏం లేదు.

మ. 1.20

ఎయిడెడ్ స్కూల్స్ మరియు కాలేజీలు రోజు, రోజుకు క్షీణిస్తున్నాయి. అలాగే లెక్చరర్ల, టీచర్ల కొరత ఆయా ఎయిడెడ్ విద్యాసంస్థల్లో ఎక్కువగా వుంది. అందువల్లనే విద్యార్థుల సంఖ్య కూడా తగ్గిపోతోంది. ఏదైన విద్యకు సంబంధించి అన్ని సౌకర్యాలను ప్రభుత్వం విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసినప్పుడే తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూళ్లకు పంపడానికి ఆసక్తి కనబరస్తారు. ఎయిడెడ్ స్కూళ్లకు టీచర్లను రిక్రూట్ చేయవద్దనే విషయమై ప్రభుత్వం ఏదైతే జి.ఓ. ను ఇచ్చారో, అది చాలా ఇబ్బందిగా వుంది. కాబట్టి ఎయిడెడ్ స్కూళ్లు, కాలేజీలు బ్రతకాలంటే దానిపై ప్రభుత్వం ఆలోచించాల్సి వుంది. ఒకప్పుడు ఎయిడెడ్ స్కూళ్లు, కాలేజీలు రాష్ట్రంలో చాలా పెద్ద, పెద్ద మేధావులను తయారు చేశాయనే విషయం అందరికి తెలిసిందే. అందులో రాజకీయ నాయకులు, మంత్రులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, డాక్టర్లు, ప్రొఫెసర్లు మరియు ఇంజనీర్లు వున్నారు. అలాంటి పరిస్థితి ఎయిడెడ్ విద్యాసంస్థలకు అప్పుడు ఉండేది. ప్రస్తుతం అవి శిథిలావస్థలో వున్నాయి. కాబట్టి ఎయిడెడ్ విద్యా సంస్థల్లో కూడా ఉపాధ్యాయులను రిక్రూట్‌మెంట్ చేసే విషయంలో అడ్డంకిగా వున్నటువంటి జి.ఓ.యం.యస్. నెంబర్. 30ని ప్రభుత్వం రద్దు చేసినట్లైతే, ఎయిడెడ్ స్కూళ్లల్లో, కాలేజీల్లో పనిచేస్తున్నటువంటి భోదకులకు ప్రమోషన్లు వస్తాయి, ఖాళీల స్థానంలో రిక్రూట్‌మెంట్ జరగడానికి అవకాశం వుంటుంది, అదే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఎయిడెడ్ విద్యా సంస్థలో చేర్పించేందుకు ఆసక్తి కనబరుస్తారని, వారికి అవకాశం వుంటుందని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ విషయం గవర్నర్ గారి ప్రసంగంలో ఖచ్చితంగా వుంటుందని మేము ఊహించాం. అది లేకపోవడ మనేది జరిగింది. దానికి మేము విచారం వ్యక్తం చేస్తున్నామనే విషయాన్ని మేము మీ దృష్టికి తీసుకువస్తున్నాం. ఏది ఏమైనప్పటికీ కూడా ఎయిడెడ్ స్కూళ్లను, కాలేజీలను బ్రతికించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆ జి.ఓ.ను రద్దు చేయడానికి ప్రయత్నించాలనే విషయాన్ని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

మరి ముఖ్యంగా అప్రెంటీస్‌షిప్ విధానం గురించి గవర్నరు ప్రసంగంలో పేర్కొనలేదు. అప్రెంటీస్‌షిప్ విధానాన్ని రద్దు చేయాలి. ప్రభుత్వం లోని ఏ డిపార్టుమెంటులో ఈ అప్రెంటీస్‌షిప్ విధానమనేది లేదు, ఒక్క ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో తప్ప. విద్యా శాఖలో ఈ అప్రెంటీస్‌షిప్ విధానాన్ని ప్రవేశపెట్టడం వలన ఉపాధ్యాయులు తక్కువ జీతం తో రెండేళ్లపాటు పనిచేస్తూ, రోజు రోజుకు పెరుగుతున్నటువంటి ధరల ప్రభావం వలన తమ కుటుంబాలను పోషించుకోవడం వారికి కష్టతరమౌతోంది. కాబట్టి విద్యా శాఖలో అప్రెంటీస్‌షిప్ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని చెప్పి నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గారైన డా. వైఎస్. రాజశేఖరరెడ్డి గారు రాష్ట్రంలో వున్నటువంటి 1,71,400 మంది అప్రెంటీస్‌షిప్ ఉపాధ్యాయులకు ఏ ముఖ్యమంత్రి సాహసం చేయలేని విధంగా వారికి రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వడమనే పరిణామం అందరూ హర్షించదగినదని నేను భావిస్తున్నాను. వారే స్వయంగా లక్షలాది మంది ఉపాధ్యాయులు హాజరైన పి.ఆర్.టి.యు. విద్యా సదస్సులో జి.ఓ.ను చూపించడం జరిగింది. ఆ విధంగా క్రొత్త సాంప్రదాయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టారు. సదస్సుకు హాజరైనటువంటి ఉపాధ్యాయులందరు కూడా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఆ సౌకర్యం ఏదైతే పంచాయితీ రాజ్ ప్రభుత్వ ఉపాధ్యాయులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చిన సౌకర్యాన్ని, ఎయిడెడ్ టీచర్లకు, మునిసిపల్ టీచర్లకు కూడా వర్తింపజేస్తే బాగుంటుందనే విషయాన్ని కూడా మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ ప్రభుత్వం పెద్ద, పెద్ద సాహసాలు చేసింది. అందులో భాగంగా '010' పద్దు ప్రధానమైనది. రాష్ట్రంలో పంచాయితీ రాజ్ సర్వీస్ ఎంప్లాయిస్ ఎన్నో యేళ్ల నుంచి పోరాటం చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారైన

డా.వైఎస్. రాజశేఖరరెడ్డి పెద్ద సాహసం చేసి '010' ట్రెజరీ పద్దు ద్వారా రాష్ట్రంలో పనిచేస్తున్నటువంటి పంచాయితీ రాజ్ సర్వీస్ ఎంప్లాయిస్ అందరికి జీతాలు అందే విధంగా చర్యలు తీసుకున్న విషయాన్ని అందరూ హర్షించడం జరిగింది. ఆ విషయాన్ని గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరచడం కూడా జరిగింది. ఏది ఏమైనప్పటికీ ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్నది, తెచ్చుకుంటుంది. అదే విధంగా ఇళ్లు లేని నిరుపేద ప్రజలకు ఇండ్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమాన్ని కూడా ఈ ప్రభుత్వం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నింటిని కూడా అభినందిస్తూ, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, మీరు ఇచ్చిన సమయంలోనే నాకు ఇంకా మాట్లాడాలనే కుతూహలం వున్నప్పటికి కూడా, తమరి ఆదేశం మేరకు నా ఈ ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

ప్యానల్ వైస్ ఛైర్మన్: పోగాకు యాదగిరి గారు మాట్లాడండి.

శ్రీ పోగాకు యాదగిరి (అసెంబ్లి): అధ్యక్షా, ఈనాడు గవర్నరు గారి ప్రసంగం మీద ధన్యవాదాలు చెప్పే అంశంలో నన్ను మూడు నిమిషాలు మాట్లాడాలని అన్నారు, నాకు ఇప్పుడే తెలిసింది. కాబట్టి నాకిచ్చిన మూడు నిమిషాల సమయంలోనే ఒక రెండు, మూడు విషయాలే మీ దృష్టికి తీసుకురాదలిచాను.

అధ్యక్షా, మన రాజ్యాంగంలో పొందుపరచిన విధంగా, చట్ట పరంగా కేంద్రంలో రాష్ట్రపతిగారు, రాష్ట్రాల్లో గవర్నరు గారు ప్రసంగం చేస్తుంటారు. అయితే, కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం వారు, రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం వారు, వారి, వారి గొప్పలు చెప్పుకోవడానికి, వారు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను గురించి చెప్పుకోవడానికి, అక్కడి ప్రజా సమస్యలు ఎలా వున్నాయి, ఆ రాష్ట్రాన్ని ఎలా, ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నారు, ఇంకా ప్రజలకు ఏమి కావాలి, వారికి ఎలాంటి సమస్యలున్నాయి, ఎలా వాటిని పరిష్కారం చేయాలి అనే అంశాలు వుంటాయి. కానీ ఇక్కడ మన రాష్ట్రంలో మొన్న గవర్నర్ గారు రెండు సభలనుద్దేశించి చేసిన ప్రసంగం విషయంలో గమనించినట్లైతే, చాలా సమస్యలు, ప్రజలకు కావలసిన సమస్యలను విస్మరించారు, వదలిపెట్టారు. ఆ విషయంలో నేనే మంటానంటే అవసరం, చాలా అవసరం, అత్యవసరం ఆ రకంగా సమస్యలను మూడు విధాలుగా మనం వాటిని విభజించి చూడాలి. మన బడ్జెట్ కేటాయింపులు గానీ, అభివృద్ధి గానీ వుండాలి. కానీ ఈ రాష్ట్రంలో ఏమి జరుగుతుందనే విషయాన్ని పరిశీలించినట్లైతే, లోకం కోడై కూస్తుంది. కేంద్రంలో అసమర్థ ప్రభుత్వం, రాష్ట్రంలో అవినీతి ప్రభుత్వం, సరే ఎవరు అధికారంలో వున్నప్పుడు వారు చెప్పుకుంటారు. కానీ కొన్నైనా వాస్తవాలు ఆలోచించాలి, చెప్పుకోవాలి కదా, వాటిని గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరచాల్సి వుంటుంది. అసలు ఈ రాష్ట్రం గురించి ఆలోచించినప్పుడు, ప్రత్యేకించి తెలంగాణా ప్రాంతాన్ని గురించి ఆలోచించినప్పుడు గతంలో వీళ్లు పొత్తులు పెట్టుకున్నప్పుడు ప్రజలకు ఏమి వాగ్దానాలు చేశారో ఒకసారి ఆలోచించండి. ఆనాడు ప్రెసిడెంట్ గారు వారి ప్రసంగంలో కూడా ఆ విషయాన్ని తెలిపారు. బాగా ఆలోచిస్తున్నాం తెలంగాణా గురించి, తప్పకుండా ఒక నిర్ణయం దానిపై తీసుకుంటామని వారు వారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. అలాగే యు.పి.ఏ. ఛైర్ పర్సన్, శ్రీమతి సోనియాగాంధీ గారు వారి కరీంనగర్ పర్యటనలో చెప్పారు. ఏమనంటే "ఆప్‌కే తెలంగాణేకే లోగ్ క్యా చాహితేహై ముఝే మాలూం, వున్‌కో మై మేరా దిల్‌మే రఖ్‌లేతాహుం, మై కర్‌తా హూం" అని. కానీ వారు, వీరు ఏమి చేశారు? ఈనాడు జరిగిన గవర్నరు గారి ప్రసంగంలో ఆ అంశానికి సంబంధించిన ఊసే పొందుపరచలేదు. ఏమిటి ఈ అన్యాయం? తెలంగాణా ప్రజలు ఏమి అన్యాయం చేశారు? మీరు ఈ విధంగా ఇంకా ప్రాంతీయ విభేదాలను రెచ్చగొడతారా, పెంచుతారా? ఆ రోజు మీరు "తెలంగాణాకు నష్టం జరిగింది వాస్తవమే, మేము కూడా దాన్ని ఒప్పుకుంటున్నామని" అన్నారు.

శ్రీ కసుకుల జనార్ధన్ రెడ్డి (నామినేటెడ్): ప్రభుత్వం తెలంగాణాను అభివృద్ధి చేస్తుంది కదండి.

శ్రీ పొగాకు యాదగిరి: ఎక్కడ తెలంగాణాను అభివృద్ధి చేస్తున్నారు? రెండు విషయాలను ఉదాహరణకు నేను చెబుతాను. ఒకవేళ తెలంగాణాకు అన్యాయం జరిగిందని దాన్ని మీరు చిత్తశుద్ధిగా భావిస్తే, తెలంగాణా విషయంలో ప్రభుత్వం తెలంగాణ ప్రాంతీయ బోర్డును ఏర్పాటు చేసింది. కానీ, దానికి నిధులు ఏమైనా కేటాయించారా? తరువాత మనకు పెద్ద మనుషుల ఒప్పందం వున్నదే. దాని ప్రకారం సిక్స్ పాయింట్ ఫార్ములా వున్నదే. దాన్ని ఏమైనా అమలు చేశారా? 610 జి.ఓ. ను ప్రభుత్వం అమలు చేసిందా? ఇక్కడ, తెలంగాణా రైతులకు కావలిసిన నీటి అవసరాల విషయానికొస్తే, శ్రీరాం సాగర్ ప్రాజెక్టు విషయాన్ని పరిశీలించిన ట్లైతే, ఎవరైనా, ఏ ప్రభుత్వమైనా క్రొత్త ప్రాజెక్టులు కట్టాలని, ఇంకా లక్షల ఎకరాలను సాగులోకి తేవాలని, అభివృ ద్ధిపరచాలని అందరూ అనుకుంటారు. కానీ ప్రభుత్వం శ్రీరాం సాగర్ ప్రాజెక్టును ఏవిధంగా చేసిందో చూడండి. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు పైన మహారాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న బాబ్లీ ప్రాజెక్టు, అదే విధంగా అక్రమంగా పదకొండు ప్రాజెక్టులను నిర్మిస్తున్నారు. వాటిని చూస్తూ ప్రభుత్వం ఊరుకుంది తప్ప, చేసింది ఏమి లేదు. అక్కడ కేంద్రం దృష్టికి తీసుకుపోయామని, భారత ప్రధాన మంత్రి గారి దృష్టికి తీసుకుపోయామని ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఈ రకంగా ప్రభుత్వం తెలంగాణాకు అన్యాయం చేస్తుంది. సరే, తెలంగాణా రాష్ట్రం ఎప్పుడొస్తుందో చెప్పలేం, ఇప్పుడొస్తుందా, లేక ఇంకా ఐదు సంవత్సరాల కాలానికి వస్తుందా అనేది చెప్పడం కష్టమే. కానీ, ప్రభుత్వం ఈలోగా నైతే తెలంగాణాను అభివృద్ధి చేసే కార్యక్రమాలనైతే చేయాలి కదా? దాని కోసం ప్రత్యేకంగా కొన్ని నిధులను ప్రభుత్వం కేటాయించాల్సి వుందనే విషయం వాస్తవం కాదా? ఈరకంగా అత్యవసరమైన విషయాలను, ప్రజా ఆందోళన చేసేటటువంటి కార్యక్రమాలను, సమస్యలను గవర్నరు గారి ప్రసంగ పాఠంలో పొందుపరచకుండా, ఎంతమంది వందలాది, వేలాది, లక్షలాది మంది ఉద్యోగులు టెంపరరీగా, కంటింజెంట్ ఎంప్లాయిస్‌గా, లేబర్‌గా పనిచేస్తుంటే వారిని రెగ్యులరైజేషన్ చేయక, వారికి వేరే, వేరే పేర్లు పెడుతూ, ఇంకా వారిని పర్మనెంట్ చేయక, కార్మిక చట్టాలను అమలు చేయకుండా ఇష్టారాజ్యంగా పరిపాలనను ప్రభుత్వం చేస్తుంది. కేవలం ఎందులోనైతే పరిపాలకులకు లాభం వస్తుందో, ఎందులోనైతే వేల కోట్ల రూపాయల కమీషన్లు వస్తాయో, వేల కోట్ల రూపాయల ఆధాయాన్ని ఏవిధంగా, ఏవిషయంలో సంపాదించుకోవచ్చో వాటికే ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని నేను మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం 'ఇందిరా క్రాంతి పథకాన్ని' అమలు చేస్తోంది. అందులో 6,600 మంది ఉద్యోగస్థులు దాదాపు ఎనిమిది సంవత్సరాల నుండి రెగ్యులరైజేషన్ కాలేదు.

మ. 1.30

సెరికల్చర్ డిపార్ట్‌మెంట్ ఉంది. అందులో వేల మంది ఉద్యోగస్థులు రెగ్యులరైజేషన్ కావాలంటున్నా చేయడం లేదు. ఎప్పటి నుంచి అయినా, ఎవరు చేసినా ఇది స్పష్టం. అధికారంలో ఉన్న ప్రభుత్వ బాధ్యత అని నేను మనవి చేస్తున్నాను. సంత్యం కంప్యూటర్స్ చూడండి ...

(అంతరాయం)

వీళ్ళ అవినీతి గురించి నేను ఒకటే విషయం చెప్పాలనుకుంటున్నాను. ఇది సహవాస దోషం అంటున్నాను. ఇంతకాలంగా కష్టపడి ఇన్‌స్టిట్యూషన్‌ను డెవలప్ చేస్తే, వీళ్ల ఇచ్చే ప్రాజెక్టులకు ఆశపడి, రియల్ ఎస్టేట్‌లో భూములను కొని, వీళ్ళకి పార్టీ ఫండ్స్ ఇచ్చి, డబ్బు అంతా రియల్ ఎస్టేట్‌లో పెట్టి వేల కోట్ల

రూపాయలు నష్టపోయారు. వీరి సహవాస దోషం వల్ల, కాంగ్రెస్ పార్టీ వారివలన సత్యం కంప్యూటర్స్ ఈ రోజు ఈ గతికి వచ్చింది. ఏకంగా 50,000 మంది ఉద్యోగులు రోడ్డెక్కే పరిస్థితి ఉంది. కాబట్టి ఇలాంటి అవసరాలు కానీ, అవినీతి కార్యక్రమాలు కానీ, ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా, ఈ పార్టీవారు వాళ్ళ మానిఫెస్టోలో, ఆ విధంగా పార్టీ కరపత్రంలో ఉంది, కనీసం కరపత్రాలలో అయినా కాస్త వాస్తవం ఉంటుంది. ఇందులో 25 శాతం కూడా వాస్తవం లేదు. 75 శాతం బోగస్సే. ఇలాంటి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పడానికి నాకు మనసొప్పడం లేదు. అందుకని నేను చెప్పను. కానీ మీరు నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు చెపుతున్నాను.

శ్రీ బి. చెంగళరాయుడు (అసెంబ్లి) : అధ్యక్షా, ఆ నాడు చంద్రబాబు నాయుడు గారు కనుక అడ్డుపడకుండా ఉంటే ...

(అంతరాయం)

శ్రీమతి సిహెచ్. గంగాభవాని (పశ్చిమగోదావరి) : అధ్యక్షా, గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే అవకాశం నాకు ఇచ్చినందుకు మీకు ముందుగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. గత 5 సంవత్సరాల మన రాష్ట్ర చరిత్రలో ఎంతో ప్రశంసనీయమైన అభివృద్ధి జరిగిందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. దుష్యంతుడి దగ్గర శకుంతల ఒకసారి అంటుంది – నూరు అశ్వమేథ యాగాలు చేస్తే చాలా పుణ్యం అంటారు. అలాంటి నూరు అశ్వమేథ యాగాల బదులు దాహార్తి తీర్చడానికి ఒక్క నుయ్యి తవ్విస్తే ఎంత పుణ్యమో అలాంటి బావి నూరు బావులు త్రవ్వేదానికన్నా, ఒక చక్కటి పుత్రుడుంటే పుణ్యం. అలాంటి పుత్రులు నూర్గురి కన్నా, ఒక్క సత్యం పలికితే చాలా పుణ్యమని చెపుతారు. ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే సత్యానికున్న బలం గురించి. అధ్యక్షా, మీరు 'సత్యమేవ జయతే' అన్న అక్షరాల క్రింద కూర్చున్నారు. కాంగ్రెస్ పార్టీకి హిందువులకు భగవద్గీత ఎంత ముఖ్యమైనదో, క్రైస్తవులకు బైబిల్ ఎంత పవిత్రమైనదో, ముస్లిములకు ఖురాన్ ఎంత పవిత్రమైనదో, భారతీయులందరికీ భారత రాజ్యాంగం అంత పవిత్రమైనది. కాంగ్రెస్ వాళ్ళకి ఎన్నికల మానిఫెస్టో అంత పవిత్రమైనది. 2004 ఎన్నికల మానిఫెస్టోలో అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్తు, పావలా వడ్డీ ఋణాలు అని వ్రాసుకున్నాము. ఆనాడు అది అసాధ్యమన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసి ఈ నాటి వరకు ఇస్తున్నాము. వచ్చే ఐదు సంవత్సరాలలో కూడా ఇస్తామని చెప్పాము. చెప్పింది చేస్తారు, చేసేదే చెప్తారు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు. సత్యం మీద ఆధారపడి ఉంటారు.

(గౌరవ. డిప్యూటీ ఛైర్మన్ గారు అధ్యక్ష స్థానం వహించారు.)

మహాత్మాగాంధీ గారి వద్ద కూడా రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని పారద్రోలడానికి ఆయుధాలు ఏమీ లేవు. ఆయన దగ్గర 2 అస్త్రాలు మాత్రం ఉన్నాయి. సత్యం, అహింస. ఆ పునాది మీద కాంగ్రెస్ పార్టీ ఉంది. గవర్నర్‌గారు కూడా గాంధేయవాది. గాంధీగారి సిద్ధాంతాలతో నెహ్రూగారు కూడా ఆ రోజు దేవాలయాలు చాలా కావాలన్నారు. భాక్రానంగల్ డాం ఇనాగరేషన్ సందర్భంలో ఆనకట్టలే ఆధునిక దేవాలయాలన్నారు. ఆ ఆధునిక దేవాలయాలు అనగా ఆనకట్టలు నిర్మించడమే మా అభినవ భగీరథుడి లక్ష్యం. ఆ లక్ష్య సాధనగా ముందుగా 1994 – 2004లో వార్షిక ఆదాయం 5.75 ఉంటే, 2007–08 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 10.64. ఇది ఆన్ రికార్డు. దీని ప్రకారం వృద్ధిరేటు డబల్ ఉంది. దాదాపు 10 సంవత్సరాలలో మీ వృద్ధిరేటు ఎంత ఉందో, కేవలం 5 సంవత్సరాలలో మా వృద్ధిరేటు ఇంత ఉంది. చికాగోలో

సర్వమత సమ్మేళనంలో వివేకానందుడు మాట్లాడుతూ మానవత్వమే మహోన్నత మతం, మానవత్వానికి మించిన మతం లేదు అన్నారు. అందరికీ తెలుసు వివేకానందుడు సర్వసంగ పరిత్యాగి, సన్యాసి. ఆయన ధ్యేయం ఒక్కటే – మోక్షం, కైవల్యం. వివేకానందుడు ఏమంటారంటే నా దేశంలో కుక్క కూడా పస్తు పడుకోకూడదు. దానికోసం నేను ఎన్ని జన్మలైనా ఎత్తుతానంటాడు. ఎంత మహోన్నతమైన భావన. అందుకనే వాళ్లు మహాత్ములయ్యారు. మహాత్మాగాంధీ గారు కూడా కైవల్యం, మోక్షం కన్న ఆర్తుల యొక్క ఆకలి తీర్చడంలోనే నాకు ఎక్కువ ఆనందం ఉందంటారు. ఆయన కూడా యోగి జనకమహారాజు లాంటి వారు. మహాత్ముల యొక్క ఆలోచనలు అలాంటివి. ఇందిరా గాంధీగారు కూడా రోటీ – కపడా – ఔర్ మకాన్ అన్నారు. ఆ స్ఫూర్తితో డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు సాట్యురేషన్ పాయింట్ పద్ధతి తెచ్చారు. కమ్యూనిస్ట్ సిద్ధాంతాలు మా కెంతో ఇష్టం, ఆ సిద్ధాంతంలో అందరికీ సమన్యాయం వుంది. వెస్ట్ బెంగాల్‌లో సాట్యురేషన్ పాయింట్ ఇళ్లు ఉన్నాయో, లేదో, కేరళలో ఉన్నాయో లేదో కానీ, వై.ఎస్.గారు సాట్యురేషన్ పాయింట్‌కి ఇళ్లు కడుతున్నారు. అది మంచి పద్ధతి కాదా అని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. ఈ మంచి సిద్ధాంతాన్ని మేము అడాప్ట్ చేసుకున్నాం. ఈ సిద్ధాంతాన్ని మేము ఆచరణలో సుసాధ్యం చేశాము. సమాజంలో వృద్ధులు, వికలాంగులు, యువకులు ఉన్నారు. వృద్ధులకు వృద్ధాప్య పింఛను గతంలో రూ. 75 ఉండేది, ఈ రోజు మేము రెండువందలు దాకా చేయలేదా అని అడుగుతున్నాం. వికలాంగులకు రూ. 200 ఉండేది, ఇప్పుడు రూ. 500 చేశాము. ప్లేటో అందుకే ఫిలాసఫర్ షుడ్ రూల్ అంటారు. ఎందుకంటే పెద్దల సభలో ఉన్న అందరమూ ఫిలాసఫర్ల లాంటి వారమే. వాళ్ళకి మంచి మానవత్వం ఉంటుందని, విపక్షం – స్వపక్షం లెక్కన సత్యాన్ని, న్యాయాన్ని మాట్లాడతారనే ఉద్దేశ్యంతో, పరిపక్వత చెందుతుందని ఫిలాసఫర్స్ అంటారు. ప్రతిపక్షం సహృదయంతో మాకు సపోర్ట్ చేస్తే, ఇంకా మంచి కార్యక్రమాలు చేయడానికి ఆస్కారం ఉంటుంది. ఏ దేశంలో అయినా మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే సమాజంలో గౌరవం వస్తుంది, తద్వారా రాజకీయంగా అభివృద్ధి చెందుతాము. ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో మహిళ ఏ విధంగా ఉందంటే – పూర్వం భార్యని ఏకవచనంతో పిలిచే భర్త కూడా ఈ రోజు ఆమె పేరుకి లక్ష్మీ ఇటు రామ్మా! అని పిలుస్తున్నారంటే దీనికి కారణం పావలా వడ్డీ ఋణాలతో ఆమె కాళ్ళ మీద ఆమె నిలబడిందని, అదీ రాజశేఖర్ రెడ్డి గారి దయవలనే అని సగౌరవంగా చెబుతున్నాను. ఏ అన్న అన్నా పండక్కి ఒక చీర పెడతాడేమో, ఈ అన్న పండక్కి భర్తకి, పిల్లలకి బట్టలు కొనే శక్తిని మాకు కలిగించినందుకు, ఆడపడుచుల పాలిట ఆప్తబంధువు అనడంలో తప్పు లేదు అంటున్నాను. దేశంలో ఎక్కడా లేని విధంగా పావలా వడ్డీకి ఋణాలు ఇచ్చి మహిళలలో నిశ్శబ్ద విప్లవానికి కారణమైన, జనాభాలో సగం శాతం మహిళలకు మేలు చేసిన ఈ అన్న పదే పదే వస్తాడు. ఈయన నాయకత్వంలోనే మేము ఉంటాము, ఏ మాత్రం సందేహం లేదు. తూర్పున సూర్యుడు ఉదయించడం ఎంత సత్యమో 2009 లో కూడా డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి రావడం అంతే సత్యమని చెబుతున్నాను. అదే విధంగా అలాంటి మహా భాగ్యాన్ని గతంలో ఎప్పుడైనా పొందామా అని అడుగుతున్నాను. గతంలో భార్యకి మూత్ర పిండాల వ్యాధి గానీ, కాన్సర్ గానీ వస్తే డబ్బులేక కేవలం యమధర్మరాజు కోసం చూసే ఆ భర్త ఈ రోజు భార్యని కార్పొరేట్ ఆసుపత్రిలో ఈ పేదవాళ్లు కాలు పెడితేనే మాసిపోతుంది అన్నట్లుగా ఉండే దాంట్లో చేర్పించి ఆరోగ్య శ్రీ కార్డు ద్వారా ఆమెను సంపూర్ణ ఆరోగ్యవంతురాలుగా మార్చుకుంటున్నాడు.

మ. 1.40

ఆమె ఒక్కటే అంటుంది. దేవుడు కనిపించడు. కనిపించే దేవుడు వై.ఎస్. రాజశేఖరరెడ్డి అని. ఏ ఆసుపత్రికి వెళ్లినా వై.ఎస్సే. మా దేవుడని అక్కడి రోగులు అంటున్నారంటే అది ఎంత మాత్రం అతిశయోక్తి కాదని నేను ఘంటాపథంగా చెబుతాను అధ్యక్షా.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగం మీద మాట్లాడే అవకాశం నాకిచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు. నాకు అర్థం కాని విషయం ఒకటుంది. గవర్నరు గారి ప్రసంగం అంటే క్యాబినెట్ సమావేశంలో ఉభయ సంయుక్త సమావేశంలో మంత్రి వర్గం అందజేసిన ప్రసంగాన్నే గవర్నరు గారు చదువుతారని నేను భావిస్తున్నాను.

SRI R. VENKAT RAMA REDDY: Governament includes the State. Governor is part of the Government. గౌరవనీయులైన వీరభద్రరావు గారు మాట్లాడుతున్నపుడు కూడా చెప్పాను. Governor is head of the Institution.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : నేను చెప్పింది కరక్టేనండీ. ఆయన కింద మంత్రి వర్గం వుంటుంది. మంత్రి వర్గం, పాలకవర్గం తయారు చేసిన ప్రసంగాన్ని గవర్నరు గారు చదవడం అనేది రాజ్యాంగ నిర్దేశంగా నేను భావిస్తున్నానని చెప్పాను. ఏ పాలక ప్రభుత్వమైనా చేసే ప్రసంగం ఆ పాలక ప్రభుత్వాలు పని చేసే విధానాన్ని తెలియజేసే పద్ధతిలోనే గవర్నరు ప్రసంగం వుందని నేను భావిస్తున్నాను.

గౌరవ సభ్యులు దీనిని బాగుందని కొందరు, ఇది అవినీతి కూపంలో కూరుకుపోయిందని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఏ ప్రజా ప్రభుత్వంలోనైనా ప్రజల సంక్షేమాన్ని కోరాలే గాని కసి, ద్వేషంతో ప్రజాస్వామ్యం రాదు. స్వచ్ఛమైన మార్పుతోనే ప్రజాస్వామ్య ప్రభుత్వం వస్తుంది. ఆ స్వచ్ఛమైన మార్పు కోసం కసి, ద్వేషాన్ని వదలిపెట్టి, ప్రజలకు కంటకం కలిగించే కార్యక్రమాలు వుంటే మంచిలో చెడును ప్రత్యేకంగా తీసుకుని దానిని దునుమాడవలసిన బాధ్యత మనమందరి మీదా వున్నదని గవర్నరు గారి ప్రసంగంలో వున్న అంశాన్ని మీకందరకూ తెలియజేస్తున్నాను. ఇందులో మంచి పనులు చేశారని మనమే చెబుతున్నాం. చాలా మంచి కార్యక్రమాలకు పునాది వేశారు. కాంగ్రెసు ప్రభుత్వం వాళ్ల ఆలోచనా విధానం ప్రకారమే ఈ ఐదేళ్ల కాలంలో అనేక పథకాలు, ముఖ్యమంత్రి గారి మాటల్లో చెప్పాలంటే, చెప్పినవీ, చెప్పనివీ చేసారని అన్నారు. వీటిలో కొన్ని పథకాలు రైతులకు ఉపయోగించేవి, ముఖ్యంగా సోదరి భాక్రానంగల్ గురించి చెప్పారు. అంతదాకా ఎందుకూ మన నాగార్జున సాగరు చాలు. జలయజ్ఞంలో కొంత ప్రాధాన్యతను గుర్తించకుండా దాదాపు 50 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం జరిగింది. సామాజిక ప్రాధాన్యతతో ప్రాజెక్టులు నిర్మించి వుంటే ఇంకా కొన్ని ఎకరాలు సాగులోకి వచ్చేవని నా అభిప్రాయం. ఈ విధంగా అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం వల్ల ప్రాధాన్యత పాటించకపోవడం వల్ల అక్కడక్కడ అవినీతి జరిగిన మాట వాస్తవమని అర్థం చేసుకోవాలి. ఆ అవినీతిని, చెడును మనం పోగొట్టవలసిన ప్రయత్నం చేయాల్సిన అవసరం వుందని అని నేను భావిస్తున్నాను. ఇందిరమ్మ ఇళ్లు చాలా మంచి పథకం. గుడిసెలు తీసివేసి ఇళ్లు కట్టుకోమన్నారు. కట్టారు గానీ, ఇంకా గుడిసెలు కొనసాగుతూనే వున్నాయి. దయచేసి, ఆ గుడిసెలు కొనసాగకుండా చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

అట్లాగే ఈ రోజు పెన్షన్సు. వృద్ధులకు పెన్షన్సు, వితంతువులకు పెన్షన్సు, వికలాంగులకు పెన్షన్సు – ఈ విధంగా అర్హులైన వారికి పెన్షన్సు చాలా మంచి పథకాలు. నేరుగా వాళ్ల ఇళ్లకు చేరుతున్నాయి. కాని అక్కడ క్రింది స్థాయి అధికారవర్గం చేసే తప్పులను మాత్రం సరిదిద్దలేకపోతోంది. దీని వల్ల న్యాయంగా అందాల్సిన వారికి సరిగ్గా అందడం లేదని అర్థం చేసుకోమని, అందేటట్లు పాలక ప్రభుత్వం చూడాల్సిన బాధ్యత కలిగి వుంటుందని నా స్పష్టమైన అభిప్రాయం.

పశుక్రాంతి, జీవక్రాంతి, ఇందిరాక్రాంతి, పావలా వడ్డీ వంటి చాలా మంచి పథకాలను ప్రవేశపెట్టాం. ఆమ్‌ఆద్మీయోజన, గ్రామీణ ఉపాధి పథకం, రైతులకు రుణ మాఫీ అన్నీ మంచి పథకాలే. అక్కడక్కడ క్రింది స్థాయిలో జరుగుతున్న అవకతవకలను సరిదిద్దే ప్రయత్నంలో పాలక ప్రభుత్వం, ముఖ్యంగా మంత్రి వర్గం సరైన పర్యవేక్షణ చేయ లేదని నా అభిప్రాయం. అందుకని చాలా చోట్ల పశువులకు సంబంధించిన కార్యక్రమాలలో ఎక్కడ నుంచో తెచ్చుకుని సరిగ్గా తిండి పెట్టలేని పరిస్థితుల్లో అక్కడ వచ్చే పాల ఉత్పత్తి ఇక్కడకు వచ్చేసరికి తగ్గిపోయిన పరిస్థితిలో చాలా మంది రైతులు బాధపడిన అంశాన్ని కూడా ప్రభుత్వం దృష్టిలో వుంచుకోవలసిన అవసరం వుంది.

మన ప్రభుత్వమే కోనేరు రంగారావు గారి సిఫారసులను అమలు చేస్తామని స్పష్టంగా చెప్పడం జరిగింది. అవి అమలు అయ్యాయా? అమలు అయ్యేటట్లు గవర్నరు ప్రసంగంలో ఆ అంశాన్ని జోడించలేకపోయామని నేను భావిస్తున్నాను.

ఇక హాస్టల్సు. హాస్టల్సులో చాలా ఇబ్బందులున్నాయి. ఆ ఇబ్బందులను తొలగించడానికి మనం హాస్టల్సులో నిద్రించాలని చెప్పాము. నిద్రించాక రిపోర్టులిచ్చాం. నేను అనంతపురం జిల్లా ఎల్లనూరులో ఒక ప్రైవేటు ఇంటిలో 110 మంది పిల్లలున్న హాస్టలుకు వెళ్లాను. అక్కడ ఒక పక్క మనం ఇచ్చిన పెట్టెలు ఒకదాని మీద ఒకటి పెట్టి ఉన్నాయి. మరొక పక్క పిల్లలు ఒకరి మీద ఒకరు పడుకుని వున్నారు. నేను ప్రత్యక్షంగా చూడటం జరిగింది. ఇక్కడ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారున్నారు. పిల్లలకు నాలుగు జతల బట్టలిస్తామని అన్నాం. ఆ నాలుగు జతల బట్టలూ అందేయా? అవి అందకపోవడం వల్ల అధికార యంత్రాంగం మీద ఏ విధమైన పట్టు ఉందో గుర్తించుకోవాలి.

ఆరోగ్యశ్రీ చాలా మంచి పథకం. దీనిని ఎవరూ విమర్శించవలసిన అవసరం లేదు. కాని ప్రభుత్వ హాస్పిటల్సును నిర్వీర్యం చేయడం మాత్రం మంచిది కాదు. ఇప్పుడు 104 వస్తోంది. భవిష్యత్తులో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు కూడా ఉండకపోయే ప్రమాదం వుంది. ఆ ప్రమాదం రాకుండా స్థానికంగా ప్రభుత్వ హాస్పిటల్సును స్ట్రెంగ్దెన్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని నేను మనవి చేస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వం విద్యా బిల్లును ప్రవేశ పెట్టింది. అందులో ఒకే ఒక్క మాట చెబుతాను అధ్యక్షా. ఎక్కడైతే చుట్టు పక్కల ప్రాంతాలకు అనుకూలంగా పాఠశాలలు నెలకొల్పబడతాయో అప్పుడే ఆ పాఠశాలలు ఉపయోగకరంగా వుంటాయి.

మ. 1.50

కార్పోరేట్ వ్యవస్థవల్ల, కార్పోరేట్ విద్య వల్ల తీవ్రమైన నష్టం ఉంటుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి, విద్యా బిల్లు సూచన మేరకు, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. తెలుగుకి ప్రాచీన భాషా హోదా కల్పించిన నేపద్యంలో తెలుగు పండితుల గోడు పట్టించుకోక పోవడం వల్ల, వారు ర్యాలీ నిర్వహించడం జరుగుతోంది. 12వ తేదీన తెలుగుభాషా పండితులు ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం ఆలోచించి, ఇప్పటికైనా తెలుగు భాషా పండితుల పోస్టులను అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఉగ్రవాదం, ప్రేమోన్మాదం మతోన్మాదం, కులోన్మాదం, ప్రాంతీయోన్మాదం ప్రజ్వరిల్లకుండా మనం పనిచేయాలి. రాజ్యాంగం సూచించిన మేరకు మనం ప్రయత్నం

చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఎయిడెడ్ వ్యవస్థని ఈ ప్రభుత్వం కొనసాగించదలచిందా లేదా? ఎనిమిది వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ స్కూళ్ల పరిస్థితిపై ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. గవర్నర్‌గారి ప్రసంగంలో ఆ అంశాన్ని జోడించలేదు. కాబట్టి, ఇప్పటికైనా ఎయిడెడ్ పాఠశాలల పరిస్థితిని గమనించాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : అధ్యక్షా, సభలో కేవలం ఇద్దరు మంత్రులే ఉండడాన్ని బట్టి ఈ సభపై మంత్రులకు ఏమాత్రం గౌరవం ఉందో అర్థమౌతోంది. ఈ సభ నుండి నలుగురైదుగురు సభ్యుల్ని మంత్రుల్ని చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. తొలుతగా, మన సభలో గతంలో సభ్యులుగా ఉండి, ఇప్పుడు తిరిగి ఎన్నిక కాబడిన డా. నాగేశ్వర్, ఐలాపురం వెంకయ్య, కె. దిలీప్ కుమార్, లక్ష్మణ రావు గార్లకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగంపై స్పందించేందుకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, శాసనసభ్యులను ఉద్దేశించి గవర్నర్‌గారు ఆరవ ప్రసంగం చేశారు. ఈ ప్రసంగం రాష్ట్ర ఆర్థిక, సామాజిక పరిస్థితులను ప్రతిబింబించలేదు. ప్రతిపక్షాలను నిందించడానికే పరిమితమైందని తెలియజేస్తున్నాను. ఇది ప్రభుత్వ బాధ్యతా రాహిత్యాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీన పరచడానికే ఉపయోగపడేట్లు మరియు 'కాంగ్రెస్ పార్టీ కరపత్రం' మాదిరిగా ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్ని, జరుగుతున్న వాస్తవాలను రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకు వచ్చినట్లుగా ఈ ప్రసంగం లేదు. 2003వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం రూ.27వేల కోట్లుగా ఉంటే, ఈ రోజు రూ.71వేల కోట్లకు చేరుకొందని ప్రభుత్వం చెప్పింది. ఈ పెరిగిన ఆదాయాన్ని పేదల కోసం ఖర్చు పెట్టకపోవడం వల్ల, పేదలు మరింత పేదలౌతున్నారు. ఈ విషయంపై దృష్టి సారించాలి. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు ఆవేదనను, ఆందోళనను కలుగజేస్తున్నాయి. రాష్ట్రంలో అవినీతి కార్యక్రమాలు పరాకాష్టకు చేరుకొన్నాయి. పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎదురుగా వచ్చి ఎక్కిరించిందన్న చందంగా, ఉన్నత స్థానంలో అధికారంలో ఉన్న పెద్దలు అవినీతిలో మునిగి తేలుతుంటే, అధికారులు మేమేం తక్కువ తిన్నామని, వారితో పోటీ పడి, ఆస్తులు సంపాదించుకొనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎలుగుబంటి సూర్యనారాయణ, రామగోపాలరావు ఎవర్ని చూసినా ఈ ఉదంతాలు అర్థమౌతాయి.

'స్వప్నాలు నిజమౌతున్నాయి, లక్ష్యాలు నెరవేరుతున్నాయి హరితాంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రం' అని రాజశేఖరరెడ్డి గారి ఫోటో పెట్టుకొని ప్రభుత్వం ఒక అడ్వర్‌టైజ్‌మెంట్ వేస్తోంది. వాస్తవమే. స్వప్నాలు నిజమౌతున్నాయి. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన స్వప్నం నిజమైంది. అలాగే లక్ష్యాలు కూడా నెరవేరుతున్నాయి. 'బ్రాహ్మణీ స్టీల్స్ ' 'రఘురామ్ సిమెంట్స్', 'సాక్షి పత్రిక' ఇలా బంధువులకు కావాల్సిన ఆస్థులు, కావాల్సిన అవసరాలు నెరవేరుతున్నాయి. ఇక హరితాంధ్రప్రదేశ్ వైపు రాష్ట్రం పోక, 'అవినీతి ఆంధ్రప్రదేశ్' వైపు పోతోంది. ఇది కూడా ముందుకు సాగుతూనే ఉంది. ప్రభుత్వం కోటి ఎకరాలకు నీటిని ఇచ్చి, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామని చెప్పుకొనే 'జలయజ్ఞం' సాగునీటి ప్రాజెక్టులను పరిశీలిస్తే, సాగు నీటి కాల్వల్లో అవినీతి మురికితో నిండి కంపు కొడుతోంది. సాగునీటి కాల్వల్లో నీరు పారక, అవినీతి మురికితో నిండి కంపు కొడుతోంది. గత సంవత్సర బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.16,500కోట్లు కేటాయించడం జరిగింది. కానీ పదివేల కోట్లు కూడా ఖర్చు పెట్టిన పరిస్థితి లేదు. దీన్ని బట్టి, ఈ ప్రభుత్వానికి ఈ అభివృద్ధి పథకంపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణా ప్రజల ఆకాంక్షలను ఆసరాగా చేసుకొని, తెలంగాణాను సస్యశ్యామలం చేస్తామని చెప్పి, అధికార పీఠం ఎక్కిన రాజశేఖరరెడ్డి గారు 40వేల కోట్లతో త్రాగునీటి

ప్రాజక్టులను చేపట్టి, రెండు లక్షల కోట్లకు దాన్ని తీసుకువెళ్లారు. తెలంగాణాలో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరిస్తామని, సస్యశ్యామలం చేస్తామని చెప్పిన రాజశేఖరరెడ్డి గారు ఆ లిఫ్ట్ ఇరిగేషన్‌లకు సంబంధించిన విద్యుత్‌ని ఎక్కడ నుండి తెస్తారో ఈ రోజు వరకు చెప్పలేదు. ముఖ్యమంత్రి గారి చిత్తశుద్ధి దీన్నిబట్టేఅర్థమౌతోంది. ముఖ్యమంత్రి గారు ఆ కుర్చీలో ఉంటే ఈ ప్రాంతంలో ఆ ప్రాజెక్టులు వచ్చి పోవడం తప్ప మరొకటి కాదు. ఈ రోజు ముఖ్యమంత్రి గార్ని ఆ పదవి నుండి దింపేసి ప్రక్కకు పెడితే తప్ప ఈ ప్రాజెక్టులు ముందుకు సాగవు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఈ ముఖ్యమంత్రి గార్ని లిఫ్ట్ చేయాల్సిన అవసరం ఉంది. సాగునీటి ప్రాజెక్టుల్లో అవినీతి జరుగుతోందని విచారణ సంస్థలు ఇచ్చిన రిపోర్టులు చెపుతున్నాయి. ఎ.ఎల్.ఐ. ఎల్లంపల్లి, ప్రాణహిత చేవెళ్ల, ఎస్.ఎల్.బి.సి. ఏ ప్రాజెక్టుని చూసినా అవినీతి కంపు కొడుతోంది.

(అంతరాయం)

ఇందిరమ్మ ఇళ్ల గురించి చెపుతాను. ఇల్లు వ్రాసే వాడికి కమీషన్, బిల్ వ్రాసే వాడికి కమీషన్, పేద వాడికి మాత్రం మట్టి గోడలు నెత్తిమీద అప్పు, చేతిలో చిప్ప మిగులుతున్నాయి. సోనియా గాంధీ, ప్రధానమంత్రి గార్లు ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించారు. ఈ రోజు ఎక్కడ ఉందో, ఏముందో అర్థం కావడం లేదు. ఊళ్లమీద పడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఉపాధిదొరికినట్లే ఉంది. ప్రజలకు మాత్రం హామీలే మిగిలాయి. పావలా వడ్డీతో పూర్తిగా మార్పు వచ్చిందని, అభివృద్ధి చెందామని మా సోదరీమణులు చెపుతుంటారు. పావలా వడ్డీకి ఋణాలు ఇవ్వకపోగా మహిళల నడ్డి విరిచారు. యువతకు ఉద్యోగాలు ఇస్తామన్నారు. నిజమే. ఏ యువతకు ఇచ్చారు? వై.ఎస్.గారి, జె.సి. గారి, కాకా గారి కొడుకులను యువకులుగా గుర్తించి, వారికి మాత్రమే అవకాశాలు ఇచ్చారు. ఈ రాష్ట్రంలోని యువతకు ఎక్కడా ఉద్యోగాలు ఇవ్వలేదు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ఉన్న పెద్దల విధానం 'పెడితే పెళ్లి పెట్టకపోతే పెటాకులు' అన్న చందంగా ఉంది. వంటినిండా అవినీతితో, అసూయతో స్వార్థం పెరిగిపోతే కుటుంబ సభ్యులు, బంధువులు బాగుపడతారేమో గానీ రాష్ట్ర ప్రజలు బాగుపడరు.

మ. 2.00

కాబట్టి ఈ సందర్భంగా అలాంటి నాయకులు మారవలసిన అవసరం వుంది. ఇక మహా కూటమి గురించి, కూటముల గురించి యిక్కడ చాలా ఉపన్యాసాలు యిచ్చారు. దాని గురించి క్లారిఫికేషన్ కోసం నేను ఒక విషయం చెబుతున్నాను అధ్యక్షా.

గతంలో కాంగ్రెసు పార్టీ నాయకులు అధికారంలోకి ఎక్కడానికి సిపిఐ, సిపిఎమ్, టిఆర్ఎస్, నక్సలైట్స్, ఉద్యోగస్తులు మీ అధికార పల్లకీని మోసి మిమ్మల్ని అధికారంలో కూర్చోబెట్టిన తర్వాత మీరు మొట్టమొదటిగా టిఆర్ఎస్ పనిపట్టారు అధ్యక్షా. తర్వాత తెలంగాణాను చీల్చి చెండాడారు. ప్రజా ఉద్యమాలు చేసి ప్రజలకు, పేద ప్రజల ఇళ్లకోసం పట్టాలు చేస్తే, నక్సలైట్స్‌కు, కమ్యూనిస్టులకు ఎకె. 47 తుపాకులు, తూటాలు యిచ్చిన ఘనత మీ ప్రభుత్వానిదే అధ్యక్షా.

నక్సలైట్స్‌ను చెక్కల పేరిట కాల్చి చంపిన ఘనత కూడా మీ కాంగ్రెసు పార్టీదే అధ్యక్షా. ఉద్యోగస్తులను కూడా తీసిన చరిత్ర మీదే అధ్యక్షా. కాబట్టి ఈ రోజు వీళ్లందరూ ఎందుకు మిమ్మల్ని వీడి పోయారో మీరు ఒకసారి తెలుసుకోవాలి. ఈ రోజు అధికారంలో వున్న పెద్దలు ఆలోచ చేయాల్సిన అవసరం వుంది. గతంలో

వీళ్లకు సహకారం అందించిన వీళ్లందరూ కూడా ఈ రోజు వీరిని వదిలేసి వెళ్లారంటే ఎందుకు వెళ్లారన్న విషయాన్ని ఒకసారి మీరు ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

ఉద్యమాలు చేసిన నాయకులు కూడా ఈ రోజు ఆ ప్రభుత్వంలో వున్న పెద్దలను పొగిడే పని పెట్టుకున్నారు అంటే, వీరు ఉద్యమాలు చేస్తున్నారా లేక ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తున్నారా అని నేను అడుగుతున్నాను. ఈ సందర్భంగా నేను ఒకటే చెప్పదలచుకున్నాను. మేము ప్రజలతో కలసి, వారిని కలుపుని ఒక మహా కూటమిని కట్టి, మేం ఎన్నికలకు పోదలచుకుంటే, వారు అంటే నేడు అధికారంలో వున్న పెద్దలు కాంట్రాక్టర్లు, కమీషన్లు కొట్టే వారు, భూములు దోచుకునే వారితో అవినీతిమయ సంపన్నమయ కూటమిని కట్టుకుని ఎన్నికలకు పోదలచుకున్నారు. వాళ్లు ఓడిపోవడం తథ్యం, తథ్యం, తథ్యం అధ్యక్షా.

MR DEPUTY CHAIRMAN : Now the House is adjourned to meet again at 10.00 a. m. to-morrow.

(Then the House adjourned at 2.02 pm. to meet again at 10.00 a.m. on Wednesday the 11th February, 2009).